శ్రీ

సంగీతకృష్ణలీల.

ఐదంకముల నాటకము

గ్రంథకర్త:

సంపన్నుడుంబ శింగరాచార్యులుగారు

జగ్గయ్యపేట.

ఇందలి కీర్తనలు

కేతవరపు రామకృష్ణశాస్త్రిగారిచే

రచియింపబడినవి.

ప్రకటనకర్త: శ్రీ

చందా నారాయణశ్రేష్ఠి,

జనరల్ బజారు సికింద్రాబాదు.

ఆరవకూర్పు 2000 ప్రతులు.

చందా నారాయణసెట్టిగారి బి. టి. ప్రెస్‌లో

ముద్రింపబడియె.

1934

వెల [illegible]

ఈనాటకమునందు వచ్చు పాత్రలు.



పురుషులు.

వసుదేవుఁడు.

కంసుఁడు.

అక్రూరుఁడు.

ఇంద్రుడు.

శంకరుఁడు,

బ్రహ్మ.

శ్రీకృష్ణుఁడు (కథానాయకుడు)

బలరాముఁడు (శ్రీకృష్ణుని సోదరుఁడు.)

రజకుఁడు.

చానూరుఁడు.

ముష్టికుఁడు.

స్త్రీలు

దేవకి.

యశోద

పూతన.

రాధ

కుబ్జ.

సమయానుకూలముగా గొల్లవాండ్రు మొదలగువారుకొందఱువత్తురు



శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

సంగీత కృష్ణలీల

నాంది.

మ. లలితస్కంధము, కృష్ణమూలము, శుకా ♦ లాపాభిరామంబు, మం
జులతాశోభితము, న్సువర్ణసుమన ♦ స్సుజ్ఞేయము, న్సుందరో
జ్జ్వలవృత్తంబు, మహాఫలంబు విమల ♦ వ్యాసాలవాలంబునై
వెలయున్భాగవతాఖ్య కల్పతరువు ♦ ర్విస్సద్ద్విజశ్రేయమై.

సూత్ర—ఆహా! శ్రీకృష్ణలీలాసరీటిణా కుతూహలింతచిత్తులైనయి
మ్మహామహులు నారాధింపఁదగిన భాగ్యంబు నను గూరె, నే
డుగదా సుదినము? కావున, వీరిమనస్సంతుష్టికి యుక్తులు నీకు
వలయునో మారీషునితో నాలోచించెదఁగాక; (తెరవంకఁజూ
రిగి) మారీషా! మారీషా!

మారీ—(ప్రవేశించి) అయ్యా! సెలవేమి?

సూత్ర—ఓయీ! ఈమహాజనుల మనస్సంతుష్టికి కొత్తగా రచియిం
పబడిన శ్రీకృష్ణలీలానాటకముం బ్రదర్శింపవలయును.

మారి—అయ్యా! ఎన్నియేని గాథలుండ నిద్దానినే యేలప్రదర్శింప
వలయును.

సూత్ర—ఓయీ! బుద్ధిమంతుఁడవైన నీకునిట్టి సందేహమా?

క. నిగమములు వేయి చదివిన
సుగమంబులుగావు ముక్తి ♦ మునగత్వంబుల్

సుగమంబు భాగవత మను
నిగమంబు బఠింపముక్తి ♦ నివసనము బుధా!
గీ అతిరహస్యమైన ♦ హరిజన్మకథనంబు
మనుజుఁడెవ్వఁడైన ♦ మాపు రేపు
చాలభక్తితోడ ♦ జదువుఁజూసంసార
దుఃఖరాసినుండి ♦ తొలగిపోవు.

మారీ—అది యెవ్వరురచియించిరి?

సూత్ర—ఓయీ! వినుము.

ఉ. ఇమ్మను జేశ్వరాధముల ♦ కిచ్చి పురంబులు వాహనంబులున్
సొమ్ములు కొన్నిపుచ్చుకొని ♦ సొక్కి శరీరము వాసి కాలుచే
సమ్మెటవ్రేటులంబడక; సమ్మతితో హరికిచ్చి చెప్పెనీ
బమ్మెరపోతరాజొకఁడు ♦ భాగవతంబు జగద్ధితంబుగన్

అమ్మహాకవిపద్యరత్నము లందంముబో దుపబదిబాలకవిశతావధాని నంపన్నుడుంబ శింగరాచార్యులుదృశ్య ప్రబంధముగా రచించెను

మారీ—(సంతోషముతో)ఓ హో! అట్లయిన నింక నాలస్యమేమి?

సూత్ర—ఏమియులేదు గ్రంథకర్తవిజ్ఞాపన మొకటియే యవశిష్టము
మహామహులగునోసభాసదులారా! మున్ముఖంబునగ్రంథకర్త
మీకిట్లు విన్నవించుకొనుచున్నాఁడు.

క. పలికెడిది భాగవతమఁట
పలికించువిభుండు రాము ♦ భద్రుండట నేఁ
బలికిన భవహరమగునఁట
పలికెద వేఱొండుగాథ ♦ బలుకఁగనేలా?

కావుననాతప్పులమన్నించి సావధానచిత్తులరై యాలకింతురుగాక యని ప్రార్థించుచున్నాఁడను. (మారీషుని వంకదిరిగి) ఇంక మనము కర్తవ్యమునకుం గడంగుదము రమ్ము.

(ఇర్వురు నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన





శ్రీ

సంగీతకృష్ణలీల



ప్రథమాంకము.



రంగము:—అరణ్యము.

(దేవకినీడ్చుకంసుని వారించుచు వసుదేవుఁడు ప్రవేశించుచున్నాఁడు)

(1) అనుబంధము.

వసు — బావా! నామాటవినుము. ఇంతలో నింత దురాగ్రహమేల పొందెదవు? చిన్ననాఁటనుండి పెంచి పెద్దజేసినదానిని నీవే చేజేత నీముద్దుచెల్లెలిని జంపనెంచుట న్యాయమా? కొంచెము యోజింపుమా! అయ్యో! ఇంత ఘోరకృత్య మెందైన నున్నదా? ఎవ్వరైన కని విని యెఱింగియుందురా? హా! హా! హా! బావా! నాపల్కులాలకింపుము సహోదరునిపైఁబడెదను. నిన్ను పరిపరి బ్రతిమాలెదను. నీకేమి జేసినను. నీయాజ్ఞ శిరసావహించెదను చంపకుమా, నాముద్దులకూరిని! కరుణింపుమా, నాకతనాలముకటను! రక్షింపుమా నారమణీలలామను! అయ్యో ఎంత వేఁడుకొన్నను! నీకింతయైన కనికరముజనింపదేమి. నామాట యొక్కటియైన నీచెవిం బ్రవేశిం

పదేమి? నా ప్రార్థన మించుకయు నీహృదయశిలాఫలకమును గరగింపదేమి? నీవు నీముద్దుచెల్లెలికి— నీరతనాల చెల్లెలికి— నీ బంగారు చెల్లెలికి— నీప్రేమాస్పదమైన చెల్లెలికి—నీయుంటట నీవు పెంచి పెద్దజేసి మహావైభవంబున వివాహమును గావించినచెల్లెలికి—యిచ్చుబహుమతియాయిది? అయ్యో! బావా!

ఉ. అన్నవు నీవు చెల్లెలికి ♦ నక్కట! మాడలుచీర లిచ్చుటో
మన్ననసేయుటో? మధుర ♦ మంజులభాషల నాదరించుటో?
మిన్నులప్రోతలే నిజము ♦ మేలని చంపకు మన్న మాని రా
వన్న సహింపుమన్న తగ ♦ దన్న వధింపకుమన్న వేడెదన్.

దేవ—అన్నా నేనేమితప్పుజేసితి ? నాపై నింత యాగ్రహమేమి? ఒకయరనిముసమైన నీయానతి మీరకుంటినే? నిన్నే త్రిలోకాధిపతినిగాఁ దలంచితినే? సమస్తవిధముల దిక్కు నీవేయని సర్వకాలసర్వావస్థలయందు నమ్మియుంటినే? ఇట్టిత్వదేకశరణ్యను—అగతికను—నూతనవధువును—మహాగ్రహావిష్టచిత్తుండవై కత్తిదూయుట ధర్మమా? నామొరాలకింపుమా? నన్ను రక్షింపుమా?

(2) అనుబంధము.

కంసు—ఆ! ఏమిప్రేలితివి ? నిన్ను కరుణింపవలయునా? నేను మరణింపవలయునా? నీకు నీదేహము దెట్టియభిమానమో నాకునా దేహమందట్టి యభిమానముండఁదగదా ? నీకల్లబొల్లి యేడ్పులు విని, నీగజిబిమాటలను నమ్మి నిన్ను విడిచిపుత్తునా? నేఁజత్తునా? నన్నెవ్వరని తలంచితివి? పైరిగంధసింధురపంచాననుండను, సర్వసర్వంసహామండలధురంధరీణదోర్దండమండితుండను, సర్వస్వతంత్రుండను, నదుధికగౌరవోన్నతుండను, సమస్తజనమాన్యుండనిట్టినేను మరణించుటమంచిదియే

గానియొక మూలగూర్చుండి స్వాతంత్ర్యము లేక యొకరియా
జ్ఞకులోబడి యుపకారాపకారములనొనర్పుట కసమర్థురాల
వగు నబలవు నీవు బ్రహ్మకల్పాంతము జీవించుటయుక్తము
గాంబోలు. ఆహా! ఏమిస్వార్థ త్యాగము! ఏమిపరోపకారపారీ
ణత్వము! ఇంక నీవేమైన ననుము. నా క్షేమమున కంతరా
యమగు నిన్ను మన్నింపను. నిన్ను క్షమింపను. నీమొరాల
కింపను. నీశిరముఖండింపక విడువను.

గీ. తల్లిదండ్రినయిన ♦ దమ్ములన న్నల
సఖులనైన బంధు ♦ జనులనైన
రాజ్యకాంక్షఁజేసి ♦ రాజులు నఱుకుదు
రవనిఁ దఱచు జీవి ♦ తార్థులగుచు. (కత్తినెత్తును

వసు—(కత్తిబట్టుకొని) అయ్యో! ఇదియేమన్యాయము.

కంసు—అన్యాయమా? అన్యాయమా?

వసు—కటకటా! ఏదియో యొకమాట విని యదియే నమ్మిమాపై
బంతము సాగించుట న్యాయమా? మేము కలనైననునీక్షేమ
మే కోరుచుందుముగాని కీడుదలంపము. నీచెల్లెలినేలదుఃఖిం
చెదవు. నన్నేలదుఃఖముల పాలొనరించెదవు? నీకువచ్చునాప
దకు పరులు కారణంబని లేనిపోని యూహలు బన్ని పరులను
హింసింపఁతగదు.

సీ. మేనితోఁడనబుట్టు ♦ మృత్యువు జనులకు
నల్లి, నేఁడైన, నూ ♦ రేండ్లకైనఁ
దెల్లంబుమృత్యువు ♦ దేహంబువంచత
నందఁ గర్మానుగుం ♦ డై శరీరి
మారుదేహమునూది ♦ మరియొంటిదేహము
బాయును తనపూర్వ ♦ భాగమెత్తి
వేఱొంటిపైఁబెట్టి ♦ వెనుకభాగంబెత్తి
గమనించు తృణజలూ ♦ కయునుబోలె

గీ, వెంటవచ్చుకర్మ ♦ విసరంబుమునుమేలు
గన్న వేళనరుఁడు ♦ గన్నవిన్న
తలపఁబడిన కార్య ♦ తంత్రంబు కలలోన
బాడితోడఁగానఁ ♦ బడినయట్లు

ఇదియుంగాక,

గీ. జలఘటాములందు ♦ జంద్రసూర్యాదులు
గానబడుచుగాలి ♦ గదలుభంగి
నాత్మకర్మనిర్మి ♦ తాంగంబులను బ్రాణి
గదలుచుండురాగ ♦ కలితుఁడగుచు.

కంసు—ఛీ! ఛీ! పో! పో! ఇంతవఱకు నిన్ను పేక్షించితి నింక నీవు మాటాడిన బ్రయోజనము లేకపోవుటయేగాక, పై పెచ్చు నీవు సైతముండవు, (మరల కత్తినెత్తును.)

(3) అనుబంధము.

దేవ—అయ్యో! చచ్చితి. చచ్చితి.

వసు—(ఒకచేత కత్తిపట్టుకొనియొకచేతగడ్డముఁబట్టుకొనిబ్రతిమాలుచు) ఓకంసమహారాజేంద్రా! కొంచెము కాలమునామనవి నాలకింపుము. సావధానముగా నావాక్యము నాకర్ణించిపైన చిత్తమువచ్చినట్లొనరింపుము. నీకెవరడ్డమువత్తురు? మహేంద్రాదులు నీయాజ్ఞ శిరసావహించునప్పుడు మేమనగనెంత వారము? నీసోదరి యష్టమగర్భమునిన్ను ద్రుంచునని గదానీవు తలంచుచుంటివి? ఇట్టివింతయెందైన నున్నదియా! ఇదియెవరైన నమ్మ్ముదురా? చెల్లెలఁట. కొడుకఁట. అందును, ఎనిమిదవ వాఁడఁట. అమితప్రేమాస్పదుండై, మహావీరుఁడై, త్రిలోకవిఖ్యాతుఁడైన మామనఁట. చంపునఁట అహాహా! యెంతవిస్మయ మెంతవిస్మయము! (నవ్వి) ఓవెఱ్ఱిబావా! బయలాడు మాటలనమ్మి యింతఘోరకార్యము నొనరింతువా? ఒకవేళనీకట్టిదుర్మరణమే యుండిన నీచెల్లెలిని జంపినదప్పునా? నీవెట్లాలోచించితివి? నీవెంతతొందరఁబడితివి? నిముషములోదుఃఖములపా,

లుగాఁ గలచితివే? జననమరణములొకరెఱుంగుదురా? మృత్యు
వు సహజము. ఎప్పుడును వెంటనంటియే యుండును. ఒకరు సా
మ్మనినఁ బోవునది కాదు. ఒకరు రమ్మనిన వచ్చునది గాదు
ఒకరడ్డుపడిననాగునది కాదు. కాలమెప్పుడు తటస్థించునో యు
ప్పుడే తప్పక వచ్చును. దీనికై యితరుల ప్రాణములు దీయవ
చ్చునా? పాపముగదా? అహింసాపరమోధర్మః యను ధర్మము వి
ఱుంగవా? నహింస్యాత్సర్వభూతాని యను వేదప్రమాణమును
వినలేదా? అందును సామాన్య హింస కాదు. స్త్రీహత్య; అం
దును చెల్లెలే. అట్టి మహాపాతకంబును నీవంటి వదాన్యుఁడు—
నీవంటి ధర్మజ్ఞుడు—నీవంటి పరోపకారి—దయాళువు, సమ్మ
తించునా? చేయవచ్చునా? త్వరపడక కొంచెము యోచింపు
ము. ఎవ్వరో యూరుపేరులేని సాధారణ కాంత గాదు. ఏకగర్భం
బున సగము నెత్తురు పంచుకొని జన్మించిన ముద్దుగుమ్మ. దయా
సత్యాదిసద్గుణంబులకు నిలయంబైన మహాపుణ్యచరిత పతివ్ర
తామణుల మేలుబంతి ఇట్టి సహోదరిని వధింతువా? ఖండిం
తువా? కటకటా!

మ. చెలియల్కన్నియ ముద్దరాలబల నీ ♦ సేయుంబుదింతించు ని
ర్మలదీనిం బయలాడు మాటలకునై ♦ యాగ్యాదబోఁదట్టిన
త్కులజాతుండవు పుణ్యమూర్తివకటా ♦ [illegible]ంబు పాపంబునె
చ్చెలినోహో దెగవ్రేయ బాడియగునే ♦ తించిపు భోజేశ్వరా!

కం—విడువుము. విడువుము. ఇదిగో! నీ శరీరము గూడ భూమిపై వ్రా
రలఁబోవుచున్నది. విడువుము.

వసు—(గట్టిగఁ బట్టుకొని) అయ్యయ్యో! ఏ యూరుపేరు లేక, యెవ
రోపల్కిన పల్కులు నమ్మి యింత సాహసకృత్యమునకొడి
గట్టుదువా? నీకొక శత్రుఁడు జనించునని నీవంటి ధీరోత్త
ముఁడు భయంపడవచ్చునా? నీవు నమ్మినట్లు శత్రువు జనించు
ననియే యనుకొందము. జనియించినను నీవు వీరుండవైన యె
డల నెదిరించి సంగ్రామ రంగంబున జయంబు గాంచరాదా?

నీ నీతినీకే తెలియును. జననీ జనకాది బంధువర్గము నెడ ప్రే
మలేక చరించిన నేనేమని చెప్పగలను. పశువులకు సైతము
తోఁబుట్టువులపై ప్రేమయుండునే—ఆహా! నాప్రార్థనమున
కు శిలయైన కరగునుకాని నీహృదయ మించుకయుఁ గరుగ
కున్నదిగదా! ఎప్పుడో జనించు శత్రువని దలంచి యిప్పుడు తాళ
లేని వాఁడవు పైని దండధరుండును పెట్టుబాధల కెట్లు తాళ
గలవు? దురాశావేశితుండవై నిర్దయాత్ముఁడవై మాటిమాటికి
కంటికి మింటికి నేకధారగాఁ గన్నీరు స్రవించుచుండ పాదం
బులంబడి పాహిపాహియని దుఃఖించు ప్రియసహోదరిని గ
ర్జించుచు నొక్క వ్రేటున నీనిశిత కరవాలధారకు బలిగావించి
నచో నీకెట్టి కుంభీపాకాది మహాఘోర నరకంబులు సంప్రా
ప్తించునో యించుక యోచించుకొనుము. నీవు నీసంపద
నీరాజ్యము, నీధైర్యము, నీశౌర్యము, నీస్వాతంత్ర్యము, నీ
సాహసము శాశ్వతమని తలంపకుము. మహానుభావు లెందరో
పుట్టిరి, ఎందఱో గతించిరి. ఒక్కఁడైన నిలచెనా? నిత్యసత్య
వ్రతదీక్షా గురుడైన హరిశ్చంద్రుఁడు గతించెను; పరోపకా
ర పరాయణుఁడగు నలమహారాజు గతించెను. కృతయుగాలం
కారమగు మాంధాత గతించెను. నిఖిలరజనీచర శిక్షకుండైన
శ్రీరామభద్రుఁడు గతించెను. మఱియు ధర్మరాజాదులు ధ
ర్మపరులు, సత్యమూర్తులు, దయామయులు పెక్కండ్రుగ
తించిరి. నీవుమాత్రము శాశ్వతబ్రహ్మకల్పముగా నుందువు
కాఁబోలు? మాప్రాణంబులు తృణప్రాయంబులు ఘోరార
ణ్యంబున నెవ్వరు లేరుగదా యని తనవెంట నొంటరిగ నమ్మి
వచ్చినవానిని వధింపఁజెల్లునా? నిటనొంటిపాటున విసిని వధింప నె
వ్వరికిం దెలియదనియెంచితివా? జగచ్చక్షువగు సూర్యభగవాను
డెఱుంగడా? పంచభూతములెఱుంగవా? రాత్రిందివము లెఱుం
గవా? పురందరాది త్రిశత్కోటి దేవతలెఱుంగరా? ధర్మ మెఱుం
గదా? ఇంతయొందుకు నీముఖము నీయంతరాత్మ. నీమహాపాప

దేవత యెఱుంగదా? కావున నింకనైన నీవెట్టియుపాయమైన నాలోచింపుము.

క. కర్మములు మేలు నిచ్చును
గర్మంబుల కీడు నిచ్చుఁ ♦ గర్తలు తమకున్
గర్మములు బ్రహ్మకైనను
గర్మగుఁడై పరుల దడవ ♦ గా నేమిటికిన్.

(4) అనుబంధము.

కం—ఓహో! నిన్నిఁక నపేక్షింప వీలులేదు. అయినను తుదిసారి చెప్పుచున్నాఁడను తొలఁగుము.

వసు—(తనలో) ఈమూర్ఖుఁడెన్ని చెప్పినను వినువాఁడు కాఁడు. ఉపాయముచే నిప్పటికి నీయాపత్సముద్రము నీఁదవలయును,

క. కొడుకుల నిచ్చెదనని సతి
విడిపించుట నీతి, వీఁడు ♦ విడిచిన మీఁదన్
గొడుకులు పుట్టిన గార్యము
తడఁబడదే, నాఁటికొక్క ♦ దైవము లేదే.

(ప్రకా) అయ్యో బావా! నీకింతయైనను జాలిగల్గుట లేదా? ఇఁక నేనేమి సేయుదును అయినను నావాక్యమును మాత్ర మాదరించి మమ్మురక్షింపుము.

క. లలనకుఁ బుట్టిన కొమరుని
వలనం దెగుడనుచు గగన ♦ వాణి పలికెం
చలిగెదవేని మృగాక్షికిఁ
గలకొడుకులఁ జంపనిత్తుఁ ♦ గ్రమమున నీకున్

అప్పుడు నీయిష్టము వచ్చినట్లొనరింపుము. ఇట్లు గావించిన స్త్రీప్రాణంబులును మాప్రాణంబులును దక్కును. త్వరపడి చెల్లెలిని జంపితివా పిమ్మట పశ్చాత్తాపము నొందుదువు, చేయిమించిన తర్వాతఁ జేయున దేమియు లేదు.

కం—తప్పక కొమారులనెల్ల నొప్పగించెదవా?

వసు—మిన్నువిరిగి మీఁదఁబడినను నేనసత్యమాడువాఁడనుగాను.

కం—మంచిదిపొండు. (నిష్క్రమించును.)

వసు—నేటికి మహావిపత్సముద్రము నీదితిమి,

క. ఎందును గాలమునిజమని
వందతనంబునను బుద్ధి ♦ బాయకఘనులై
యెందాక బుద్ధినెగడెడి
నందాకఁ జరింపవలయు ♦ నాత్మబలమునన్-

(అందఱును నిష్క్రమింతురు.)

రంగము:—మధురాపట్టణములోని వీధి

(అక్రూరుఁడు ప్రవేశించును.)

అక్రూ—కటకటా! నానాఁటి కీకంసుని పాపము వృద్ధిజెందుచున్న దే. ఇంతటి కఠినచిత్తుని—ఇంతటి పరమపాతకు నెవ్వరైన గనివిని యెఱిగియుండిరా? వసుదేవుని ప్రార్థన మాదరించి విడిచిపుచ్చి నారదుని వాక్యములచే మరల గ్రుద్ధుఁడై దేవకీవసుదేవుల ననేక బాధలను బెట్టుచున్నవాఁడు. దేవకీదేవికి జనించిన యార్గురు కుమారులనుగూడ తన ఖడ్గకాళికి బలియొసంగెను. కాని, కీడులో మేలన్నట్లు సప్తమగర్భము మాత్రము సురక్షిత మయ్యెను.

గీ. దేవకీదేవి కడుపులోఁ ♦ దేజరిల్లు
దీప్తగర్భంబు మెల్లన ♦ దిగిచి యోగ
నిద్ర రోహిణికడుపున ♦ నిల్పఁ, చయోఁ
గడుపు దానందుఁ బౌరులు ♦ గలఁగఁబడగ.

ఇప్పుడు తిరిగి దేవకీదేవి గర్భిణియయ్యె. ఈమారేమోగాని యానంద ముప్పొంగు చున్నది. అయిన నేమిప్రయోజనము? దురాత్ముఁడగు కంసుడు తన నిశితకరవాలమున కెరజేయకుండునా? (విచారించి) ఆఁ! మరచితి నారదమునీంద్రుఁడు వచించెఁగదా! విశ్వవిభుండగు నారాయణుండు దేవకియష్టమగర్భమున నావిర్భవించునని అమ్మహావాక్య మెన్నటికైన నసత్యేతరము కాఁజాలునా? నిశ్చయముగ శ్రీమన్నారాయణుఁ డవతరించును. భూభారంబును హరిం

చును. నిరంతరము తన పాదారవిందములను నమ్ముకొని యున్న నా వంటి సేవకులను రక్షించును. కావుననే యిట్లు.

సీ. అతివకాంచీగుణం ♦ బల్లన బిగియంగ
వైరివధూగుణ ♦ వ్రజము సడలె
మెల్లన తనవ్రంగి ♦ మెయిదీవ మెరుగెక్క
దుష్టాంగనాలిను ♦ ద్యుతులడంగె,
నాతికల్లన భూష ♦ ణములు వల్వలుకగాఁ
బరసతిభూషణ ♦ పజ్క్తులెడలె
కలకంఠికొయ్యన ♦ గర్భంబునొద్దుగాఁ
బరివంథిదార గ ♦ ర్భంములువగిలె

గీ. బాలతి కల్లన నీళ్ళాడ ♦ ప్రొద్దులెదుగ
నహితవల్లభలైదున ♦ లైతనర్చ
ప్రొద్దులన్నియుఁ గ్రమమున ♦ బోవఁతొడఁగె
నావిగకడుపున నసురారి ♦ యుంటజేసి.

ఆహా! కాలవైపరీత్య మేమందును?

గీ. జ్ఞానఖలునిలోని ♦ శారదయునుబోలె
ఘటములోనదీప ♦ కళికవోలె
భ్రాతయింటనాకఁ ♦ బడియుండెదేవకి
కాంత విశ్వగర్భ ♦ గర్భయగుచు.

అవునౌర! ఇంక నెన్నినాళ్లీకష్టము లుండగలవు? (విచారించి) నేననుకొనినట్లు దేవకీదేవిని సందర్శించుట కిది సమయముగాదు ప్రస్తుతమునట్టికి మాని కంసుని కొలువుకూటంబునకే యేగెదగాక.

(నిష్క్రమించును)

రంగము — కారాగృహము.

(దేవకీవసుదేవులు శృంఖలాబద్ధులై యుందురు)

(ఇంద్రుఁడు శంకరుఁడు బ్రహ్మయుఁ బ్రవేశింతురు.)

(కావలివాండ్రు యోగమాయచే నొడలు తెలియకుందురు.)

౫) అనుబంధము.

ఇంద్రు—(చేతులు జోడించి) పరమాత్మా! పరంధామా! ఈ సకల లోకపరితాపము నీకుఁగనబడుటలేదా? సాధుపుంగవు లెట్లు శ్రమపడుచున్నారో, మునీంద్రులనేత్ర పద్మములనుండి జలజలమని దుఃఖాశ్రువు లెట్లు రాలుచున్నవో, ధార్మికోత్తముల హృదయము లెట్లు క్షోభించుచున్నవో, సర్వజగద్వ్యాపివగు నీ వెఱుంగవా? మాబాధలు బోగొట్టువాఁడవు నీవే. మమ్ము రక్షించు వాఁడవు నీవే! ఓసర్వజ్ఞమూర్తీ! నీమాయ నెఱుఁగ నెవ్వరితరము నిన్ను వర్ణింప వేదంబులును జాలవఁట నేనింక నా కా చెప్పవలసినది.

సీ. సత్యవ్రతుని నిత్య ♦ సంప్రాప్తి సాధనుఁ
గాలత్రయమునందుఁ ♦ గల్గువాని
భూతంబులై దును ♦ బుట్టుచోటగువాని
నైదు భూతంబులం ♦ దమరువాని
నైదుభూతంబులు ♦ నడఁగినపిమ్మట
బరగువానినిసత్య ♦ భావణంబు
సమదర్శనంబును ♦ బరపెడువానిని
నిన్నాశ్రయింతుము ♦ నీయధీన

గీ. మాయచేతలెరుక ♦ మాలినవారలు
పెక్కుగతుల నిన్ను ♦ బేరుకొందు
రెఱుఁగ నేర్చువిబుధు ♦ లేకచిత్తంబున
నిఖిలమూర్తులెల్ల ♦ నీవయండ్రు.

మఱియు నోజగన్నాయకా?

గీ. మంచివారికెల్ల ♦ మంగళప్రదలయ్యు
గల్లరులకు మేలు ♦ గానియట్టి
తనువులెన్నియైన ♦ దాల్చిలోకములకు
నేమ మెల్లప్రొద్దు ♦ జేయుదీవు.

శంక—ఓయనంతా! ఓకౌస్తుభభూషణా! ఓగరుడవాహనా! ఓకమలదళవిశాలలోచనా! ఇంత నిర్దయ తగునా? రక్షింపుము

రక్షింపుము. జగంబులన్నియు మహావిపత్సముద్రంబున ము
నింగియున్నవి. ధర్మములన్నియు నశించినవి పాపము విజృం
భించినది. ఇంక నుపేక్షించుట యుక్తముగాదు. సత్వరము
గా నీవావిర్భవింపక తప్పదు ఇది నీకొక విశేషము కాదు.

ఏలయన,

ఉ. పుట్టువులేని నీకభవ! ♦ పుట్టుట క్రీడయ కాక పుట్టువే?
యెట్లనుడు, స్వభావదశ ♦ నెల్లను జీవులయందవిద్య దా
బుట్టుమనుండుగాని నిను ♦ బుట్టినదంబలెఁ బొంతలుఁడియుఁ
జుట్టగలేమిఁ దత్క్రియలఁ ♦ జొక్కనియొక్కటినౌదునీశ్వరా.

క. ఎఱిఁగిన వారలమనుచును
గొరమాలిన యొరుగ లెఱిఁగి ♦ కొందరు నీ చే
రెఱిఁగియుఁ దలఁపగ నొల్లరు
బరతు రధోగతులజాడఁ ♦ బద్మదళాక్షా!

బ్రహ్మ—స్వామీ! చరాచరమూలకారణా! ఆశ్రితపక్షపాతా! నిఖి
లకల్యాణగుణగణసమేతా! ఆదినారాయణా! అనంతా! అ
చ్యుతా! ఆదిపురుషా! అవ్యయానందా! హరీ! విగోంద!
గోవింద! ఇంతనిర్దయ తగునా? ఎన్నఁడైన నీకిట్టి నిర్దయ జ
నించెనా? ఎప్పుడెప్పుడు ధర్మము నశించునో, యెప్పుడెప్పు
డధర్మము విజృంభించునో యప్పుడప్పుడవతరించి, భూభార
మును హరించి, సాధువులను రక్షించి, క్రూరులను శిక్షించి,
ధర్మమును స్థాపింతునని నీవు నీభక్తుల కభయప్రదానము
సేయలేదా? అందులకుఁ దార్కాణముగ ననేకావతారముల
నెత్తలేదా?

మ. గురుపాఠీనమవై, జలగ్రహమవై, ♦ కోలంబవై, శ్రీనృకే
సరివై, భిక్షుఁడవై, హఘూననుఁడవై, ♦ తక్ష్యదేదశాభర్తవై
ధరణీనాధుఁడవై, దయాగుణగణో ♦ నాయుఁడవై లోకముల్
పరిరక్షించిన నీకు మ్రొక్కెద నిలా ♦ భారంబు వారింపవే.

స్వామీ! దీనరక్షకా! ఇంక నాలస్యము చనదు.

క. ముచ్చిలియున్నది లోకము
నిచ్చలు గంసాదిఖలులం ♦ నిర్దయు లేచన్
మచ్చికఁగావఁగవలయును
విచ్చేయుము తల్లికడుపు ♦ వెడలి ముకుందా

అమ్మా! దేవకీ! చింతనొందకుము-

మత్తకోకిలము. తల్లినీయుదరంబులోనఁబ్ర ♦ ధానపూరుషుఁడున్నవా
డెల్లిపుట్టెడి,గంసుచేభయ ♦ మింతలేదు,నిజంబుమా
కెల్లవారికిభద్రమయ్యెడు ♦ నింకనీకడుపెప్పుడుం
జల్లగావలెయాగవావళి ♦ సంతసంబునఁబొందగన్.

శంక— అదిగో? భగవానునకు మనపైఁగృపవచ్చినట్లున్నది. దేవకి ప్రసవవేదన పడుచున్నది. అహా!

క. పంకజముఖి నీల్గాడును
సంకటపడ ఖలులమాన ♦ సంబులనెల్లన్
సంకటముఁదోఁచెమెల్లన
సంకటములు లేమిదోచె ♦ సత్పురుషులకున్.

(దేవికి దేవికి నారాయణుఁడు జనించును)

బ్రహ్మ—అహా! జగదీశ్వరుఁడా విర్భవించినాఁడు అహో! దేవకీవసు దేవుల పురాకృత సుకృతఫలము? హారవురందరులారా! ఈ శుభశకునంబుల దిలకించితిరా? అవ్యక్తమధురస్వనంబులతో ధారాధరంబులు గర్జించుచున్నవి. దశదిశాకాశంబులును ప్రసన్నంబులై కన్పట్టుచున్నవి. గ్రహతారలు పరివేష్టితంబై గగనమండలము ప్రకాశించుచున్నది. నిర్మలతరంగ సంగతంబులై సప్తసాగరంబు లుప్పొంగుచున్నవి. కమ్మనిపరిమళంబును గమ్మని వెదజల్లుచు జల్లని మలయానిలంబుంవీచుచున్నది. సరళంబులగు విహంగముల కలకలారావంబులతోడను, లలితంబులగుపుష్పగుచ్ఛంబుతోదను, మధుర మ

ఘురంబులగు ఫలసముదాయంబులతోడను, నా రామంబు లభిరామంబులై యలరారుచున్నవి. (తెరలో వీణాగానము నృత్యము జరుగును) అదిగో! గంధర్వు లానంద కందళిత హృదయారవిందులై గానంబుగావించుచున్నారు. రంభయు, నూర్వసియు, మేనకయు మున్నగు నచ్చర లెల్లరును మహోల్లాసంబున నాట్యమొనరించుచున్నారు. ఆహా! ఈవాసుదేవునిఁదిలకింపుఁడు.

సీ॥ జలధరదేహు, నా ♦ జానుచతుర్బాహు
    సరసీరుహాక్షు వి ♦ శాలవక్షుఁ
జారుగదాశంఖ ♦ చక్రపద్మవిలాసుఁ
    గంఠకౌస్తుభమణి కాంతిభాసుఁ
గమనీయ కటిసూత్ర ♦ కంకణకేయూరు
    శ్రీవత్సలాంఛనాం ♦ చితవిహారు
మకరకుండల ప్రభా ♦ యుతకుంతలలలాటు
    వైడూర్యమణిగణ ♦ వరకిరీటు
గీ॥ బాలుఁబూర్ణేందు రుచిజాలు ♦ భక్తలోక
పాలుఁ సుగుణాలవాలుఁ గృ ♦ పావిశాలుఁ
జూచి, తిలకించి, పులకించి ♦ చోద్యమంది,
యుబ్బి, చెలరేగి, వసుదేవుఁ ♦ డుత్సహించె.

జగదీశ్వరా! శ్రీమన్నారాయణా! భక్తవత్సలా! దీనబంధూ! కృపాసముద్రా!

క॥ ధరణీభారము వాసెను
బురుషోత్తమ! యీశ! నీదుపుట్టువున భవ
చ్చరణాంబులప్రాపున
ధరణియు నాకసముగాంచె ♦ దావక కరుణన్.

ఇంక మనము నిర్భయులమైతిమి రందు (నిష్క్రమింతురు.

వసు — (ఆశ్చర్యముతో జూచి) ఆహా! ఏమిది! సహస్రసూర్యులు దయించిన నెంతప్రకాశము గల్గునో, యట్టిప్రకాశ మీకా

రాగాగమునంతయు నలుపుకొన్నది. ఈకృష్ణగోవిందుని త్యద్భుతమును గూర్చుచున్నది. బాలుఁడె యీమందరాశ్రితితో జగన్మోహనుఁడై ప్రకాశించుచున్నాఁడు? (చెంతకేగి చక్కఁగా జూచి) అహో! నీలమేఘశ్యాముఁడు-చతుర్భుజుఁడు-శంఖ, చక్ర, వనమాలా కౌస్తుభ, సమేతుఁడు రత్నకుండల కంకణ కేయూరుఁడు శ్రీవత్సలాంఛనుఁడు-మాణిక్యకిరీట విరాజమానుఁడు (గరుడారూఢుఁడో) ఆహా! అత్యద్భుత మత్యద్భుతము! బ్రాహ్మణోత్తములకు ధేనుసహస్ర దశకంబును ధారవోసెద (మనస్సులో అట్లుచేసి) నిశ్చయముగా నీకారాగృహమును మహాదీపమా. నరె నాలుఁగుఁజేయునీబాలుఁడు చతుర్భుజములు గల బాలుని గనిన లోకపాలుఁడగాని సామాన్య బాలుఁడు గాఁడు. ఆహా! నాజన్మము ధన్యమైనది. నేను కృతార్థుఁడనైతి. నాకన్నఁ బుణ్యులు లేరు. కానిదో సకల చరాచరములకు కారణుండై, సృష్టిస్థితిలయ హేతుభూతుండై, బ్రహ్మాదులకును నిద మిత్థమని నిరూపింపరాని యీ పరమాత్మ నావంటి నీచునకు-నావంటి క్షుద్రునకు-నావంటి కుబుద్ధునకు - నావంటి చలచిత్తునకు - నావంటి యంధమాంధ్యునకు - కుమారుఁడై జనించునా? (సాష్టాంగ నమస్కారముఁజేసి లేచి ఫాలంబున నంజలినుంచి) దేవాదిదేవా! పరాత్పరా! పతితపావనా! పరమాత్మా! నిన్ను నేనేమని స్తుతించుటకైన వాక్యము రాకున్నది.

(6) అనుబంధము.

(ఫాలంబునందంజలినుంచి)

క. ఏ నిన్ను నఖిలదర్శను
జ్ఞానానందస్వరూపు ♦ సంతతు నపరా
ధీశుని మాయాదూరుని
సూనునిగా కంటి నిట్టి ♦ చోద్యము గలదే?

స్వామీ! నీవు లోకంబులన్నియు సృష్టించ [illegible] రజోగుణంబున జతుర్ముఖుండవై; భరింప సత్త్వగుణంబున [illegible]ండవై, హరింపదమోగుణంబున రుద్రుండవై ప్రకాశి[illegible] కాలమూర్తివి పురుషోత్తముండవు - వసుదేవు- పరాత్పరుండవు, అణువుకన్న బరమాణుడవై [illegible]మహత్తుకన్న మహా మహత్తవై విశ్వంబునందెల్ల నిండియుండువు. నీమహిమ [illegible]గోచరము. నీమాయ యెంతవారలను నజేయము. దారువులలో నంతర్హిత ప్రకాశుండగు నగ్ని హోత్రుని చందంబున వర్తించు నిన్నంగళ నిస్సార సంసార పరితప్తులై చెడిపోవు జీవకోట్ల మాయాంధకారంబును నీదివ్య లీలావతారంబులను దీపంబుచే బటాపంచలు గావించి రక్షించు చుందువు శిష్టరక్షణార్థంబును దుష్టశిక్షణార్థంబును ధర్మ సంస్థాపనార్థంబును నీ[illegible] పెద్దలు [illegible]దురు. కావున నే. నీవిప్పుడు దుష్టరాక్షస సంహారము కొరకై [illegible]తివి —

దేవా!

శా. మింటన్ బ్రామిసి [illegible]తదా[illegible] ♦ మే [illegible] నీవునా
యింటంబుట్టెదవంచు గంసుం [illegible] ♦ [illegible]యున్నలన్
గంట[illegible] ♦ [illegible] నివ్వగా
బాటింపం [illegible] ♦ పై నేను నమ్ముష్టుడై-

(7) [illegible]

దేవ— (చేతులు జోడించి నమస్కరించి) నారాయణా!

ఉ. [illegible] లీలద్రిశ్వము [illegible] పుట్టుచున్న నీకుదా
[illegible] ♦ నావము వేదబుండు పట్టిది
[illegible]! మేలుకున్న [illegible] ♦ నవ్వ [illegible] గోరిభ జంచు వాడనో.
[illegible] ♦ సౌఖ్యయుతుండగ యుండు మాధవా
మరియు నోడగదీశ్వరా!

మత్తకోకిల

ఒంటిసల్పి [illegible] మార్గనిమాప్తులై
[illegible] ♦ [illegible]

గంటి, భద్రముగంటి మాంసపుఁ గన్నులంగనఁబోలదీ
తొంటిరూప దాలంగఁబెట్టుము ♦ తోయజేక్షణ! మ్రొక్కెదన్

బాలుఁడు— భక్తాగ్రేసరులగు నో దేవకీవసుదేవులారా! మీస్తోత్రం
బునకు మిక్కిలి సంతసించితి. మీరు పూర్వము పృశ్నియు
సుతపుండను వారలు. పండ్రెండువేలదివ్య వర్షంబులు ఘో
రతపంబు గావించి సాక్షాత్కరించిననన్ను నపుత్రికులగుట
చే మోహబద్ధులరై మోక్షంబుఁగోరక నావంటి కొమరుల
నడుగనప్పుడు వరప్రదానముజేసి మీకేను పృశ్నిగర్భుండన
నర్భకుండనై యావిర్భవించితి. పిమ్మటనదితికశ్యపులగుమీ
కు వామనుండన నవతరించి, తిరిగి యిప్పుడు జన్మించితిని.
మీరుధన్యులరు.

క. నందనుఁడనియుం, బరమా
నందంబగు బ్రహ్మమనియు ♦ ననుదలఁచుచునా
పొందెరువు నొందెదరునా
యందలి ప్రేమమున భవము ♦ నందరుమీరల్.

కావున నింక నన్ను రేపల్లెలో యశోదప్రక్కనిది యందున్న బా
లికను గొనితెండు. నాయనుగ్రహంబున మీకార్యంబు
నిర్విఘ్నంబై సఫలంబగును. ఇంక నేను ప్రాకృతశరీరమును
వహించెద. కర్తవ్యమును త్వరగా నెరవేర్పుడు. (చతుర్బా
హువులు మున్నగులక్షణములను త్యజించి సామాన్యబాలు
నివలెఁ గన్పట్టును.)

వసు— (ఆనందముతో) ఆహా! కృతార్థుఁడను కృతార్థుఁడను! ఇంక
దడయరాదు. భగవదాజ్ఞ నిప్పుడే నెరవేర్పవలయు. (అని
బాలునెత్తుకొనిఁబోయి) అయ్యో! శృంఖలాబద్ధుఁడనైన నేనె
ట్లీమహాకార్యమును నిర్వహింపఁగలుగుదును? (అని యిటునటు
గదల సంకెలలూడిపడును) (ఆశ్చర్యముతో) ఆహా! ఏమిది!
ఏమివిచిత్రము! సర్వము భగవానునిలీల. (బాలునెత్తుకొ

నిమెల్లమెల్లగ పురిటి యింటినుండి యివ్వలికివచ్చి) కటకటా!
ఇందునుపరమ కిరాతులును, మహాకఠినచిత్తులునగు కావలి
వారున్నవారు. వీరినెట్లు దాటుదును? (చూచి) ఓహో!
అభ్యంతరములేదు. వీరునిద్రించుచున్నారు. (కావలివాండ్ర
ను గడచివచ్చి కటకటా! ఒకటి గడచిన నింకొకటి దా
పురమగుచున్నది; ఇచ్చట నినుపగొలుసులే దృఢములై
యున్నవి; ఇంకనెట్లు? (ఇనుపగొలుసు లూడిపడును) ఇంక
భయములేదు (ముందుకుజూచి) అదిగో! తాళములు కీలూ
డిపడియున్నవి; (కొన్నిమొగసాలలుగడచి) ఆహా! ఇదియేమి
మాయ. కవాటము లన్నియును దెఱచి యున్నయవి (క
వాటములన్నియు గడచి వెనుదిరిగి చూచి విస్మయముతో)
ఆశ్చర్యమాశ్చర్యము. ఆదిశేషుడు క్రిందబడిన యినుపగొలు
సులను యథాప్రకారముగా నమర్చి కీలూడిన తాళముల
ను జక్కజేసి, తెఱచిన కవాటములన్నియు మరలమూసి వి
శాలములైన తనఫణాఫలకంబులను విప్పుకొని యేకగమ
నంబున తావెనుదగలి వచ్చుచున్నవాడు, ఆహా! భగవత్క
టాక్షము! ఆజగద్రక్షకునకు భక్తులయం దెంతవాత్సల్యము?
(పరికించును. దెరమెత్తగా యమునా నది గన్పించును;
నడుమ నడుమ సంప్రాప్తించు నభ్యంతరములన్నియు. నెటో
భగవత్కృపచే దప్పిపోయినవి కాని మహాభయంకరమై నిర్వ
క్రనక్రక్రకచఘోరంబై. దారుణావర్తమై యగాధంబగు నీయ
మునా ప్రవాహంబు నెటుదాటశక్యమగును; హా! పరమే
శ్వరా! నారాయణా! అపారంబగు సంసారపారావారంబును సై
తమొక్క నామస్మరించినంత మాత్రముననే తరింపజేయు
నీకీయమునా ప్రవాహమును దాటించు టొక్కలెక్కయా?
తల్లీ! యమునా! భగవదాజ్ఞానిర్వహణమునకై యరుగుచు
న్ననాకు మార్గమిమ్ము (యమునలో దిగును. యమునత్రో
వ యిచ్చును యమునను దాటి యవ్వలి తీరమునకు జని)

ఇంక నేమి భద్రముగా [illegible] ([illegible] బలిష్ఠముగ బంధించుము
ను తెంపుకొని [illegible] నుండి [illegible]) (శ్రీహరి కృపచే
నల్లవారందరు నిద్రించుచున్నారు. (యశోద [illegible] దరిగి యశో
దపక్కను బాలుని నుంచి [illegible] నున్నారి బాలికను ఎత్తుకొని పో
యినవారికే తిరిగి వచ్చి. [illegible] [illegible] విడచును.
వసుదేవుండు దేవకి చెంత బాలిక నుంచును. అది చూచు కంసుని మరల
కావలివారు [illegible] వేసి [illegible] [illegible] చేతులకు సం
కెళ్లను బిగించినట్లు [illegible] [illegible] నారిని [illegible] నటించు
చుండును; బాలిక యేడ్చును)

కావలివాండ్రు—(విని) వోరేవ్ వోరేవ్ దేవకమ్మ నీళ్ళోసిందిరా
లేవరా (అని యొకని విప్పుచు [illegible])

2 (లేచి) ఏరి నీకుంచె? నిచ్చపట్టు బాగా వేంరా?

1 దేవకమ్మ నీళ్ళోసిందిరా.

2 నిజమేనేరా? నిజమేనేరా?

1 నీవు చెప్పటోతవా ఏమిటి? రాత్రి పిల్లయేడుస్తుందో యినబ
డటంలేదేంరా,

2 అవున్రా నిజమేరా. నా నవ్వుడే యెల్లి దొరగారికి చెప్పు
దాం పదమా ముంది బగు నూరేక [illegible].

1 (మరలవిన్రిజనది) నీబగునూరేక [illegible] కంటేమ
నూను బతికనిస్తాడా [illegible]?

2 అబ్బ దున్నపోతు [illegible]! [illegible] (పోవు
దురు) (తెరవ్రాలును.)

రంగము — కంసాగృహము, [illegible] గదులు,

(తర్వాత త్వరిత గమనంబుగ కంసుని [illegible] [illegible]
మొదలగు వారలు ప్రవేశింతురు)

కం—(వచ్చుచు) ఓరీ! కావలి, నిశ్చయముగా దేవకి నీళ్ళోసినదా?

1 సామీ? మా కేసామీ మీది [illegible] [illegible] అబద్ధం
చెప్పి [illegible] నిశ్చయముగా [illegible] నీళ్ళోసింది

కం—నీవు చూచితివా?

2 (తనలో) వారు నేరు [illegible] నేస్తున్నారు ఇద్దాక్కల యుండకుండిన యూరికి [illegible] పోవు రాసినట్లే యున్నావు మా[illegible].

1 (వడకుచు) మహారాజా! మహారాజా! నన్ను రక్షింపవలె రక్షింపవలె. నేను చూచితిని.

కం—అయిన దేవకి కిప్పుడు కిందని యెట్లు చెప్పఁగల్గితివి?

1 పిల్ల యేడుపు వినఁబడి[illegible]

కం—ఇదియైన నిజమేనా?

1 నిజం నిజం మహారాజా!

కం—ఆ! ఇఁక యిప్పుడే నా శత్రుసూనువును నా ఖడ్గ కాళికి బలి యొసఁగెద. (కత్తిఝళిపించి యురుకుచుండ తలవెండ్రుక విడిపోవును ఉత్తరీయము జారిపోవును. మంత్రులుత్తరీయమును బట్టుకొని వత్తురు. దేవకిచెంతకు వచ్చి) ఓసీ! దేవకీ! దేవకీ!

దేవ—(గడగడ వణకుచు) అన్నా! నేను యేమి?

కం—నీకిప్పుడు కలిగిన పుత్రుండేడీ?

దేవ—అన్నా? పుత్రుండు లేఁడు.

కం—నీవు నాతో నింక కల్లలాడి బొంకఁదలంచితివా? (దేవకిని నరకఁబోయి మంత్రులచే వారింపఁబడి) నాకు వృధా కాలహరణ మగుచున్నది. నిన్నడుగనేల! (అని వెదకుచు) ఎందునుం గనబడకున్నవాఁడేమి చెప్పుమా? ఈ కారాగృహము గాఢాంధకారమయమై యున్నది. (శిశువేడ్చును) అదిగో! రోదనధ్వని వినఁబడుచున్నది (వెదకి శిశువును బట్టుకొని మొత్తఁబోవును)

దేవ—(అడ్డమువచ్చి కాళ్ళపైఁబడి) అయ్యో! అయ్యో! అన్నా అన్నా! రక్షింపుము రక్షింపుము. ఇంత ఘోరమునకు నాకు నా మొరాలకించవా? ఇంతమాత్రము నన్ను కరుణింపుము. ఆకాశవార్తలంబట్టియే యింత పాపకృత్యముల గడంగు

నుంటివా? అయినను నీవనుకొనునట్టిది యాడశిశువుగాని మ
గశిశువుకాదు. వృథాగా నేలచంపెదవు? ఇదివఱకే నిష్కా
రణముగ నార్గురు కుమారులను వధియించితివి ఇంకనైన
సంతృప్తి కాలేదా! నీకు దయలేదా! ఆఁడుపడుచొక్క రీతిగా!
వాపోవుచుండ నీకుఁ గనికరము జనింపదా? నీది హృదయ
ము కాదా, కేవలము కఠినస్వరూపమైన శిలాఫలకమేనా?
కటకటా, పెద్దపులికైన గొంచెము జాలిపొడమునుగాని నీకే
మాత్రము దాక్షిణ్యముదయింపకున్న దిదియేమిపాపము.
(అని దుఃఖించుచుఁ బయ్యెదను సవరించుకొని) అయ్యో!
నిష్కారణముగ వధించిన నేనేమిసేయుదును. కొంచము ధ
ర్మాధర్మములను విచారింపుము.

ఉ. అన్న! క్షమింపుమన్న, తగ ♦ దల్లుఁడుగాఁడిది మేనగోఁడలే
మన్ననసేయుమన్న, విను, ♦ మానిని జంపుట రాచపాడిగా
దన్న: సుకీర్తివై మనగ ♦ దన్నమహాత్ములు బోవుత్రోవఁబో
వన్నఁభవత్సహోదరిగ ♦ దన్న, నినుఁ శరణంబువేఁడెదఁ

(పాదములపైఁబడును)

కంసు—(తన్ని) ఛీ! ఛీ! లెమ్ము((మరలతన్నును.)

దేవ—(ఊరక దుఃఖించుచు) అన్నా! నన్ను దన్నెదవా? నన్ను శి
రముపై నెక్కించుకొని లాలలు జోలలు పాడి లాలించిన నీ
వేనన్ను నీకఠినపాద ప్రహారముల నొప్పింపఁదలఁచిన నిన్ను
నావంటి యబల యేమనగలదు? నీకెవరడ్డు పడఁగలరు? అ
డ్డుపడి మాత్ర మెవరు బ్రతుకఁగలరు? అన్నా! తన్నినదన్ని
తివిగాని, నావిషయమై నీవొనరించిన సాహసకృత్యము నం
తయు నొక్కమారు స్మరించుకొనుము.

క॥ కట్టా! యార్గురు కొడుకులఁ
బట్టివధించితివి యాఁడు ♦ బడుచిగకోడల్
నెట్టన జంపఁగవలెనే
గట్టడివిగదన్న యన్న ♦ కరుణింపఁగదే,

(8. అనుబంధము.)

కం — ఛీ! దుష్టాత్మురాలా! ఛీ. పాపాత్మురాలా! నీమొగము చూడ రాదు. ఒక్కశిశువునకై మహోన్నతుండైన యగ్రజుని మరణంబునకుం దలపడుచుంటివి. నీకెట్టికీడును దలఁపనివాఁడ నయ్యును, నన్ను శత్రుఁడనియు నాహృదయము శిలాఫలకమనియు నిందించుచుంటివి. ఆహా! నీవెంతకుటిలచిత్తవు? నీవెంత మాయలాడివి? వదలుము వదలుము. శిశువును వదలుము. లేకున్న నిదిగో చచ్చితివి.

దేవ — (శిశువును బట్టుకొని) అన్నా! నీవనినట్లు పుత్రుఁడే పుట్టినచో నీక్షేమముకొఱకు శిశువును లాగికొందువా? నీకప్పుడే చంపనగుదునా? ఇదివరకార్గుర నీయలేదా? ఇఁదు నాదోసమేమున్నది నిష్కారణముగ యుక్తాయుక్తములను విచారింపక నోరెఱుఁగని పసికందును బట్టి బలాత్కారముగ నేలవధించెదవు? ఇదిబ్రదికియున్న నీకేమియు హానిలేదు. ఊరక ఖండింపకుము (కంసుఁడు శిశువునులాగుచుండ) అయ్యో! అయ్యో! అన్నా! అన్నా! నామనవి వాలింపవా? నా ముద్దు చెల్లింపవా? పోనీ నన్ను ఖండించి పిదప శిశువును వధింపుము. నీకెంతని చెప్పుదును నీయూహను మరలించుకొనఁజాలకున్నావు గదా?

క॥ పుత్రుఁడు నీ బ్రతుకునకును
శత్రుండనివింటిగాన ♦ సహియింపఁదగుఁ
బుత్రులకునోచనైతిని
బుత్రీదానంబుఁజేసి ♦ పుణ్యముగనవే.

కం — ఛీ! ఛీ! పో పో (అని దేవకిని బడఁద్రోసి శిశువునులాగుకొని యాకసముపైకి విసరివైచి ఖడ్గమెత్తును శిశువు భూమిపయింబడక యాకసమున నిలిచి మహాకాళియై యగపడును. కంసుఁడు నిర్విణ్ణుఁడై చూచుచుండును)
ఆహా! ఇదిపరమాశ్చర్యకరముగా నున్నది. ఎత్తుకొందగు పసి

కూన దివ్యమాణిక్యహారాలంకృతయు, దివ్యగంధానులేపన యు దివ్యాయుధ ధారిణియునై యెనిమిదిహస్తంబులతో నంబరంబునం బ్రకాశించుచున్నది. అవురా! ఇది యేమి మాయయైయుండునోగదా! (ఆకాశమునుండి) ఓరోరి పశుపాతకా! బాలహింసాపరాయణా! కంసాధమా!

ఉ॥ తెంపరివై పొరింబొరిని ♦ దేవకిబిడ్డలఁ జిన్నికూనలం
జంపితి వంతనైన నుప ♦ శాంతివహింపక బాలమీఁద నొ
ప్పింపగ నిస్సిరో యిదియు ♦ బీరమె నాసరసన్ జనించి నిన్
జంపెడివీరుఁడొక్కడెన ♦ సత్కృతినొందెడువాఁడునుర్వితీ.

(మాయమగును.)

కం — (పశ్చాత్తాపముతో) ఆహా! మహాకాళివల్కినపల్కులు విన సత్యముగానే తోచుచున్నవి. కటకటా! నేనెంత పాప మొనరించితిని? నేనెంత దుష్కృత్యము గావించితిని? పరమసాధువులను దేవకీవసుదేవుల నెంత బాధించితి. నెంతవేధించితి? ఓరీ సేవకా! వారిసంకెల లూడదీయుము? కాదు కాదు. నేనే యూడఁదీసెద (అట్లుచేసి) మహాత్ములారా! నాదోషమును క్షమింపుఁడు, నేనుమహాపరాధిని, మిమ్మనేకవిధముల హింసించిన పరమకిరాతుఁడను.

ఉ॥ పాపుఁడ, బాలఘాతుకుఁడ ♦ బంధువిరక్తుఁడ, దుష్టచిత్తుఁడన్
కోపనుఁడన్ జరన్మృతుఁడ♦గ్రూరుఁడ, బ్రాహ్మణహంతభంగిమీ
పాపలజంపితిం, బయలి ♦ పల్కుల నమ్మితి, సాధులార ! నా
పాపములన్ గడింపక కృ ♦ పాపరులై, కనతే, శమింపరే
(పాదములపై బడి) సర్వజ్ఞులగు మీకుఁ దెలియనిదేమియున్నది?

ఉ॥ ఒక్కడ బ్రాణులందఱుని ♦ జోచితకర్మములోలి, నిర్విపగా
నొక్కొకమేనితోఁ బొడమి ♦ యొక్కొంత్రోవను రాకపోకలం
జిక్కులఁబొందుచుఁడుదురు ♦ చెల్మినిసంస్కృతితోడఁ బాయరే
నెక్కడిహంత? మీశిశువు ♦ లెక్కడిహన్యులు దూనేటికిన్

వసు — (లేవఁజేసి) బావా! మాకేమియును గోపము లేదు. అంత యును గర్మాధీనము.

శా. బావా! నీవచనంబు లిక్క మునుమీ ♦ ప్రాణుల్ గాఁ జ్ఞాతులై
నీవేనంచును లోభమోహమతిఁజీ ♦ నిర్మింతరా మాదకో
శాకేశంబుల నొందఁద్రోయుం బాడుతురే ♦ కాకార్యుఁడై సర్వదా
పాపిష్ఠుండగు నీశ్వరుండెలియ లే ♦ రన్యోన్యనిర్బంధులై.

కం — పాపాత్ముఁడని నామైవదలఁపక మీరు క్షమించితిరి, మీ వాత్స ల్యంబు నెంతని కొనియాడుదు? మీరు స్వేచ్ఛాప్రకారము పోవ గుఁడు. (దేవకీవసుదేవులు నిష్క్రమింతురు.) అటనున్న పీఠ ములపై దక్షిణ వారందఱు యథోచితముగఁ గూర్చుండిన పిమ్మట) మంత్రులుంగలారా! నేనెంత యకారం బొన రించితిని? సత్కారణముగ సాధువుల శిక్షించితిఁగదా?

1 మంత్రి — దేవా! ఏల విచారించెదరు? సర్వజనులనుగమ క్షేమము నే ప్రధానముగఁ జూచుకొనుటయు నందుల కంత రాయము లెట్టిన ఘటస్థించినను వానిని దొలగించుకొనుట యు లోకధర్మము.

కం — దేవకీనందనుఁడు నన్ను వధ్యమే కాని నా చెలియని యెవ్వనిగర్భం నన్ను హరించునని గదా వారలను బాధించితిని? ఇంతమా త్రమున నాకోర్కె సఫలంబయ్యెనా? మింటినుండి బాలి కారూపమును ద్యజించిన మహాకాళి వాక్యమును వింటిరి గదా? ఇంక నాకు జీవితాశ యెట్లుగల్గును, నేను నిర్భయుఁ డనై ఆమ్మపైఁ జేయివైచుకొని యెట్లుహాయిగ నిద్రిం పఁగలను?

2 మంత్రి — దేవా!

క. ఇట్టయినఁ దడయనేటికి
బట్టణముల మండలందుఁ ♦ బల్లెలనెల్లం

బుట్టెడి పెరిగెడి శిశువులఁ
పట్టి వధించెదము మమ్ము ♦ బంపు మధీశా!

1 మంత్రి అవును. తప్పక యిట్లొనరించుటయే శ్రేయము శత్రువులు నశించిరని విచ్చలవిడిగా రాజు లెప్పుడును దిరుగఁ గూడదు, ప్రస్తుతము నొచ్చినను, అనేక వేషములతో వారు విజృంభించి పగదీర్చుకొందురు, గావున వారు నిశ్శేషముగా నశించువఱకును నీతిజ్ఞుడగువాఁడేమరి యుండఁగూడదు. ఇదియునుంగాక, శత్రువులు స్వల్పులై యుండగనే వారినిఁ బరిమార్పవలయు లేకున్న దప్పక హాని సంభవింపఁగలదు. రోగమును బుట్టువులోనే యంతమొందింపకున్న వృద్ధిజెంది మరణంబొడఁగూర్పదా ? కావున, మనకిప్పుడు తప్పక శాత్రవాన్వేషణంబు కర్తవ్యంబని నాకుఁ దోచుచున్నది. శత్రోశ్శేషం న శేషయేత్, అనుట మీరెఱుగరా?

కం—మనకిప్పుడు శత్రువు లెవ్వరు?

2 మంత్రి—మహారాజా ! తామిట్లానతిచ్చుచున్నవారేమి? మహావీరులగు తమచే రణ్యరంగముల నెవ్వరు పరాభూతులైరో, తమ కరాళకరవాలధారాజలంబున నెవ్వరి సైన్యంబులు మునింగెనో, తమ క్రోధాగ్నికిఁ దాళలేక మాంపాహి మాంపాహి యని యెవ్వరు చల్ల చల్లగఁ బలాయనము జెందిరో, అట్టి దేవత లెల్లరును మీకు శత్రువులు గారా? దేవా! ఇంతయేల? ఇటువినుఁడు.

మ॥ భవదీయోజ్జ్వల బాహుచాపవిలస ♦ ద్బాణావళీభగ్నులై
దివిజాధీశ్వరు లేక్రియఁ జనిరో, యే ♦ దేశంబులండాగిరో?
శివునింజొచ్చిరో? బ్రహ్మఁజెందిరో? హరిఁ ♦ సేవించిరో? మానివృ
త్తి వనాంతంబుల నిల్చిరో? మనకు శో ♦ ధింపందగుఁ వల్లభా!

కం—(విచారించి అవును, నీవనినది నిశ్చయమె, మద్బాణాగ్ని కోడిబెగడి యమరులెల్లరును మద్వధోపాయంబును జింతిం

చుచున్నట్లు నాకమందు నాకౌకసు లెల్లింగించెను. అమరు
లే మనకు ముఖ్యశత్రువులు, సందేహము లేదు. వారెందు
నం జని యుండరు యేదేశంబులయందును దాగి యుండరు.
శంకరుని శరణుచొచ్చి యుండరు. బ్రహ్మను గూడఁ జేరి
యుండరు. పరమకుటిలస్వభావుఁడగు నారాయణునే పోయి
ప్రార్థించి యుందురు. ఏలయన?

మ॥ అమరశ్రేణికినెల్లఁ జక్రిముఖుం ♦ డాచక్రియే ధర్మమం
దమరుఁ, గోవులు, భూమిదేవులుఁ, దితి ♦ వేదామ్నాయ, కారుణ్యస
త్యములుఁ ♦ యాగ,తపోదమంబులును శ్ర♦ద్ధాశాంతులుఁ విష్ణుదే
హము, లిన్నింటిని సంహరించినతఁ ♦ డంతంబును బొందెడిఁ

రాక్షసులందరు—(హుంకారములు సేయుచు నట్టహాసము లొనరిం
చుచు) మహారాజా! మీరానతిచ్చినచో నా కార్యము నిముసములో
నెఱవేర్పఁగలము. ఆజ్ఞనిండు.

ఉ॥ చంపుదుమే నిలింపులను, ♦ జంకెలటంకెలఁ దాపసావళిఁ
జంపుదుమే కృతాంగకుని ♦ పాలికిఁ గ్రేపులతోడ గోవులఁ
ద్రుంపుదుమే ధరామరుల ♦ దోలుదమే, నిగమంబులన్నిదా
వుప్పుదుమే వసుంధర హ ♦ రింపుదుమే, జనాధిపంపుమా.

కం—మంచిది. అంతమాత్రమునసే గాదు. ప్రతిపట్టణంబులకును,
ప్రతిపల్లెలకును, ప్రతివనంబులకును, నిన్నియేల, సకల స్థలం
బులకుం జని దేవతలను భంజించియు, మునిసమూహాలము
ను మందలించియు గోవులను వధించియు, బ్రాహ్మణులను
ఖండించియు, వేదశాస్త్రంబుల నిర్మూలించియు, శిశువులను
భేదించియు, స్త్రీలను బాధించియు, నింక నెట్టి పనులనైనఁ
గావించి విష్ణుని నామానశిష్టునిం గావింపవలయును. కాని,
జాగ్రత్తగా సంచరింపవలయును. అప్పటికప్పటి ననుకూల

వేషములను వైచుకొనవలయును పూతనాదులతోఁ గూడ నాయాజ్ఞను దెల్పి యందఱుంగూడి కార్యమును జక్కఁజేయ వలయు దేవకీవసుదేవులను మరల గారాగృహమున బంధిం చెద నింకమీరును మీకర్తవ్య నిర్వాహణమునకుఁ గడం గుఁడు—


అందఱు—ఇదుగో యిప్పుడే పోవుచున్నారము. అందముగన్గొంచు ముగాని తిరిగిరాము.

(9) అన బంధము

కం—మంచిదిపొండు. (అందఱునుపోవుదురు.)

(తెరపడును.)





శ్రీ

సంగీతకృష్ణలీల.

ద్వితీయాంకము

రంగము:— నందుని గృహము.

(యశోదయుం గొందరుగోపికలు ప్రవేశింతురు.)

యశోద— ఏమే నరోజినీ! చిన్నకృష్ణయ్యకు జలక మాడింపవలయును. ఇప్పటికే చాల ప్రొద్దెక్కినది. ఎట్లే?

నరో— నా చేతిలో నిలువడమ్మా? నేను జలకమాడివ్వలేను. అదిగో! మేనత్త వచ్చుచున్నది. ఆమె వీనికి పినతాతమ్మగూడఁ గావలయును, చాలా ఓపిక గలది, నీకొడుకు దుడుకు లన్నియు నోర్చుకొనఁ గలదు,

యశో— అవును, ఆమెయే పోయవలయును. నాయనమ్మా! నీమనుమనికిఁ గొంచెము నీళ్ళు పోసిపోదూ?

లలిత— (ప్రవే) అయ్యో! నాకంటెకన్న పనియేమున్నది? పిలువుము నీచిన్ని కుమారుని. (ముసిముసి నగవులతో శ్రీకృష్ణుని తీసికొని కాళ్ళకోడించి కూర్చుండఁ బెట్టుకొని) యశోదా! కొంచెము తైలము తెమ్మా. కృష్ణయ్యకు తలయంటుదము (యశోద తైలమిచ్చును)

లలిత — (తీసికొని పలకరించుచు) చూడవే! యెట్లు లేచున్నాడో చూడవే! కృష్ణుడు లేవగా మరల గూర్చుండఁ బెట్టును. అప్లే లేమను, అందఱు నవ్వుదురు అమ్మా! కొంచెము వస

సరో — చూడవమ్మా చూడు నీకొడుకెంత నల్లవాడో? పసుపు బూసినను నల్లగనే యున్నాడు. ఇంతిచక్కని కొడుకునుఁ జూచుకొనియేనా అమ్మా, అంత సంతోషము.

యశో — (చిరునవ్వుతో) నాకొడుకు కేమే! వజ్రాలు, మొహారీలు, నల్లనివాఁడైన మాత్రమేమి, ఇంద్రనీలచ్ఛాయ. నీనవ్వువర్ణముకన్న మా చిన్నికృష్ణుని శ్యామల శరీరమే యందముగ నున్నది.

సరో — (నవ్వుచు) నిజమే, నిజమే! కాదు పాపము, ఎంతచక్కనివాఁడు! ఎంతచక్కనివాఁడు.

లలిత — ఇంకనీరుబోయుకమ్మా, పిల్లవాఁడు చాలసేపు నానకూడదు, (యశోద నీరుబోయును) శ్రీరామరక్ష — శ్రీరామరక్ష — సీతమ్మరక్ష — సీతమ్మరక్ష. (అనిమూడుమారులు జలము కృష్ణుని పైఁద్రిప్పి తుడుచును.)

(యశోద పాడుతూ పిలువగా కృష్ణుఁడు గంతులువైచుచు ప్రవేశించును)

(10 అనుబంధము)

యశో — సరోజినీ! కస్తూరి తిలకము నీవు బెట్టవే, పాపము నాయన్న పెద్దమనిషి. నీవైననో బాగుగాఁ బెట్టఁగలవు.

సరో — తప్పునా అమ్మా! నీకొడుకుతో అంతా అసాధ్యమే. వాఁడేమి మమ్ముద్ధరింపఁ గలఁడో కాని (తిలకము బెట్టి ధూపము వేసి తొట్లలోనుంచి) అమ్మా నే నేగవచ్చునా?

యశో — అయ్యో! అప్పుడే పోయెదవ టే! నీపాటయనిన మా చిన్ని కృష్ణయ్య యెంతో ప్రేమతో వినును, ఒక్కలాలిపాట, ఒక్క జోలపాట పాడిమరి పోవే,

సరో — అట్లాగేనమ్మా

లలి — నేనుగూడపాడెదనులే; పాడు.

సరో — (లాలిపాట) లాలిజగదభిరామ లావణ్యసీమా, లాలితారక నామ లాలి శ్రీకృష్ణా ॥లాలి॥ మేలైనముత్యాల మాలికలతోడ, నీలమేఘమువంటి మేనితోడ చాలలోకము లేలు సత్కరుణతోడ. గ్రాలుచుందువు నీవు ఘనమైన రేఖ! ॥లాలి॥ ముక్కోటి దేవతలు మూగిసేవింప చొక్కి దివ్యర్షులు స్తోత్ర మొనరింప మ్రొక్కి భక్తులు నీమూర్తి భావింప చక్కగా నొప్పెదవు జగము హర్షింప ॥లాలి॥

లలి — (కూనిరాగముఁ దీయును) — లాలి — అద్దాలతొట్టెలో నందంబుగాన, ముద్దుగమురిపెముల్ మూటగట్టుచునూ, అద్దిరా కను మూసినట్లే మాయచును నిద్దురాబోవని నేనెఱుంగుదునూ, ॥లాలి॥

సరో — యశో — (పకపకనవ్వెదరు) కృష్ణుఁడుగూడనవ్వుచుండును)

లలి — ఏమే! అట్లునవ్వెదరు. నాకేమిరాగమువచ్చునా? తాళము వచ్చునా? ఏమో నాకువచ్చినట్లు నేనుపాడినాను.

సరో — కోపపడకమ్మా అదిగో? చిన్నికృష్ణయ్యగూడ నవ్వుచున్నాడు. (మరల నవ్వును)

లలి — నాచిన్న కృష్ణుడు నాపాటకు నవ్వుటలేదు. మీకు తెలివితక్కువఁగూర్చి నవ్వుచున్నాఁడు.

యశో — మావాఁడు చాలబుద్ధిమంతుఁడు. ఎవ్వరినిగూర్చి నవ్వడు, వానిలో వాఁడేదియో నవ్వుకొనుచున్నాఁడు. మీరుమీకనుకూలముగ మాట్లాడుకొనుచున్నారు.

(11) అనుబంధము

సరో — అవునమ్మా ఒకజోలపాటగూడ పాడెదను — (అని తొట్టి నూపుచు) జోలపాట — జోజో కులోద్ధార జోజో యుదారా జోజో మహాధీర జోజో కుమారా ॥జోజో॥ సత్యమును ధర్మ

మును జాలగనోసర్చి యత్యధికమగు జగములన్ని యనుచేర్చి
మురియుచు తొట్టెగా ముదమొప్ప గూర్చి నిత్యంబు సుఖముగా
నిదురింపవయ్యా ॥జోజో॥ తీయనిరాగముల్ దీసి పులకింపహా
యిగా నారదుండు హర్షముజనింప వేయిచేతులతోడ వీణె
వాయింప బాయక తొట్టెలో బవళింపుమయ్యా ॥జోజో॥
మెరిపెముల్ వెదజల్లు ముఖకాంతితోడ ముద్దులూరెడు
చిన్నముంగురులతోడ, సరయనింపగు మందహాసంబుతోడ,
నరజన్మమెత్తితివి నా చిన్నకృష్ణా ॥జోజో॥

యశో—సరోజినీ! మంచిపాటపాడితివే, చూడుకృష్ణుడెట్లు చూచు
చున్నాడో? ఏదో చెప్పవలయునని యున్నట్లున్నదే. (అని
కృష్ణుని చెంతకరిగి నాయనా! కృష్ణయ్యా! ఏమి! (యశోద
మొగము జూచుచుం గృష్ణుండు పకపక నవ్వును) ఉ! ఏమి
(కృష్ణుండు, ఊంగా—ఉంగా అని యేమో ముచ్చటబెట్టును)
నవ్వును) ఊ (కృష్ణుండు ఊం అనును) ఊం మరల నక్లేయ
ని నవ్వును) ఊం చీ పో-(అని ముద్దుపెట్టుకొని) తండ్రీ యిం
క నిద్ర బొమ్ము (కృష్ణుండు తొట్టెలో ఆడుకొనుచుండును)
(ముందును జూచి) ఆహా! సరోజనీ! ఈమె యెవ్వరోయిటువ
చ్చుచున్నది. ఎంతచక్కగా నున్నదే! చూడుచూడు

సరో—(చూచి) అవునమ్మా! మంచి చక్కనిది

(తర్వాత) మాయాసుందరియై పూతనయను రాక్షసి ప్రవేశించును)

యశో—అమ్మా! ఇటురమ్మా; ఇందుగూర్చుండుము.

పూత—కూర్చుండుట కేమిగాని, నీకుమారు నొక్కమారు చూడ
నిచ్చెదవా?

యశో—అదేమిభాగ్యమమ్మా! అట్లే చూడనిచ్చెదను. (అని తొ
ట్టె చెంతకరిగి కృష్ణుండు కదలకుండం బండుకొని యుండం జూచి
జూచి అమ్మా! కుఱ్ఱవానికిప్పుడే నిద్రపట్టినది. కొంచెముండు
ము, లేచిన తర్వాత చూపెదను.

పూతన—(విడిపించుకొనక తొట్టెచెంతకరిగి) నాయనా! నిద్రించు
చున్నావా? మానాయనా రారా! మా అప్ప — రా? మా
తండ్రి రారా! (అని కృష్ణునిపై వ్రేతులు సాచి యెత్తుకొనం
బోవ

యశో—అయ్యో! ఇదేమియాగడము, నిద్రబోవుచున్న వానిని లేపు
చున్నావు?

పూత—ఇంతలోననే నీకొమరుండు కందిపోయెనా యేమి? పాపము!
చాల యాఁకలిగొనినట్లున్నవాఁడు. రా! నాయనా! ఆఁకలి
యగుచున్నదా తండ్రీ! కృష్ణుఁడు (ఊఁ అనును) అగుచునే
యున్నదా? ఓరీ నాపిచ్చితండ్రీ!

క. నాచనుబాలో కగ్రుక్క
ద్రోచిన్న కుమార! త్రావుము యియ్యన విడపక
నీచెలఁ ప నుఱుఁగవచ్చును
నాజెలుము ఫలమగుచు నళినదళాక్షా!

రారా! నాయన్నయ్యా! రా! (అని తొట్టెలోనుండి ... పిరియు
డిలో కూరుచుండఁ బెట్టుకొనును.)

యశోద— సరి! సరి! లేవమ్మా మాపిల్లవానిని మాట్టుకొనకుము
వలదువలదు. మాపిల్లవానికి నీవేమియు బాలీయవలదు. నీ
పాలుతాకే మాపిల్లవాఁడెమురు చూచుటలేదు అయ్యో!
అయ్యో! ఎ త చెప్పినను వినవేమమ్మా ఊరక యున్నదాన
వూరకుండక నిద్రబోవువానిని లేపి పసుగాపాలుపాలని వే
పుకొనుచున్నావు ఇక్కడనుండి లే: వచ్చిన దారింపొమ్మా

సరో—ఏమమ్మా? నీకుఁగాదటమ్మా చెప్పునది! సరిసరి! బాగుగనే
యున్నది. మర్యాదగా రమ్మనినందులకుఁ దగినప్రాయశ్చిత్త
ము జేయుచున్నావులే! ఈకాలములో నెవ్వరిఁగౌరవింపగూ
డదు. అన్నట్లేమమ్మా, యెంతచెప్పినను కదలకున్నది.

లలిత— నీకేమి చెముడా యేమి? యశోదమ్మా! యశోదమ్మా!
చూచెదవేల? పిల్లవానిని దీసికొమ్మా. మంచిమాటలతో

నెంత చెప్పినను వినునట్టులేదు. నేనుపుట్టినప్పటినుండి యెంద ఱినో చూచితినిగాని, యింతటి మొండిరక్కసి నెక్కడఁగా డఁజూడలేదు.

పూత — (తనలో) ఓహో! ఈమెనన్ను గుర్తించెనా యేమి? కాదు కాను. మాటవరుసగా నిట్లుపల్కినది (ప్రకా) అట్లుకోపప డెదరేమమ్మా? ఎందులకింతకోపము? మీపిల్లవానిని నేనేమి చేసితిని? చూడ్కెట్లేడ్చుచున్నవాడో? ఎంతయాఁకలియైనదో, పాపము! నాయనా! కడుపునిండఁదాగి యాఁకలిం దీర్చుకొ నుము. (అనిపాలీయుగా దానిప్రాణములతోఁగూడ, బిల్చు చును, హస్తములతో స్తనములను బీడించుచుండ) సరిసరి లేయందరి పిల్లలవంటివాఁడవని పాలియ్యవచ్చితిని నీవందరివంటి వాడవు గావు వింతవాడవు అబ్బా! అబ్బా! (బాధపడుచు) విడువుము విడువుము. అయ్యయ్యయ్యో! అయ్యయ్యయ్యో! చాలు! చాలు! బుద్ధివచ్చె, బుద్ధివచ్చె! (విరచుకొని రాక్ష స శరీరముతో భూమిపయింబడి విలవిలదన్నుకొని చచ్చు ను. కృష్ణుఁడు దానిపై నాడుకొనుచుండును)

యశో — అమ్మయ్యో! అమ్మయ్యో! రాక్షసి రాక్షసి. నాయనా కృష్ణా రా! రా! బూచి బూచి (తటాలున కృష్ణుని దీసికొని వచ్చి దూరముగ, బోయి పెద్దగా, ఓహో! ఇటెవ్వ రును లేరా? రాక్షసి రాక్షసి (నందాదులు ప్రవేశించి రాక్ష సి నీడ్చుకొని పోవుదురు) నాయనా! జడిసికొంటివా? (అని యూరార్చుచు) సరోజనీ! చిన్నికృష్ణుఁడు భయపడనట్లున్న వాఁడు ఏమిసేయుదునే! (కన్నుల నీరు బెట్టుకొనును)

సరో — అట్లు కన్నులనీరు బెట్టుకొనెదవేమమ్మా! నీకుమారునకేమియు భయములేదు. కొంచెము గధూళియు గోమూత్రం బును జల్లి యాచమనంబుఁజేసి రక్షకట్టుము తర్వాత కొంచె ము పాలిచ్చి పరుండఁబెట్టుము. (యశోద యట్లు చేయును)

కృ—(తనలో) ఈతొట్టిలో శకటాసురుండున్నవాఁడు వీనిని సంహరించెదంగాక (అని యూరక కాలుచేతులాడించుచు నేడ్చుచుండును)

యశో—సరోజినీ ఊరక కాలుచేతులాడించుచు నిట్లేడ్చుచున్నవాఁడేమే! ఇప్పుడేగదే పాలిచ్చితిని.

సరో—ఏమో నాకుమాత్రమేమి తెలియును?

కృ—(ఊరక గిలగిల దన్నుకొనును; అంతట శకటాసురుఁడు భూమిపైఁబడిచచ్చును)

యశో—అమ్మయ్యో! మరల నెవ్వఁడో రక్కసుఁడు వచ్చినాఁడే, ఇఁక మనమిందుండరాదు. అవ్వలి గృహంబున కరుగుదము. (అని కృష్ణుని భుజముపై నిల్చికొని పోవుచుండ నుడిగాలి వీచి శ్రీకృష్ణుని పైనఁదీసికొనిపోవును) అయ్యో! సరోజినీ! అయ్యోలలితా! నేనేమిసేతునే, నాకృష్ణుఁడేడే, నాచిన్నికృష్ణుఁడేడే! నాముద్దుకృష్ణుఁడేడే, నావరాల కృష్ణుఁడేడే, అయ్యో దైవమా! నేనెంత పాపజాతినైతిని! హా! నను గన్నతండ్రీ! ఏమనుచుంటివి నాయనా? భుజముపై నున్నవాఁడవు భుజముపైననే మాయమైతివా? ఈ పాడునుడిగాలి యెక్కడనుండి వచ్చెను! ఇంక నీసుందరవదనారవిందము నేనెట్లుగాంతును. నేనెందుఁబోదును (అని దుఃఖించుచుండ తృణావర్తునిపై నెక్కి కృష్ణుఁడాకసమునుండి పడును. తృణావర్తుఁడు చచ్చును.) నాతండ్రీ! వచ్చితివా? నావరాలతండ్రీ! వచ్చితివా? (అని తటాలున నురికి పట్టుకొని) ఇఁక రండు. ఇచ్చో నొక్క నిముసమైన నిల్వరాదు. నిల్చినచో నెట్టి యేమో కష్టములు తటస్థించును. (అని యందఱు నిష్క్రమింతురు)

(తెరవాలును).

రంగము:—యశోదగృహము.

(యశోదయు, ఇందిరయుఁ గృష్ణుఁడును ప్రవేశించుచుండురు)

(12 అనుబంధము)

యశో—ఇందిరా! నేనేమిసేయుదునే; మీబాల కృష్ణునిలీలలు కడు చిత్రములై అవాఙ్మానసగోచరములుగా నున్నవి. ఎంత జోకొట్టినను నెంత లాలించినను పోరు మానకున్నాఁడు. పొద్దుటనుండి యొకేరీతిగా వెక్కి వెక్కి యేడ్చుచున్నాఁడు. మయిల సోకినదేమో యని జలక మాడించి రక్షఁగట్టితి ఇంకెన్నియో చేసితి; నెన్ని జేసినను దనయేడ్పు మానకున్న వాఁడేమిసేతునే?

ఇందిర—అమ్మా! యశోదదేవీ? ఇదేమమ్మా! యీదినమిట్లేడ్చుచున్నాఁడు? ఆకలి యగుచున్నదేమో కొంచెము పాలిమ్మా

యశో—ఇంతకుముందే యిచ్చితి. చూడవచ్చినవారెల్లరు నెత్తుకొని లాలించిరి. కాని నిముసమైన నేడ్పుమానఁడు. నీవెత్తుకొని కొంచెమోదార్పుము. అప్పుడైన నూరుకొనునేమో? (ఇందిర యెత్తుకొనఁ గృష్ణుఁడేడ్చును) ఇందిరా నీవెత్తుకొనిన వ్పటినుండియు మరియింత యేడ్చుచున్నాఁడేమే? ఇంకతొట్టెలో బరుండ బెట్టుము. జోలపాట పాడుము (పరుండఁబెట్టి యూపుచు జోలపాడును.

ఇందిర—నేడేమోగాని పిల్లవాఁడు చికాకు పడుచున్నవాఁడు; (ముందుజూచి) అదిగో! రాధయుఁగమలయు వచ్చుచున్నారు. (రాధయు కమలయుఁ బ్రవేశించు)

యశో—రాధా! రావే! నీమేనల్లుడీపొద్దుననుండియు నీవు వచ్చి యెత్తుకొనవైతివని యొకేరీతిగా నేడ్చుచున్నవాఁడు. కొంచెమెత్తుకొని బుజ్జగింపు

రాధ—(నవ్వుచు) నిజమేనమ్మా! నేనునదేయనుకొనుచు వచ్చుచున్నాను (అని కృష్ణునెత్తుకొన కృష్ణుఁడేడ్పు చాలించి రాధ మొగముజూచి ముసిముసి నగవులు నవ్వుచు నూరకుండును)

యశో—రాధా! నేఁడిది నీకు పరిహాసముగాఁ దోఁచినది. చూచితివా
నిముషములో నేడ్పుచాలించి కిలకిల నవ్వుచున్నాఁడు.

రాధ—అట్లేమియుఁ గాదు నిద్ర వచ్చుచున్నది గావున నేడ్పుమా
డ్పి యూరకున్నాఁడు. కమలా! నీ వెత్తుకొనవే, యూరకో
నునో యూరకొనఁడో చూతము.

కమల—(ఎత్తుకొనఁ గృష్ణుఁడు మరల నేడ్వఁగా) అమ్మా! గుఱ్ఱఁడిదే
వృకండ నేడ్చుచున్నాఁడిది యేమోనమ్మా! నాయొద్దనుండఁ
డు, చంకనుండి జారిపోవుచున్నాఁడు; నీకను కృష్ణునకే తగు
నమ్మా! (ఇచ్చును)

యశో—చూచితివా? నీ చెంతనున్నచో నూరకున్నాఁడు రాధా
మీయింటికిఁ దీసికొనిపోయి యేడ్పుమాన్పి తర్వాతఁ దీసి
కొనిరావే.

రాధా—ఏమోనమ్మా! నీకొడుకు చాలామంకువాఁడు. నా చెంతనుం
డునో, యుండఁడో నీయొద్దనే యుంచుకొనుము (యశోద
యంబోవఁ గృష్ణుఁ డేడ్చును)

యశో—అదిగో! నే జెప్పలేదా! మీయింటికి దీసికొనిపొమ్ము.


రాధ—అట్లేనమ్మా (అనినవ్వి) ఏమే కమలా! ఇందిరా! మీరింటికి
వచ్చెదరా, కొంచెము సేపిచ్చ యుందురా! (తెరలో) అమ్మా

రాధ—అదిగో మా గాముఁడు బిలచుచున్నాఁడు. నేఁ బోయెద.

కమల—సరే! అట్లయిన మేమును మాయిండ్లకుఁ బోవుదుము.

(అని యందఱు నిష్క్రమింతురు)

రంగము:—రాధా గృహము.



(13 అనుబంధము)

(రాధ ప్రవేశించును)

రాధ(శ్రీకృష్ణునోడిలో నిడుకొని) జగన్మోహనా! శ్రీకృష్ణా! ఇప్పటినుండియు నాయందింత ప్రేమయా? ఏమినా యదృష్టము ఈ వ్రేపల్లెలో నాకన్న ధన్యులెవ్వరు? నావలె నింకొకరు నిన్న సేవజేయలేదు. నిన్ను జూడకున్న నేను క్షణకాలమైన నిల్వగలనా. నీదివ్యమంగళ విగ్రహసందర్శనమే నాయానందము. నీయానందమే నాసర్వస్వము. రాధవేఱును కృష్ణుడు వేఱును గాఁజాలరు వారికి భేదములేదు. రాధాకృష్ణుల నామైక్యమందే సారస్యమున్నది. అందేమాధుర్యమున్నది. అందే యమృతమున్నది. అందులకే నేనునిన్నింతగాఁ బ్రేమించుచున్నదానను. అజ్ఞులకు, మూఢులకుపామరులకుఁగళంకితముగఁగనంబడును గాని, నిశ్చయముగా నాప్రేమను నిష్కళంకము. పవిత్రము. శాశ్వతము రాధాకృష్ణ మహామంత్రము చతురక్షర రాజితము. రాధాకృష్ణులు అను సంచాకిగి తప్పక ఫలమిచ్చు. కృష్ణా! రాధాకృష్ణా! రాధాకృష్ణా! రమ్ము. రమ్ము. సుగంధతైలముతో నీవెంట్రుకలను జిక్కుదీసి కోమల కుసుమదామములఁ దురిమెదను. నీసేవచేయుటయే నాకుఁగర్తవ్యము. నీయాజ్ఞానిర్వహణమే నాప్రయోజనము. (అని తలదువ్వి మల్లెపువ్వులు దండబుగట్టిధరింపజేసి) కృష్ణా! ప్రాణనాథా! నీమొగమును దిన్నగ నిల్పుము. నీకు గస్తూరి బొట్టుదిద్దెదను. కదలకుము. (అని తిలకము బెట్టి. ఇదిగో! ఈఫలముల బుచ్చుకొమ్ము. ఈనవనీతము భక్షింపుము 'అని తినిపించి మూతిగడిగి మాటిమాటికి ముద్దు

పెట్టుకొనుచు) కృష్ణా! నీవిఁక నిద్రింపుము నీకొఱకు విరజాజు
లు దెచ్చితియవ్వియేర్పరచితిని

కృ—(తనలో) అహా! యేమి యీ ప్రియమౌ ధుర్యము? కొంచెమీమె
ను సంతోష పెట్టెదఁగాక (ప్రకా) అత్తా! అత్త అని రాధ
ప్రక్కఁబరుండి (తనలో) ఇక్కడ నిద్రించుచున్నట్లు నటించి
యీమె మనోభావంబును గన్పెట్టెద (కన్నులు మూయును)

రాధ—కృష్ణా నా పాదమస్తకము చక్కఁగా చిలికించి అహా! బాలుం
డయ్యు నీనగనన్మోహనాకారుఁడు తన యసమానలావణ్యంబు
న మన్మధునైన, గ్రిందు సేయఁజాలి యున్నవాఁడు. విచా
రించిన నీకుమారుఁడు జన్మించినది మొదలుకొని యదేమో
కాని నాచిత్తంబు మోహాయత్తంబై యున్నది. ఒకక్షణమై
న నేతద్వియోగంబున కోర్వఁజాల (కృష్ణునుద్దేశించి) శ్రీకృష్ణా
నా చిన్నికృష్ణా! నా ప్రాణనాథా! నా ప్రాణప్రియా! నిక్కముగ
వచించెద. ధరణీంద్రుఁడెఱిగి దండించిన దండించుఁగాక! అ
త్తమామ లెఱిఁగి యెడబాసిన బాపుదురుగాక బంధువులాదరిం
పకున్న నాదరింపకుందురుగాక! యితరులెఱింగి చులుకఁగాఁజూ
చినఁజూతురుగాక యింతయేల నా ప్రాణేశ్వరుఁ డెఱింగి ప్రా
ణంబులఁదీసినఁదీయుఁగాక! మనోవాక్కాయకర్మంబులచే ని
న్న విడువఁజాలను. విడనాడిబ్రతుకఁజాలను చిన్నికృష్ణా! ఎన్న
డు నిన్నుఁగూడి సౌఖ్యములననుభవింతునో యెన్నఁడు నీవు
పెద్దవాఁడవై నాయనురాగ వృక్షంబును బలవంతముగనొ
నరింతునో, యెన్నఁడు నా యౌవనప్రసూనము నీకర్పింపబడు
నో యెన్నఁడు నా విచారాంధకారము నీప్రేమసూర్యకిరణంబు
లచే నటాపంచలై పోవునో, నాకీజన్మమున నట్టిభాగ్యము
చేకూరునా! నా మనోరథము సిద్ధించునా! నా తపంబు పండు
నా! నానోములు నాకభీష్ట ప్రదంబులగునా! ప్రాణనాథా!
ప్రాణప్రియా! ప్రాణేశ్వరా! పరాకృతనని తలంపకుము. ఈ
గోపిక లెల్లరు నీ దాసీజనములే.

సీ. నీయధరామృత ♦ నిర్ఝరంబులు నేఁడు
నేరి వాతెరలపైఁ ♦ జిలుకకున్న
నీవిశాలాంచిత ♦ నిర్మలవక్షంబు
కుచకుట్మలంబుల ♦ గూర్పకున్న
నీరమ్యతరహస్త ♦ నీరజాతంబులు
చికురబంధంబులఁ ♦ జేర్పకున్న
నీకృపాలోకన ♦ నివహంబు మెల్లన
నెమ్మొగంబులమీఁద ♦ నిలుపకున్న
గీ॥ నీకవీనమాన ♦ నీయనల్లాపంబు
గర్ణరంధ్రదిశలఁ ♦ గప్పకున్న
నెట్లు బ్రదుకువార ♦ మెందు జేరెదువార
మధిప! వినఁగదగదె ♦ యాఁడుకుయిలు.

ఇప్పుడింటిలో మామలేదు! భర్త లేదు అత్త లేదు. ఇంకెవ్వరును లేరు. ఇట్టి సమయమున నీవేవయః పూర్ణుఁడ వైనచో నేనట్లుండనోగదా? నేనెంత యానంద మనుభవించు చుందునో గదా? ఎక్కడిమాట! అంత యదృష్టము నాకు లభించునా?

కృ—(కన్నులు నులుముకొనుచు లేచి) అత్తా! ఏమేమో యనుకొనుచున్నావు.

రా—ఏమనుకొనిన నేమి లాభము.

కృ—లాభము లేకేమి కొంచెము చెప్పుమా?

రా—ఏమియు లేదు

కృ—సరే, నీవు చెప్పకున్న మానెగాని, నేనొకమాట చెప్పెద విని యెదవా?

రా—నాకు నీదాస్యముకన్న వివేకమేమున్నది? చెప్పుమన్నట్లేవి. మను

కృ—నీవు పోయి కవాటమును బంధించి రమ్ము.

రా—(నవ్వుచు) కృష్ణా! ఎందులకు?

కృ—అదిగో! నీవు ప్రశ్న వేయుచున్నావు. నీవు మొదటికే చెప్పకపో వచ్చునుగాని నేను చెప్పినను వినఁగూడదా?

రా—(నవ్వుచు) చాలులే! నీవు వాక్పటిమచే జిక్కవాడవే గాని నీ మాటలు—

కృ—అహో, నీవిచారమంత యేమైనది, నీవేల నవ్వుచున్నావు నేనేదో నీకు మంచి చేయవలెనని నీవు చిన్నవాఁడవని తిరస్కరించుచున్నావా? నేను చిన్నవాఁడనా? నీవేయంత పెద్ద దానవు గాఁబోలు.

రా—(కృష్ణుని ముద్దుగొని) నీ టక్కరిమాటల కేమి, పోనీ! నీవు చెప్పినట్లుగనే తలుపు వేసి వచ్చెదనులే! (అట్లు చేసి) ఇంకఁ జెప్పుము.

కృ—చెప్పుట కేమున్నది? అది నీ యిష్టములో నున్నది.

రా—అదిగో! మరల నీమాయమాటలు ప్రారంభించినావు. నీవు చెప్పదలఁచినదేమో చెప్పుము.

కృ—సరే! చిన్నవాఁడను గాని, నేను పెద్దయగుట మంచిదా, ఇట్లే చిన్నగా నుండుట మంచిదా?

రా—కృష్ణా! ఈపసిపలుకు లెందులకు! నీవిప్పుడు పెద్దవాఁడవగుదువో యని గంపెడాస చెంది యున్నదాన, నయిన నేండ్లు రాకుండ నిప్పుడెట్లు పెద్దవాఁడ వగుదువు?

కృ—అట్లు త్రోవకేమి, చిన్నప్పుడు మాగురువుగారు నాకు రెండు మంత్రములను జెప్పెను.

రా—(నవ్వి) సరిగా! నీవు మంత్రిగాఁడవా!

కృ—మంత్రిగాఁడనో, తంత్రిగాఁడనో, యిప్పుడే చూచెదవులే!

రా—ఆ మంత్రముల పేరేమి?

కృ—వానిపేరుతో నీకేమిపని? దాని మహిమ చెప్పెదవినుము. వానిని పఠించి చిన్నగాఁ గావలెనన్న చిన్నగా నగుదును. పెద్ద గావలెనన్నఁ బెద్దగా నగుదును. అవి నాకు వచ్చును.

రా—(తొందరగ) అట్లయిన నిప్పుడే పెద్దవాఁడవు గమ్ము.

కృ—ఇదిగో పెద్దవాఁడనయ్యెదను. మంత్రము పఠింతునా? ఇంటిలో నెవ్వరును లేరుగదా?

రా—ఎవ్వరు లేరు

కృ—(కన్నులుమూసికొని) ఓకృష్ణుఁడా! రాధ జెప్పినఁ గావునఁ బెద్దవాఁడవు గమ్ము.

రా—(నవ్వుచు) ఇదేమిమంత్రము, ఇదేమిజపము ?

కృ—(కన్నులు దెఱచి) అత్తా! ఏను పెద్దవాఁడ నైతినా?

రా—(పకపక నవ్వుచు) ఆ! యథాప్రకారమునకు లోపములేదు (అని యెత్తి ముద్దుపెట్టుకొనును.)

కృ—ఏమిటా? అంతేనా? ఈసారిచూడుము. మంత్రమును బాగుగా పఠించెదను. (అని కన్నులు మూసికొని పెద్దవాఁడను గావలెనని పదిసారులనును, రాధ యూరకనవ్వుచు ముద్దుపెట్టుకొను చుండును. కృష్ణుఁడు పెద్దవాఁడగును.)

రా—(బెదరి వెనుకకు తగ్గి యాశ్చర్యముతో) ఆహా ఇదేమి వింత? ఈమనోహరుఁడు సామాన్యుఁడుగాఁడు. ఆదిదేవుఁడు. ఇమ్మహాత్ముని యవతారము వలన మేమందఱము పవిత్రులమైతిమి. మాపాపంబులు పటాపంచలై పోయినవి. మాకన్న ధన్యులు లేరు. మాకన్న నదృష్టవంతులు లేరు. ఆహా ఇట్టివింత యెందైనఁ గలదా! ఆదినారాయణుఁడు తానొక చిన్ని శిశువు గావలసి వచ్చెనుగదా? ఆహా! కాలమహిమ

సీ. ఏబాములెఱుఁగక ♦ తేఁపారుమేటికిఁ
బసులకాపరియింటఁ ♦ బాముగలిగె
ఏకర్మములులేక ♦ యొనరునెక్కటికి నీ
జాతకర్మంబులు ♦ సంభవించె
ఏతల్లి చనుబాలు ♦ కెఱుఁగనివాఁడ య
శోదచన్నులపాలు ♦ చొరవనెఱిఁగె
ఏహానివృద్ధులు ♦ నెఱుగని బ్రహ్మంబు
పొదిగిటిలోవృద్ధి ♦ బొందఁజొచ్చె

గీ॥ ఏతపములనైన ♦ నెలమిబండనిపంట
వల్లవీజనముల ♦ వాడబండె
ఏచదువులనైన ♦ నిట్టిట్టిదనరాని
యర్థమువయవముల ♦ నందమొందె.

ఆదినారాయణా! అవ్యయానందసామ్రాజ్యసింహాసనాధీశ్వరా శ్రీకృష్ణా!

సీ॥ ఏనీగుణములు క ♦ ర్ణేంద్రియంబులసోఁక
దేహతాపంబులు ♦ దీరిపోవు
ఏనీశుభాకార ♦ మీక్షింపఁగన్నుల
కఖిలార్థలాభంబు ♦ గలుగుచుండు
ఏనీచరణసేవ ♦ యేప్రొద్దుజేసిన
భువనోన్నతత్వంబు ♦ బొందగల్గు
ఏనీ లసన్నామ ♦ మేప్రొద్దుభక్తితోఁ
దడవిన బంధనం ♦ తతులువాయు

గీ- నట్టి నీయందు నాచిత్త ♦ మనవరతము
నచ్చియున్నది నీయాన ♦ నానలేను
కరుణజూడుము కంసారి ఖలవిదారి
శ్రీయుతాకార మానినీ ♦ చిత్తచోర.

శా. నీవద్యావళులాలకించు చెవులు ♦ నీనామవాక్యంబులున్
నీపేరంబసినీయుహస్తయుగముల్ ♦ నీమూర్తిపైఁజూపులున్
నీపాదంబుల పొంతమ్రొక్కుశిరముల్ ♦ నీసేవపైఁజిత్తముల్
నీపై బుద్ధులుమాకు నిమ్ముకరుణన్ ♦ నీరేజపత్రేక్షణా!

కృ—(తనలో) ఈతన్వికి మోహముదీరి భక్తిరస ముద్భవించినది. ఇంక నీమెను మోహవశురాలిగా నొనర్చెద. (ప్రకా) అత్తా! ఇదిగో! నామంత్రము సఫలమైనది.

రా—(నవ్వి) కృష్ణా! అయిన నన్నిప్పు డేమిచేయుమందువు.

కృ—నీవేమి చేయవలయునో నేఁజెప్పవలయునా? నన్నిందులకు

పెద్దవాఁడవు గమ్మనికోరితివో అది కొంచెము జ్ఞాపకముజేసి
కొనుము.

రా—నీవు మాయకాఁడవు నీమాటలు మాయమాటలు నీతో నెవ్వ
రుమాటలాడఁగలరు.

కృ—పోనీలే, నేనే చెప్పెదను ఈశయ్యపైఁ గూర్చుండుము.

రా—(నవ్వుచుఁగూర్చుండి) ఇఁక నేమి చేయవలయును?

కృ—నీనేత్రాంచలమువలె రసంబును వెదజల్లుచు, నీనడుమువలె
పిడికిటం బట్టదగి, నీకుచకుంభములవలె నఖంబులం గ్రుచ్చ
బడి, నీచిత్తంబువలె నమందరాగంబునుబుట్టించుచు, నీగాత్రం
బువలె గామప్రదంబై నీయధరంబువలె రుచికరమ్మై, యేది
యుండునో దానిఁ దెమ్మా.

రాధ—(నివ్వుచు) ఓహో! తాంబూలమునకై యెంతకథ గల్పించి
తివి. అట్లై తెచ్చి యిచ్చెదను (తెచ్చియిచ్చును.)

(తెరలో తలుపుగుద్ది) తలుపు తలుపు.

రాధ—(భయముతో) అయ్యో! ఇంకేమిసేయుదు? ఈసంతోషసా
గరంబున మునింగి నానాథునకు భోజనపదార్థములను దీసి
కొని పోనైతిని. క్షుధాతురుండై మహాక్రోధంబునవచ్చియు
న్నాఁడు. ఇంకేది తెరువు? ఈకృష్ణుఁడే శరణ్యము (కృష్ణునితో)
కృష్ణా! నానాథుఁడు వచ్చి పిలుచుచున్నాఁడు

కృ—అయిన నన్నేమి చేయుమందువు? నాకును భయమగుచునే
యున్నది.

రాధ—ఇంకెట్లు?

కృ—ఇంకెట్లు?

రాధ—అతఁడు వచ్చిన నూరకుండునా?

కృ—అతఁడు వచ్చిన నూరకుండునా?

రాధ—ఈకష్టమంతయు నీవలననే వచ్చినది.

కృ—ఈకష్టమంతయు నీవలననే వచ్చినది

రాధ—ఎట్లు?

కృ—ఎట్లు?

రాధ—నీవు పెద్దవాఁడ వగుటచేతనే గదా యింతవచ్చినది? నీవుచిన్న వాఁడవుగనే యుండినచో నానాథుఁడువచ్చి కొంచెముకోపించి యనుమానములేక వెడలిపోవును. ఇప్పుడట్లు వెడలి పోవునా?

కృ—నీవు నన్నూరకొనసియుక నీవే యింత చేసితివి. నీనాథుఁడులోనికివచ్చిన నన్నూరకవిడచునా? ఇదిమాయమ్మకు తెలియునో యేమో! నన్నేల మీయింటికిరమ్మంటివి? (అని గడ గడ వడకును.)

(తెరలో మరల తలుపుగుద్ది)

ఏమే, యింక నెంతసేపని యిట్లుందును. తలుపుదీయుదువా, లేదా?

రాధ—(భయముతో) కృష్ణా! చిన్నమంత్రము పెద్దమంత్రము నీకు వచ్చునుగదా? నామనవి నాలకించి నాయందు దయయుంచి యెప్పటియట్ల చిన్నవాఁడవగుము. లేకున్న నానాథుఁడు నన్నును విన్నును నూరక విడువఁడు.

కృ—(వెలవెలబోయి) అయ్యో! అత్తా! భయముచేతనే నామంత్రము మొదటికే మఱచితిని.

రాధ—మఱచిన నెట్లు? ఎట్లయినను జ్ఞప్తికిఁ దెచ్చికొనుము.

కృ—అత్తా! ఇప్పుడది జ్ఞాపకమురాదు. నేనేమి సేయుదును? (తనలో) కాళ్ళు కాలుచున్నవి. కడుపులో నాకలియగుచున్నది. తలుపికను తీయుటలేదు. ఏమిమాటాడవు?

రాధ—అయ్యో! ఎట్లయిన జ్ఞప్తికి దెచ్చుకొనుము ఊరకొనఁడు తలుపు విరగగొట్టియైన లోనికివచ్చును. వచ్చిన తరువాత—(ఏడ్చును)

కృ—అత్తా! నేనేమి చేయుదును? నాకుమాత్రము భయములేదా

నీ వెన్నియైనను ననుము. నాకయిప్పుడు జ్ఞాపకమునకు రాదు కా
ని నేనొక యాలోచన జెప్పెద వినియెదవా?

రాధ—సరే! ఏదో చెప్పుము.

కృ—నాథుఁ డెట్లయిన రాకమానఁడు. వచ్చి యూరకపోవువాఁడు
కాఁడు కావున మనమిద్దఱము కవాటము దెఱువక శాలువ
ను గట్టిగా బిగించి కప్పుకొని పరుందము, మనయదృష్టంబున
నొకవేళ మనలను జూడకుండఁ బోవునేమో.

(అని నిండ ముసుగు వెట్టుకొని పరుందురు.)

గొల్ల—(తలుపు విరుగగొట్టి లోపల బ్రవేశించి నలుదిక్కులు వెదకి
రాధను కానక) ప్రతిదినము భోజన పదార్థములనుదీసికొని
వచ్చుచు నేఁడు తీసుకొని రాకపోవుట మేమికారణము? తాను
దిని పండుకొనినఁ జాలునని కొనియెను గాఁబోలు (వెదకి) ఎం
దును లేదే! ఒకవేళ పరుండియున్న దేమో? (నడచును)

రాధ—(ముసుగులోనుండి) కృష్ణా! కొంపమునిగినది. ఇటు వచ్చుచు
న్నాఁడు. అబ్బా! ఇప్పుడే నా పరియాచకము! ముందు సంగతి
విచారింపు.

కృ—నీకేమియు భయము లేదు నీవు గట్టిగ శాలువను బిగఁబట్టుము.
నేనుపాయము నాలోచించెదనులే (యిట్లనుకొనుచుందురు)

గొల్ల—(పోయి చూచి) ఆహా! ఈపాపచరిత - ఈకల్మషవర్తన, నేను
లేకుండఁ జూచి, కక్షినింపుకొని పరపురుషునితోఁ గూడి
మంతనము గావించి నిద్రించుచున్నది. ఇంక దీనిని సహింప
రాదు (అని గొడ్డలినెత్తి) అయినను దొందర పడనేల? లేపి
యే చంపెదఁగాక; (అని ముసుగుతీయగా కృష్ణుఁడు రాధ
చెల్లెలగు కమలయై యుండును.)

రాధ.—లేచి నాథా! వచ్చితిరా? మీకొఱకు భోజన పదార్థములను
దీసికొని రావలయునని యింకను వేళగాకుండుటచేతఁ గొంచె
ము పరుండి పోవుదమని నిద్రించితిని. ఇంతవఱకుఁ దెల్విరాలే
దు. అయ్యో! మీకెంత యాకలియయ్యెనో? మీకెంత

యాయాస పడితిరో? ఛీ! నా బ్రతుకేల? మీగంధ్రమనోద్ధరి సన్నిధ్యము చంపుము

గొల్ల—(తనలో) ఆహా! నేనలుదిన దంతెయుసధన్యము. ఈసన్ని పాపతిశ్రత దీని మాటలు సత్యములని దూసనుగా జాలక కాని మొదల భోజన పదార్థములను బ్రతిదినము దెచ్చి నీనాడేల తేకుండును? ఈనా ప్రాణనాయిక మనస్సు నొప్పి పంగూడదు. (ప్రకా) నాకేదియు తొందరలేదు. మీరెప్పుడు వచ్చినది? ఏమి విశేషములు?

రాధా—అదియంతయు దర్వాత జెప్పెదను మొదట భోజనము లెండు.

కృ—అత్తా! నేనును భోంచెదను.

గొల్ల—ఏమేమి? చెల్లె అత్తా యనుచున్నది.

రాధ—ఓహో! ఈపరిహాసమున కేమిలెండు దాని ప్రారబ్ధము. కములో నెందరు సత్తివాండ్రు లేరు? కమలాపొమ్ముమటి కృష్ణుడు కలసికొందుమంటే (కృష్ణుడు పోవ జూచి) నాధ కమల చాలమంచిది; దానియుక్తి యిం కొకరికిరాదు; సరి బదిమాటలైన మాటలాడలేదు; అదిఅత్తాయని పిలువవచ్చ కత్తాయని వినబడి యుండవచ్చును; లేకున్న సత్తికన ట్లు వల్కి యుండును; మీరు వచ్చులచే సంకనుండరాద విడలి పోయినది

గొల్ల—నాకుం దెలియదా? అదిచాలమంచిది! నన్ను జూచిన నెక దునట్లే తొలగిపోవుచుండును. నాకాకలి యగుచున్న ఇంక భోజనము బెట్టుదువుగానిరమ్ము;

(అని యిద్దరు నిష్క్రమింతురు

రంగము:—యశోద గృహము.

(గోపికలతో యశోద ప్రవేశించును)

యశో—మీకింత కష్టమేమివచ్చినది?

1గో—మే మేమని చెప్పుదుము? చెప్పిన మీకుఁ గోపము వచ్చునేమో!

యశో—కోపమేమి చెప్పుడు!

1గో—మీకొడుకు చేయు దుడుకుపనులకు మేము తాళలేకున్నాము.

క. పడఁతి! నీబిడ్డఁడు మా
కడవలలోనున్న మంచి • గాగినపాలా
పడుచులకుఁబోసి చిక్కిన
కడవలఁబోనడచె నాజ్ఞ; గలదో లేదో.

ఇంతియేగాక పిల్లలకుఁ బాలు లేవని బాలింత లెంత వారించిన నూర కొనక నీకొమారుఁ డావులకడకు దూడలవిడిచెను మేము మొదటికే పేద వాఁడ్రము అపాలమ్ముకొన్నగాని మాపొట్టగడువదు. ఇంక మే మేమి చేయుదుమమ్మా?

2గో—అమ్మా! యశోదాదేవి! నిన్న మొన్న బుట్టెనో లేదో కాని యప్పుడే దొంగతనమున నారితేరెనమ్మా! మొన్నటిదినమున మాయింటికివచ్చి యుట్టిమీఁదనున్న మీఁగడ, పాలు, అందకుండుటచే లోళ్ళ పీటలు ప్రోగుజేసి వానిపై కెక్కియక్కడికి నందకుండుటచేఁ గుండకు రంధ్రముచేసి తానుత్రాగి నంతత్రాగి తక్కినది పారబోసి మేమింటఁ బ్రవేశింపగానే పారిపోయెను. ఇదిగో! చూడుము (పగిలిన కుండను జూపి) ఇంతియేగాక నిన్నటి దినము మరలవచ్చి.

క. వెన్నదినఁగ బోడగని మా
చిన్నది యడ్డంబువచ్చి • పిరిదికి దివియన్
జన్నొడిసి పట్టుచీరెను
జిన్న కుమారుండౌయితఁడు • శీతాంశుముఖీ.

క. చేబంతి తప్పి పడెనని
ప్రాబల్యముతోడవచ్చి • భవనము వెనుకన్
మాబిడ్డదలకమాడఁగ
నీబిడ్డఁడు వలువదెచ్చె • నెలతుక! తగునే?

3 గో — అమ్మా! ఇట్టివి చెప్పఁదలఁచుకొన్నచో నేలకు నేను చెప్పవ
చ్చును. వానికేమిగాని. యిది పెద్దవింత; వినుము

క. కొడుకులు లేరని యొకసతి
గడు వగవగ దన్ను మగఁడు • గాఁగైకొనిన౯
గొడుకులు గలిగెదరని పైఁ
బడినాఁడిది వినుము శిశువు • పనులే తల్లీ.

4 గో — అమ్మా! అన్నియును సరేగాని, నీకేమహదైశ్వర్యమున్నదో
నందఱికన్న నింక నాలుగుమారు లెక్కువతినుము. ఇంక
నాలుగు మంచిసొమ్ములు మంచి వస్త్రములు ధరింపుము.
అంతియేగాని నీకొడుకు నిల్లుమూపై వెకిలి యుల్లి చేయిం
పవచ్చునా? ఇట్టి నెక్కు మాటలతోఁ బనిలేదు మాయ
నోసమ్ప్రదాయము వినుము.

క. ఓయమ్మ! నీకుమారుఁడు
మాయిల్లు జొచ్చి పెరుగు పాలు • మనసారఁదమ్మా
పోయెద మ్రుక్కడికానుఁ
మాయమ్మలమ్మర భుజింప • మంజులవాణీ.

యశో — మీరెప్పుడును నాకుమారునిపై నేనేరములు చెప్పుచు
నేయుందురు. ఇన్ని నాళ్ళకు లేక లేక పెద్దోకఁడు పుట్టి
నాడు. వాఁడును జాలమంచివాఁడు వాఁడిట్టిపనులను
జేయునా?

(4) అనుబాధము.

క. నన్ను విడచి చనఁ దిట్టటు
లెన్నడు బొరుగిండ్లతోవ • లెఱుఁగను నేఁడుం
గన్నులు దెఱవని మాయీ
చిన్నికుమారకుని రవ్వ • సేయం దగునే.

1 గో — కోపముతోఁ, ఎన్నఁడును నిన్ను విడచి యిట్టటు గాఁడుగా?
యెన్నఁడును బొరుగిండ్ల త్రోవనే బోవఁడుగా? అవునమ్మా

యెవ్వరిపిల్లడు వారికేముద్దు, కన్నులుస్సైతము దెరవఁడేమి? చిన్నవాడు, పాపము. మేము లేకుండఁజూచి యొంటరిగావచ్చి వెన్న దినుచుండగాఁబట్టుకొని యిప్పుడే కట్టివేసి వచ్చితిని. మామాటలే యసత్యములో, మీపిల్లవాని మాటలే యసత్యములో, యొక్కసారి మాయింటికివచ్చి చూతువుగాని రా.

యశో—రానక్కరలేదు. చూడనక్కరలేదు. ఈమాటలవలననే సత్యము తెలిసినది. భోజనము బెట్టి మీరు వచ్చితిరని యిప్పుడేగదా వచ్చితిని. ఇంతలో నిన్నికన్నవములా?

గో—నీ వాడు మాటలన్నియు విచిత్రములుగా నున్నవి. సరే! మావికల్పకలైన నగును గాని యేడీ మీ యింట నున్నాఁడేమో పిలువుము.

యశో—అయిన నేనే కల్పించితిననియా, నీయభిప్రాయము?

1 గో—ఎవరుకల్పించిన నిపుడేమిలే; వాఁడు బిలువరాదా

యశో—కృష్ణా. నీవొక్కమారిటురా.

కృష్ణు—(యశోదవీపుపై జేయివైచి తనసంగతి జెప్పిన ముక్కోయనుము సంజ్ఞజేయును.)

1 గో—అమ్మా చూచితివా? తనసంగతి చెప్పినదో—

కృష్ణు—(యశోదయొక్కయు, గోపికయొక్కయు నడుమనున్నది గోపికనోరుమూసి) అమ్మా! నన్నిందులకుఁ బిలిచితివి.

1 గో—(బలవంతముగఁ జేయిదీసికొని) అమ్మా! నానోరుమూయుచున్నాఁడు. చూచితివటమ్మా! నీకన్నులయెదుటనే జరుగుచున్నను నమ్మవున్నావిదియేమమ్మా?

యశో—ఏమో యిదియంతయుం జిత్రముగానున్నది. ఇంక మీయింటికిఁ బనుఁడు. ఈనాఁడు మొదలుకొని యింక మీయిండ్లకు రాకుండఁజేసెదను లెండు.

గోపికలందరు—అమ్మా! ఇంక మేము భరింపఁజాలము. ఇంకనైన

మాయింట్లకు రాకుండ జేసిన శాస్తి చేయుదును. (నిష్క్రమింతురు)

కృ—అమ్మా! నేను లోపలికిపోయి అన్నియు వీరిచేఁ బద్ధాలు జెప్పించుకుంటాను, నేనిచ్చటికి పోనమ్మా! నామీఁద అంతా లేని పోని అబద్ధాలు చెప్పుతారు వారి మాటలు నమ్మకు.

యశో—నేనే పోదువుగాని యిటుక రమ్మని దిద్దిపోమ్మా (ముద్దుపెట్టుకొని వంపి) వీరెప్పుడును యిల్లు వదలియే యుండరు. వారు గిడ్డకెప్పుడును పోయినట్లే యున్నట్లను. ఈగోపికలందఱును, మాయింట వెన్నదినెనని యొకతెయు, మాయింటమీగడందినెనని యొకతెయు, మాయింట పెరుగు ద్రాగెనని యొకతెయు, మాకోడలిని చేయరాని పనులు జేసెనని యొకతెయు, యిట్లే ప్రతిదినమును వచ్చి చెప్పుకొని దుఃఖించుచుండిరి. వీరి కసత్యమాడునంత యవసరమేమి వచ్చినది? వీరి మాటలను నమ్మి దండించుచున్న ప్రత్యక్షముగాఁ జూడక యెట్లు దండించుట తప్పు చేసినను మాదిన్ని కృష్ణయ్యను దండింపనాకఁ జేతులాడునా? ఇంతయునుంగాక యిన్ని పూతనం బరిమార్చుటయు, శకటాసురుని ఖండించుటయు, తృణావర్తుని నిర్మూలించుటయుఁ, జూడఁగా మహాపురుషుఁడైనట్లు తోఁచుచున్నది. ఏకారణముచేతనో గాని నాముద్దుకృష్ణునిపై నాకొకసారి పుత్రప్రేమయు నొకసారి దైవభక్తియుఁ గల్గుచున్నవి. (ముందుజూచి విస్మయముతో) ఇదిరేమి యీగోపాలబాలురు మాకృష్ణునట్లు లాగుకొనివచ్చుచున్నారు? ఏమితగవులు పెట్టుకొనిరో! (గోపబాలకులు కృష్ణుని లాగుకొనుచుఁ బ్రవేశింతురు.)

గోపబాలకులు—రా. రా. ఇవ్వాళ్ళనిమ్మారకవిడిచి పెడతామనుకున్నావేమిటి

కృ—ఊఁ. ఊఁ. ఊఁ. నేమరాను (తేలగిలబడును

గోపబా—రావూ? రావూ? రాకన్న మీాయమ్మరు బిల్చుకొని రామూ?

కృ—ఊఁ ఊఁ. నాసంగతి మీాకెందుకు మిమ్ముల నేమన్న అన్నా నా? గోవిందా! నేనక్కడ ఆడుకోవటంలే? నిన్నేమైన అన్నానా? ఉద్ధవా! నీవు చెప్పుము నీవు చూచుచున్నావా. లేదా? నిన్నుగానియింకెవరైన్నగాని యేమయినా అన్నానా?

గోపబా—(లాగుకొనిపోయి) అమ్మా! యశోదమ్మా! చూశావా! మీాకృష్ణుఁడున్నూ మేమున్నూ ఆడుకోఁటున్నప్పుడు మీాయబ్బాయి వద్దువద్దు అని యెంతన్నా వినకుండా మన్ను తిన్నాడో! నేలపై నెంత ప్రేమయున్నదమ్మా?

యశో—(కోపముతో) ఏమికృష్ణా! ఎందుకు మన్నుదిన్నాడవురా? పైగవాండ్రు చెప్పినను వినకపోయితివా? నరే లే! నీసంగతి మొదటినుండి యేమియు బాగుగలేదు. ఎప్పుడును ఏవో యింటిమీాఁదికిఁ దెచ్చుచుందువు, మన యింటిలోఁ దినుటకు వెన్న లేకపోయెనా, మీాగడ లేకపోయెనా? మన్నుదిను నంత గ్రహచార మేమివచ్చినది;

క. మన్నేటికి భక్షించెదు
మన్నియమము లేల నీవు ♦ మన్నింపవు మీా
యన్నయు సఖులును జెప్పెద
రన్నా మన్నేల? మరిప ♦ దార్థము లేదే?

కృష్ణ—అబ్బా! అబ్బా! వారిమాటలే నమ్మెదవేమమ్మా! వారి వన్నియు నబద్ధాలు. నేనెందుకు మన్నుదినెదను? నాకేఁ వెఱ్ఱియా? వారిమాటలు మొదటనే నమ్మవద్దు వెన్న దినుచుండ నడిగినఁ బెట్టనేదని నామీాద కొండెములు చెప్పుచున్నారు.

యశో—చాలులే, యింక నూరకొనుము. మొదటినుండియునీవిట్లే చేయుచుంటివి. నీకు సత్యాసత్యములు లేవు. నీవొకరికిలో

బడియుండువాఁడవుగావు. నీకొఱకిఁకఁ బనిలేక ప్రేలుచున్నది. నీవు కొంటెవయ్యును వీరందరికన్న మాటలు చాలనేర్చితివి. నీవెప్పుడును ననత్య మాడువాఁడవు కావు.

(15 అనుబంధము)

కృష్ణ—అమ్మా! అయిన వారిమాటలే నమ్మెదవు కాని నా మాటలు నమ్మవా?

శా. అమ్మా! మన్నుదినంగ నేశిశువునో ♦ నాకొంటినో వెఱ్ఱినో?
నమ్మంజూడకు వీరిమాటలు మది ♦ న్నన్నీవు గొట్టంగ వీ
రీమార్గంబు ఘటించి చెప్పెదరు గా ♦ దేని న్మదీయాస్యరం
ధ్రగ్మాఘ్రాణము జేసి నా వచనముల్ ♦ దప్పైన దండింపవే.

యశో—ఏదీ నోఱువుము (కృష్ణుఁడు నోరు తెఱచును విశ్వరూపము గనఁబడును) (ఆశ్చర్యముతో) ఆహా! యిదేమి? చిత్రముగా నున్నదే! బ్రహ్మేంద్రాది దేవతలకును నారదాది మహాయోగీంద్రులకును దుర్లభంబైన శ్రీమన్నారాయణుని విశ్వరూపంబును గన్నులార గాంచు భాగ్యంబు లభించినది, ఇది ప్రపంచమేనా? ఇది స్వప్నమేనా? ఇది మా గృహమేనా? నేను యశోదాదేవినేనా? ఏమో? యిదియంతయు నత్యద్భుతముగా నున్నది. నాకుఁజిత్తవిభ్రాంతి గల్గినదేమో!

మ. కలయో? వైష్ణవమాయయో? యితరసం ♦ కల్పార్థమో సత్యమో
తలపన్నేరక యున్నదానను? యశో ♦ దాదేవిగానో? పర
స్థలమో? బాలకుఁడెంత? యీతనిముఖ ♦ స్థంబై యజాండంబు ప్ర
జ్వలమై యుండుటకేమి హేతువొ? మహా ♦ శ్చర్యంబు చింతింపఁగన్

(అని శ్రీకృష్ణునకు సాష్టాంగనమస్కారంబు జేసి) స్వామీ! చరాచర మూలకారణా! నారాయణా! నీమహిమ నెవ్వరెఱుంగఁగలరు? నీమాయను బ్రహ్మేంద్రాదులు దెలియలేనప్పు డింక నేనెం

సీ. జగదీశ! యోగీశ! ♦ సర్వభూతాధార!
నకలసంపూర్ణ! యీ ♦ శ్వర! మహాత్మ!
కాష్ఠగతజ్యోతి ♦ కైవడినిఖిలభూ
తములందునొకఁడవై ♦ తనరుదీవు
సద్బోధుఁడవు కుహా ♦ శయుఁడవుసాక్షివి
నీయంతవాఁడవై ♦ నీవు మాయఁ
గూడికల్పింతువు ♦ గుణములవానిచేఁ
బుట్టించిరక్షించి ♦ పొలియఁజేయు
గీ. దీప్రపంచమెల్ల ♦ నిట్టినీవిప్పుడు
రాజమూర్తులయిన ♦ రాక్షసులను
సంహరించి భూమి ♦ చక్రంబు రక్షింప
నవతరించినాఁడ ♦ వయ్య కృష్ణ!

కృ—(తనలో) ఓహో! ఈయమ యనన్యభక్తిజ్ఞాన సంపన్నురాలైనది! ఇఁక మాయగప్పకున్న వీలులేదు. (ప్రకా) అమ్మా! చూచితివా! నానోటిలోమన్నుగలదేమొ చూచితివా! ఇప్పటికైన వీరిమాట లబద్ధములని నమ్మెదవా?

యశో—అవును. నాయనా! నీమాటయే సత్యము. బాలకులారా! మీరుపొండు. (బాలకులు నిష్క్ర—) కృష్ణా! నేను పెరుగు ద్రచ్చుచుండెదను. నీవల్లరి సేయక యిటనే యుండి యాడుకొనుచుండుము. అని (చల్లజేయుచుండును.)

కృ—(తనలో) నాకొఱకై కాచుకొనినన్ను నిరతమున్మరించుచున్న నాభక్తులగునలకూబరమణిగ్రీవులను శాపవిముక్తులగావింప వలయును. దీని కేమియుక్తిబన్నుదు. అవుగాక! ఇప్పుడునా దొంగతనము బయలుజేసెదను. (యశోదచుట్టుదిరుగును అమ్మా! నాకకొంచెము వెన్న బెట్టుము. నాకాకలి యగుచున్నది. (యశోద వెన్నబెట్టి గక్కపట్టి యవ్వలగూర్చుండబెట్టి నాయనా! ఆడుకొమ్ము, (అని చెప్పగా తిరిగివచ్చి) వెన్నద్రచ్చుచున్న యశోదపైబడి వెన్నబెట్టుమని యడుగు

ను. (త్రిప్పి యశోదకొంచెము పెట్టును. మరల నడుగును తిరిగి పెట్టి మద్దిడుకొనును తిని యశోదచూచుచున్నపుడు చల్లలో జేయిబెట్టి కలికి నాకును యశోద కోపింపనేడ్చుచు ఊఁ ఊఁ అని గారాబముజేయుచు ఆమెపైఁబడి పిరికుఁబూయును.)

యశో—(కోపముతో) ఏమి గాయిడి? చేతిమున్నంతయుఁగలిపి చేసిన చల్లంతయు నాశనము చేసితివి ఇంతపాపిష్టిదెక్కడది, యేవనియుగానీయవు.

కృ—(కవ్వముపట్టుకొని యేడ్చుచు) అమ్మా! నాకాఁకలి యగుచున్నది. కొంచెము పాలిచ్చినఁగాని నిన్ను విడువను.

యశో—ఇచ్చెదనుగాని యీపీటపైఁ గూర్చుండుము. పాలు పొంగిపోవుచున్నవి. దింపి పాలిచ్చెదను. (అనిపీటపైఁగూర్చుండబెట్టి పాలుఁ దింపఁబోవును)

కృ—(మూల్గుచు) ఆఁ ఆఁ ఆఁ ఆఁ నాకాకలియగుచున్నను అటచెము పాలిచ్చిపోక పాలుదింపఁబోయెదవా? ఆఁ ఆఁ (చెల్లకవ్వము లోఁ గుండఁ బగులఁగొట్టి వెన్నదిని పారిపోవుదు.)
దును.

యశో—(పాలుదింపి వచ్చి కుండను జూచి) వీఁడీవాఁడు? బోయెనా?) కృష్ణా! కృష్ణా! ఎందుబోయెదవు? (పట్టఁ బోవును.)

కృ—(తప్పించుకొని) అమ్మా! నేనేమియు నెఱుఁగను

యశో—నిన్నేమియుననను పాలిచ్చెదరమ్మా.

కృ—(చేయినూపుచు) నాకిప్పుడు వలదు. వలదు (అని యిట్టి నిటు దిరుగుచుఁ బట్టుబడక యుండును.)

యశో—వీఁడు చేయుపనులకుఁ గోపింతునా, వీఁడుపల్కు లకు నంతసింతునా?

సీ. బాలుఁడీతండని ♦ భావింతునందునా
యేపెద్దలును నేర ♦ రీక్రమంబు

వెరపెఱుంగుటకున్నె ♦ వెరపింతునందునా?
కలిగిన్నోళ్ళ్కఁసు ♦ గానిలేదు
వెరవుతో నాబుద్ధి ♦ విన్పింతునందునా
తెనుదానయైబుద్ధి ♦ దప్పకుండు
ఒడెఱుంగక యింట ♦ నుంచెడినందునా?
జొచ్చిచూడని దొక్క ♦ చోటులేదు.

గీ. తన్నునెవ్వరైన ♦ దలపూయఁబోవ
యోజలేదు భీతి ♦ యొకటి యెఱుఁగఁ
డెలమి నూరకుండఁ ♦ డెక్కసక్కె ములాడుఁ
బట్టి శాస్తి సేయు ♦ భంగియెట్లు?

(అటునిటు పరుగెత్తి యెట్లో కృష్ణుని బట్టుకొనినవ్వుచు) ఓహోహో

క. వీరెవ్వరు శ్రీకృష్ణులు
కృ. గారా యెన్నడును వెన్న ♦ గానరఁటగదా?
చోరత్వం బించుకయును,
నేరరఁట ధరిత్రి నిట్టి ♦ వియతులుగలరే.

యశో — ఇంకెక్కడి కేగెదవు? పాలిచ్చెదననిన కొలఁది వినక కుండ
లేసి నన్నింత సేపటినుండియుఁ ద్రిప్పలు పెట్టెదవా? అబ్బ
పుట్టినప్పటి నుండియు నీచేష్ట లిట్టే యున్నవి.

తోయంబు లివియని ♦ తొలుగక చొచ్చెదు
తలఁచెదుగట్టెనఁ ♦ దరల నెత్తి,
కృ— మంటితో నాటలు ♦ మానవు కోరాడె
దున్నతస్తంభము ♦ లూపబోయె
దన్యులసల్పంబు ♦ లమగంగఁ వారెదు
రాచపేటలచాల ♦ రవ్వ దెచ్చె
దలయవునీళ్ళకు ♦ నడ్డంబుగట్టెదు
మునలిపై హారివృత్తి ♦ మొనయఁజూచె

గీ. దంబరంబు మొలకు ♦ నరుగవు గిరిధర
వింక కల్యాణినము ♦ లేలఫుత్రి!
నిన్ను వంద వార్త ♦ [illegible]
విట్టు క్రిందుమీఁదు ♦ తెరఁగకునికి.

నా చేగాక యీ కొరకకు నిన్నుగట్టు గానవశమా! ఇప్పుడు నిన్ను విడదిట్టినవో (రోలుతుగట్టి) ఇంక నెక్కడికిఁ బోయెదవో పొమ్ము. అల్లరిచేసెదవా?

(16 అనుబంధము)

యశో — ఉహూ ఉహూ (అనితలనాడించును. యశోదనివ్వెఱ్ఱిపడించును.)

కృ — ఇంక నీబంధనమే భక్తులబంధనము బాపుఁగాక! (అనిరోలీడ్చుకొని పోవును. లేదమొత్తగా నఱ్ఱెన్య మధుమును. అట నున్న [illegible] మద్దిచెట్లనడుమనుండి రోలీడ్చుకొని పోవును చెట్లు విరిగి నలకూబరమణిగ్రీవులు స్వస్వరూపము నొందుదురు.)

నల — మణి — చేతులుజోడించి దేవాదిదేవా! నారాయణా!

ఉ. వారిదనాథ, భక్తజనవత్సల! సుజ్ఞునకాను ఱెందన
హార! సరోజహాస! పు ♦ రారిముఖామరవంద్య పావక
కేశవా! సర్వలోకపరి ♦ కీర్తితదివ్యమహానుభావ! సం
సారవిదూర! సందతిసు ♦ జారి! రమాహృదయేశ! మాధవా!

స్వామీ! మేము ధన్యులమైతిమి. మాశాపంబునుపిముక్తి నొందెను. మేమిద్దరము కుబేరుని పుత్రులము నలకూబరమణిగ్రీవులను వారము. మేమొకనాడు మాకాంతలతో నాకాశగంగయందు జలక్రీడ గావించుచుండ నారదుఁడచ్చటికివచ్చెను. మేము మా సంతోషాంబుధి మునింగి తన్ను గౌరవింపకుండుటచేఁ గనలిమద్దులై యానట్లు శాపంబిచ్చి శ్రీమన్నారాయణమూర్తి ప్రార్థనమున దయార్ద్రచిత్తుండై భగవదనుగ్రహమున శాపవిమోచన మగునని యానతిచ్చె. నేఁడు

నీకటాక్షంబునఁ జేసి కృతార్థులమైతిమి. బ్రహ్మాదులును నీమహిమ నెఱుఁగజాలరు.

సీ. విశ్వంబునీవయై ♦ విశ్వంబుజూచుచు
విశ్వంబుసేయుచు ♦ విశ్వమునకు
హేతువవై పంచ ♦ భూతమాత్రేంద్రియ
ములకు మనఃప్రాణ ♦ బుద్ధిచిత్త
ములకెల్లనాత్మవై ♦ మొనసి గుణంబుల
నావృతమగుచు ని ♦ జాంశభూత
మగునాత్మచయమున ♦ కనుభూతిచేయుచు
మూఁడహంకృతులచే ♦ ముసుగుపడక

గీ. నెరినవంతుఁడవై దర్శ ♦ నీయరుచివి
గాక సూక్ష్ముఁడవై నిర్వి ♦ కారమహిమ
దనరి కూటస్థుఁడన నమ ♦ స్తంబునెఱుఁగు
నీకు మ్రొక్కుదమాలింపు ♦ నిర్మలాత్మ !

ఇంక మాకు సెలవిమ్మ (నిర్వ్రర్కమింతురు)

కృ—ఇంక నిందు దడయనేటికి. ఇంటికే పోవుఁడుగాక. (అని రోలు నీడ్చుకొనుచు నిష్క్రమించును.)





శ్రీ

సంగీతకృష్ణలీల.



తృతీయాంకము.



(రంగము — బృందావనము.)

(లెక్కలేని లేగలను తోలుకొనుచు చలిదికావళ్ళతో గొల్లలు గోప బాలురును కృష్ణ బలరాములును ప్రవేశింతురు.)

(18 అనుబంధము.)

కృ — అన్నయ్యా! మనమందఱ మీబృందావనంబున చక్కగా నాడు కొందమా?

బల — మంచిది, అట్లే కావింతము.

గో — కృష్ణయ్యా యొకసారి వేణు పాడుదూ నీకు దండము పెట్టె దము.

కృ — ఓ! అంతకన్న నాకు సంతోషమేమున్నది! (అని యొక కీర్తన వేణువుతో గానము గావించును.)

అంత — అందఱు సంతోషముతో గంతులు పెట్టుచు కృష్ణునిచుట్టు దిరుగుచు దాళములువాయింతురు.) (ఇట్లే యాడుకొనుచుం

కృ—(తనలో) ఓహో! నీవింక బొబ్బిలివా! నే నెట్లుగా నీతలం చిదిపి కొంబోలును. (ప్రకా) బాలకులారా! మన లేగలన్నియు ను చక్కగా బద్ధికమేసి విచ్చలవిడిగా విహరించుచున్నవి. ఆహా! యివి యెంత అందముగా నున్నవి. అందులో నీలేగ మఱియు నానందముం గూర్చుచున్నది (అని యొక లేగకాళ్లను దోకయు బిగబట్టుకొని వెలగచెట్లకొమ్మ విఱిచి కొట్టును గోపాలకులు సంతోషముతో కేకలు వేయుదురు. వత్సాసురుండు పడిచచ్చును.)

అందఱు—బలే! మంచితమాసరా బలే! యీశిత్రింరా, సూద్రా సూడా! (గొంగడులను విసరి పైచుచు ఉరుకుచుచప్పట్లుగొట్టుచు) యేంకుట్టమూర్తి వయ్యా! యేంకుట్టమూర్తి వయ్యా

కృ—ఇంక నాడుకొందము రమ్ము.

గో—కుట్టయ్యా, అదిగో! సూశావు. బలే! కొంగ జపం సేత్తుంది మన్నాగ! అబ్బో అబ్బో, కదలకుండున్నదే, దగ్గరికిబోయి సూత్తాంరాండి (అని యందఱు ఒక పెద్ద కొంగ దగ్గరికి బోయి చూతురు)

కృ—(తనలో) స్వామీ! తమరిక్కడ నేచేసి యున్నారు చాలసంతోషము. చాలసంతోషము. (అని దగ్గరున కొంగ తటాలున పెద్ద నోరుజాచి కృష్ణుని మ్రింగును.)

అందఱు—అయ్యో! కిట్టయ్య! అయ్యో కిట్టయ్య! యేమైపోయి నావు కిట్టయ్య! మేమేంసేత్తుం కిట్టయ్య! ఈపాడుకొంగదె క్కడ్నుంచి వచ్చిందో కిట్టయ్య! అరే! సూత్తారేంరా, కొట్టండి పొడవండి పొడవండి సంపండి సంపండి బంగారంవొంటి కిట్టయ్యను మింగితె ఊరకయుంటారా? రాళ్ళిసిరెయ్యరేంరా (అని రాళ్ళు కఱ్ఱలు మొదలగువానిని విసరివేయుదురు.
కొంగ కృష్ణుని గ్రక్కును)

కృ—(లేచి కొంగదౌడలు జించును, కొంగ రాక్షసుండై పడిచచ్చును)

గో—అరేరే! మనకృష్ణుని చూస్తూరా పోదాం పదండ్రా! కట్టెయ్య
మీంద నేనో పాకుకుంటానో తంకలు వచ్చినట్లుంది (అని
యందఱు వత్తురు.)

కృ—గోపాలబాలకులారా! మనమందఱమును జాల శ్రీయాసపడెంది
యున్నవారము అదిగో! చక్కని కాసారమొకటి కనంబడుచున్నది
అక్కడ కొంతసేపు విశ్రమింతము. (అనిపోవుదురు) ఓహో! ప్రాణసఖు
లారా!

శా॥ ఎండల్ మిక్కిలి రాఁగఁ గాంచఁబడితిరిం ♦ విలంబింపఁగా
కందో బాలకులార! శల్లిగుడుపన్ ♦ రమ్యస్థలం బిక్కడీ
దంపల్ తీగలు సిరుదాళ్ళి యిరవొందన్ బద్రికల్ మేయుచున్
దండంబై విహరించుచుండగ వనం ♦ దపీ్రతి భక్షింతమే.

అందఱు—అదుగోరా! కట్టెయ్య సిప్పుకుంటాడు రాండిరా రాండిరా
సద్దెన్నం తిందాం రాండిరా, (అని యందఱు వచ్చి కృష్ణుని
నడుమ నుంచుకొని కూర్చుందురు.)

1. గో—వారేవ్ గారింపు సూశావురా యెంత సున్నంగా వుందో
(రాయిచూపును)

2. గో—నీదేం బాగుందిరా, పట్టె నల్లరాయి) నాదిసూడ్రా.

1. గో—నీ శోందిరా, ఒంపేది.

2. గో—పిట్టాకురా!

3. గో—మీాయింటినుంచి సిక్కాలు దెచ్చుకోలేదు కామట్టె రాయి
రప్పలు వేసుకుంటారు. నాకేంగాచారంరా. మంచిసిక్కం
వుంది.

4. ఇదిగో! నేను సిగురంటాకులు దెచ్చానా్రి వారే! ఆదుసూడు
తీగెలుతీగ తెంపుకొనచ్చాడేంరా వారే! వెంకన్నా! నూవింత
వెఱ్ఱివుంటావోడు కేందిరా! యెంత వెఱ్ఱిగొల్లోడైనా గడ్డిమీాఁ
దనుట్రాతిఃటం

1. అగో వుండారి యేందో సప్పుడౌతుంది.

2. ఏదిరా అనప్పుడు॥

1. వారేవ్ వెంకన్నా అయ్యన్నను సూశావ్రా, పుల్లన్న దబాదిబి గుద్దుతున్నాఁడ్రా పాపం

2. వాడు మా పొగరుమోతులే, మొన్న యేదో ఊరికిబోయిసాతా నమ్మోర్ని గూడా యిట్లాగే కొట్టాడ్రా సూత్తానే సంపండి (అందఱు పుల్లన్నను కొట్టుదురు.)

పుల్లన్న నెందుకిఁ గొట్టెదరు ?

2. ఈడెందుకు మెల్లన్నను గొట్టాత్రే,

పుల్ల—నన్ను కిట్టయ్య యేఱు వాయిస్తున్నాఁడు సూడమనిసెప్పినారు.సూత్తుంటే నాఉల్లిగెడ్డకారం యెవడు కాఁ జెయ్యాఁడ్రా ?

1. కిట్టయ్య మామంచోడారి! ఆయనంత మంచి మనిసే లేడు; నాకుమాత్తరం పెట్టడనోఁ న్నావు?

కృ—సరే! నీవునుః తినుము. (పెట్టును)

2 (పుల్లన్నతో) నాకోయ్. ఉల్లిగడ్డకారం. నీ కాఁ స్తే నా బెద్దా ననుకొన్నావా? ఏంబెట్టన్నే!

పు—ఏవ్వాంగగాయ కారమైనా నాఉల్లిగడ్డకారంమీద కొత్తుందా? ల్ట ల్ట ల్ట (అని యూరించుచు తనలో(ఇదేమంచి సయ్యం (అని మూడవవాని పదార్థము తినును)

2. ఇదేంగిరా. నాకంచంలో దంతా కాజేసినావు?

3. ఇదేందిరా. నాకంచంలో దంతా కాజేసినావు? సూడు. నానేపావం యెర్గను.

4. సరేగాని, అంతేగాని, దానికేంగాని? కాని—

1. సంగతి యేందో సెప్తేసెయ్యవేందిరా. అట్లా గుంజాకో సత్తావు?

4. నామాటార్సంతే, నీవింటేయిను లేకమాతే లేసి పో

1. సెప్పరా సెప్పరా.

4. అడ్డాడు అన్నం తింటారని యూర్కే అని ఊర్కే తింటారని ఊర్కేతింటారని.

1 ఇఘుపాలిచ్చురా. ఇన్నే! నచ్చిమోతుంటాను

4. ఓశ్ అబ్బా! నీవు నక్కింగ మాట్లాడతావు కామోసు. ఎవ డైన తిట్నాడా!

1. అబ్బా! బతికి బైటబడ్డావురా.

4. ఎవడా?

5. నీవుగాదురన్, నేన్రా.

4. మరి నామాటకు జవాబు సెప్పవేంరా? ఎబ్బే నీ సేతేం అవుతుంది.

5 లేకేంరా! ఓ! సాలామందియున్నారు. అడ్డాము లెక్కేం, పత్తరమేం అంటా.

4. యేడాన్నవులే! మొదవనాగన్నా.

1. ఊరక కొయ్యటాని కేంలేరా వాడట్లాగే కోస్తాము.

6. ఏందిరా కోసేది?

4. ఏంరా? నీమొగం

5. నీమొగం యేందిరా?

4. నీమొగం యేందంటే లేతలేత సొరకాయలా.

5. సూత్తావు మరి లేమాసా?

1. ఎత్తిరా.

5 తింటే యేం యిత్తావురా?

1. మాఅన్నం అంతా యిచ్చిపెట్టిపోతామా.

5. సరే సూడు (అని తినలేక తినలేక తినుచు) ఓ ఉ. ఉ. ఓ ఉ ఉ (ఛోకును)

4. పొరుసానికోసం తిన్నేక దొత్తుందాద్రా ముండాకొడుకు.

3. (ఒకపిల్లవానితో) నాన్నా! ఒకనవ్వు నవ్వరా సూత్తాను.

పిల్లవాఁడు—(నవ్వును) (వాఁడు వాని పెరుగన్నము తినును) హేం హేంహేం నా అన్నం తిన్నాడు ఊ. ఊ. ఊ. (యేడ్చును.)

2. పసిపిల్లగాడిదితిండం హేం రోగంరా! నీది నీవు తిన్నాదా.

(అని చావగొట్టును) నాన్నా యింగ తిను తిను (అని తన యన్నము పెట్టును.)

3\. కోడితెకొట్టాడుగాని బలే పెరుగన్నంరా

కృ—(చల్దిగుడుచుచు, చేతి కడ్డము రాగా వేణువును మొలలో దోపుకొని కఱ్ఱను జ.కలో సిరికించి యున్నపు ముద్దనుచేతిలోఁ బెట్టుకొని) ఓహో! సఖురాలా!

మ. వినుడో బాలకులార! క్రేవ్రు లటవీ ♦ వీధిఁ మహాదూరముం జనియెంగోమఁ ఘాసఖాదనంతో ♦ త్సాహంబుతో నేఁదుబో యెనో? యేమయ్యెనో? క్రూరజంతువులచే♦ నేయాపదంబొందెనో కని తెత్తుం గుడువుండు చల్ది గొరగ ♦ ల్గాకుండ మీరందఱున్?

(అని పరిక్రమించి వెదకుచు) ఈవైపున నరిగినట్లున్నవి ఇదిగో! అడుగుజాడ లగపడుచున్నవి (కొంతదూరము నడచి వెదకుచు నిష్క్రమింతురు.)

బ్రహ్మ—(ప్రవే) ఈబాలకుఁ డెవ్వడోగాని మహాసమర్థుఁడుగా నున్నవాఁడు. నేనప్పటినుండియుఁ జూచుచున్నవాడ ఈతని బల మెటిఁగెదగాక! ఇప్పుడీ లేగలను గోపబాలురనుదాచెద నేమి నేయునో చూతము. (అట్లుచేసి నిష్క్ర—)

(తెరవాలును.)

1 రంగము:—బృందావనము.

(కృష్ణబలరాములు, లేగలు గోపబాలురును ప్రవే)

కృ—నన్ను వంచించుటకై, చతుర్ముఖుఁడు గోవత్సంబులను దాచుటయు నేనును దత్తదాకారఁబులను దాల్చి విహరించుచుండుటయు నేటికి సంవత్సరమైనది. ఇంతవఱకును వానికి మదీయసామర్థ్యంబు దెలియనట్లున్నది.

బల—(తనలో) ఆహా! ఇది పరమాశ్చర్యముగా నున్నది. పూర్వస్థితికిని, వర్తమానస్థితికిని జాల భేదంబు గన్పట్టుచున్నది. ఏలనన?

సీ॥ చన్నుమానినయట్టి ♦ శాబకశ్రేణిపై
గోగణంబులకును ♦ గోపకులకు
నబ్బంగి వాత్సల్య ♦ మెబ్బరి నదయించె
హరి దొల్లి మన్నించు ♦ నట్లువీరు
మన్నించుచున్నారు ♦ మమత జేయుచుఁబ్రీతి
నంబుజాక్షునిగన్న ♦ యట్లునాకు
చేరినమాయ్యెడి, డింభ ♦ బృందంబుగనుగొన్న
సిరిమహాద్భుత మొందు ♦ నెఱుఁగరాదు

గీ॥ మనుజదైవతదానవ ♦ మాయయొక్కొ
కాక నాభర్త యగుచున్న ♦ కమలనయను
మాయయో? కాక యితరుల ♦ మాయనన్న
గంపనోందువిభుమాయ ♦ గాగనోపు.

బ్రహ్మ—(దూరమున బ్రవేశించి) అహా! ఏమిది? (అని గుహ
లోని గోపకులను జూచి)

శా. మంకంగల్గినవత్స బాలకులు నా ♦ మాయాగుహాసుప్తులై
యెందుంబోవరు వారిప్పుడును లే ♦ రే చేయనాకన్యులెవ్వాం
డ దుస్తీరు నీ ఘాతలుఁ; బరులవీ ♦ రెవ్వారో, లెక్కొరొకో?
యెందే తెంచిరొక్కొన్నతో మోగువా ♦ రేరిమ్మ్యోడి నేటికిన్.

మొదలు విచారించినను దీనికి గారణ మెఱుంగరాకున్నది గదా! చరాచరంబులగు నివియన్నియు బ్రహ్మవలననే వర్వకాలంబులయందును సంభవించుచుండును. అట్టి బ్రహ్మ నేను గాక యింకెవ్వఁడును లేఁడు. ఇంకెవ్వఁడు సృజింపజాలఁడు. అట్టిచో బ్రహ్మనగు నేనుండగా నీగోవత్సంబులును గోపబాలురును నెట్లు సృజింపఁబడిరి. అహా! ఇది పరమాశ్చర్యముగా నున్నదే.

క. పుట్టితి బుద్ధి మెఱింగితి
పుట్టించితిజగము నగరు ♦ వోయెనబ్రాయం

బట్టివినూతనసృష్టులు
పుట్టుట లేదార యిట్టి ♦ బూమెలు భూమిన్.

దీని కేమో మహాత్కారణ ముండక తీరదు (చూచి) ఆహా! అదిగో! అదిగో! బాలకు లందఱు నిండ్రనీలచ్ఛాయలం బుగుడించు శరీరంబు లలరార హారకుండల కిరీటవనమాలికలు ప్రకాశింప శ్రీవత్స చిహ్నంబులును కౌండన కంకణంబులును మంగళాంగదంబులును విలసిల్ల! శంఖచక్రాది దివ్యాయుధంబులను ధరించి చతుర్భుజవిభ్రాజమానులై సుందర పీతాంబర పరిశోభితులై సచ్చిదానందరూపులై సాక్షాన్నారాయణుని యవతార తారంబులై ప్రకాశించుచున్నారు. అవురా?

ఉ. బాలురఁగంటి నాచెయిది ♦ బాసినవారిని మున్నువారినేఁ
బోలఁగఁజూచునంతటన ♦ భూరినిరర్గళదుర్గమప్రభా
జాలముతోడఁజూపులకు ♦ జాలమిడెమ్మచు నన్నవార, లే
మూలమొ? మార్గమెయ్యదియొ ♦ మోసమువచ్చెఁగ దేవిధాతకున్.

ఆహా? నానేత్రంబులు ముకుళితము లగుచున్నవి. బుద్ధి మందమగుచునది. వేయేల సమాస్తావయవంబులును బరవశంబులగుచున్నవి. నేనేమి సేదుయును.

కృ—(తనలో) చతుర్ముఖునిపని యైనది, బ్రహ్మాభిమాన మడఁగిపోయినది ఇంకఁ బ్రాకృతశరీరము నవలంబించెద (యథాప్రాగారముగా నందరు గాన్పింతురు.

బ్రహ్మ—అబ్బ! ఇప్పుడు జీవంబులు వచ్చుచున్నవి. (అని కొంచెము కొంచెము కన్నులువిప్పి) ఆహా! విష్ణుమాయ యనిర్వచనీయము. అగమ్యగోచరము. (అని కృష్ణుని కడకరిగి సాష్టాంగ నమస్కారముఁజేసి) ఆహా! పరమేశ్వరా! నారాయణా! ధన్యుఁడనైతిని. ధన్యుడనైతిని

సీ॥ శంపాలతికతోడి ♦ జలదంబుకైవడి
మెఱుఁగుమెల్లియతోడి ♦ మేనివాని

కమనీయమ్ముఖలాస్య ♦ కబళవేత్రవిషాణ
వేణుచిహ్నంబుల ♦ వెలయువాని
గుంజావినిర్మిత ♦ కుండలంబులవాని
శిఖిపింఛవేష్టిత ♦ శిరమువాని
వనపుష్పమాలికా ♦ వాసితకంఠమువాని
నళినకోమల చర ♦ ణములవాని
గీ॥ గరుణగడలు కొనిన ♦ కడగంటివానిఁ గో
పాలబాలుభంగి ♦ బరగువాని
నగుమొగంబువాని ♦ ననుగన్నతండ్రిని
నినుభజింతు మొక్కి ♦ నిరతము

(మరల సాష్టాంగ నమస్కారము చేసి) జనకా! నారాయణా!

(9 అనుబంధము)

మ. ననుమన్నించి, భవజ్జనంబులకు నాకా నందంబు నిండించు నీ
తనురూపంబిది నామనంబున ♦ కచింత్యంబయ్యె నీయుల్లస
ద్ఘనవిశ్వాకృతి నెవ్వఁడో పునరుగం ♦ గావల్సె మొయ్యఁ డా
త్మనివేద్యంబగు నీదు పై భవముచం ♦ దం బెట్టిదో యీశ్వరా!

అహో! ఈగోపకుమారుల యదృష్టము.

ఉ. ఎన్నఁడునైన యోగివిభు ♦ లెవ్వఁడు పాదపరాగ మింతయుం
గన్నులఁగానఁ జాలరహో ♦ కౌఁగిటఁ జేర్చుచుఁ జెట్టఁబట్టుచుం
దన్నుచు గ్రుద్దుచుం నగుచు ♦ తద్దయు పైఁబడి కూడియాఁడుచుం
మన్నన నేఁడు వల్లవుల ♦ మానవుల భాగ్యము లెంతయొప్పునే.

దేవాదిదేవా! పురుషోత్తమా! వేఱు మాటఁ దోఁచనియేమి?

శా. ఏలా బ్రహ్మభవాదులా! వేదములకు ♦ న్వీక్షింపఁగారాని ని
న్నీలోకంబున, నీకరాంతరమునం ♦ దీ మందలోఁ "కృష్ణ" యం
చాలా పాడినమస్తభావములు నీ ♦ యందే సమర్పించు నీ
గోలెం దొక్కని పాదరేణువులు పై ♦ వేష్టించినం జాలదే?

అహా!

మ. నిను హింసించిన పూతనాదులకును ♦ నీ న్మోటిసంకేతము
చ్చిన నీకుం బరదారవృత్తిగృహాగో ♦ స్త్రీశాఠ్యాదేహాను లె
ల్లను వంచింపక యిచ్చు గోపకులకౌ ♦ రక్షింప నేమిచ్చెదో
యని సందేహము దోఁచుచున్నది పరిప ♦ న్నాసీకరత్నామణి!

క॥ సర్వము నీవ యెఱుంగుదు
సర్వవిలోకనుఁడ వీవ జగదధిపతివిన్
సర్వాపరాధుననునో
సర్వేశ! యనుగ్రహింపు ♦ చనియెద నింకన్.

కృ—మంచిది. (అని మఱల నమస్కరించి నిష్క్రమించును)(కృష్ణుఁడు బ్రహ్మాదాదిన గోవత్స గోపబాలకులు రాగాఁ దాను సృష్టిని మాయను జేసి) అన్నా మన మంచెయనుట జని క్రీడింతమా?

బల—మంచిది (అని పరిక్రమింతురు గోపాలకులను గార్చిచ్చు చుట్టుకొనును)

గోపా—అయ్యో! కార్చిచ్చు కార్చుచు.

మ॥ అదెవచ్చెన్ దవవహ్ని ధూమునకికీ ♦ లాభీలము గ్వారమై
యిదెకప్పెన్ మము నెల్లవారినిటమీ ♦ రేలాగురక్షింపునీ
పదపద్మంబులకాని రయియెఱుఁగమో ♦ పద్మాక్ష! మోక్షప్రద
క్కాద మోహామ! మహాపరాక్రమ! దవా ♦ గ్నిన్ వేగఁ దీరింపవే

అయ్యో! శ్రీకృష్ణా! లట్టుచూచెద వేమి తండ్రీ! ఝు ఝుంమారుత ము వీచుచున్నది. జ్వాల లాకసము నంటుచున్నవి. చూడుముచూ డుము ఇఁక నిలువ శక్యంగాదు. కటకటా! కృష్ణా!

శా॥ నీచుట్టాలకు నాపదల్గలుగునే ♦ నేమెల్లనీవారము
న్నాచారంబు లెఱుఁగ మీశుఁడవుగా ♦ కాభీలదావాగ్ని నే
డేచండంబున నిం దాబుమువారు మ ♦ మి ద్రక్షించి రక్షింపవే
న్నా చంబ్రాబ్ధి! విపన్నులన్ శిఖివితా నచ్ఛన్నులన్ ఖిన్నులన్.

ఇంక నీవుపేక్షించినచో మాప్రాణంబులు దక్కవు.

కృ—(విని) ఓహో, దావాగ్ని విజృంభించి గోగోపసమూహంబులను జుట్టుకొనుచున్నది. ఓ బాంధవులారా! మీరెల్లరు నింత చింతలందక యొక్కమారు కన్నులను మూసుకొనుడు. (గోపాలురట్లుచేయ దావాగ్నినిమింగి) ఇంక నేత్రములను దెఱువుఁడు (అందఱుఅట్లుచేయుదురు) ఇదిగో సాయంకాలము గావచ్చినది. ఇంక మనమిటకేగుదము. పశువులను మరలింపుడు. (గోవులను మరలించ వారితోఁజనుచు వేణువాయించుచు నిష్క్రమించును)

(20 అనుబంధము.)

రంగము:— (యశోద మందిరము)

(యశోద కృష్ణులు ప్రవేశింతురు)

యశో—ఏమిరా కృష్ణా! లేనిపోని జగడములు దెచ్చుచున్నాడవు.

కృ—అమ్మా! నేనేమెఱుఁగను. వీరందఱు నాపైఁ గట్టక చెప్పుచున్నారు.

యశో—వారికేమి, నీకాదపగవా? నీవు మొదటినుండియు గడుసువాడవే నీసంగతి నేనెఱుఁగనా? ఎప్పుడు నెవరో యొకరితోడ గిల్లిజగడములు పెట్టుకొనుచునే యుందువు ఈసారి యెవరితోనైనఁ బోట్లాడితివా నిన్నేమిచేతునో చూడు.

కృ—(బిక్కమొగము బెట్టి) నేను బండుకొనియుండ వాండ్రందఱు మనయింటికివచ్చి నన్ను లేపి మాయమ్మకొట్టును; నేను రాను రానన్నఁ గొనిపోఁగా, మీయమ్మయింటివద్దలేదు. మనపెక్కడాడుచున్నది అమె చూడవచ్చినదా" అని రారమ్మని నన్నులాగిరి నేమొదటికేరాను. మీరేమన్ననునరేయని, నేను చెప్పమీ

అమ్మతో అబద్ధములు చెప్పి కొట్టించెదము చూడుమని
పోయినారు. వారిమాటలనే నమ్మి నిష్కారణముగా నాపై
కోపపడుచున్నావు (ఊ. ఊఁఊఁ (ఏడ్చును.)

య—(నవ్వి) చాలులే నీదొంగయేడ్పులు! ఎంతలో నెంతమా
యబన్నితివి; ఎప్పుడు నబద్ధమాడని మీయన్న రాముఁడును
నీవల్లరిచేసినట్లు చెప్పినాఁడు. పోని వారన్న వాఁగిట్లు చెప్పి
నారను కొందము. మీయన్నయ్యకుఁగూడ నీపై నేమివగ
యున్నదిరా?

కృ—అదిగాదమ్మా! నిన్న నీవు దీనిని ఁ బెట్టి యిచ్చితివే. యా
మీగడ నేను తినుచుండ నన్నయ్య వచ్చి యేమిరా కృష్ణా!
నాకుఁగొంచెము పెట్టవుగా; కొంచము పెటుమూ; అని నేను
కొంచమైన దినకముందే నాగిన్నెను లాగికొనవచ్చెను. నేను
పరుగెత్తి గదిలోనికిఁబోయి సాంతము తినునని తల్పువేసికొ
న్నాను. తనకుఁ బెట్టలేదన కోపముతో నీకుఁజెప్పినాఁ
డేమో.

య—(తనలో) నాచిన్నికృష్ణుని ముద్దుమాటలు అమృతంపుతేట
లు; చిన్నవాఁడైనను బెద్దవారికన్న నెక్కువగా మాటలాడ
నేర్చినాఁడు. ప్రతిదిన మెన్నితప్పులు జేసినను అదేమి తెల్వి
యో, తనమీద లేకుండ దప్పించుకొనుటయేగాక, యితరు
లమీఁదనే పెట్టుచుండును. వీని యాగడము జూచిన కోప
బుద్ధిపుట్టును వీనిమాటలు విన్న జేతులాడవు. నాపిల్లవాఁడని
నేను వాని యల్లరులకు సహింతును గాని యిరుగు పొరుగు
వారెందుల కూరకుందురు ఎట్లైన దండింపక తప్పదు. చి
న్నతనమని యూరకొనినచోఁ బెద్దవాఁడైనను. నిట్లే చేయు
చుండును.

క॥ లాలనమున బహుదోషము
లోలింబాపించుఁదాడ ♦ నోపాయముల

జ్ఞాలగుణంబులు గల్గును
బాలురకును దాదిరంబౌ ♦ పద్యంబులయున్.

(యశో) నీవెన్నియైనఁ జెప్పుము. నీమాటలను నమ్మను. ఇక్కడనుండియైన, నెవ్వరిజోలికి బోవక యేయల్లరియుఁ జేయక తిన్నగా నుండుము. ఇదిగో యిక్కడనుండి కదలితివా—

కృ—అమ్మా! నేనెక్కడికిని బోను ఇక్కడనే యుండెదను కాని నీవు త్వరగా వచ్చి వెన్నపామాగ్రము బెట్టవలెను సుమా!

య—(కృష్ణుని ముద్దుపెట్టుకొని) నాన్నా! అట్లే పెట్టెన. నీవెక్కడికిఁ బోకు మిప్పుడే వచ్చెద. (నిష్క్ర.)

కృ—మాయమ్మ వెడలిపోయినది. వెడలిపోవుచు నెక్కడకుఁ బోవలదని నియమించినది కాని నేనిటనున్న నాకెట్లు ప్రొద్దు పోవును! నేనెందుకు జన్మించితినో దానిని మందు విచారింపక వృథా కాలహరణ మేల చేయవలెను. కాళింది నది నంతయుఁ దనవిషజ్వాలలచే దూషితంగావించి యనేకుల జీవములంగొనుచున్న కాళీయుని గర్వంబును ముందుగా నడంపవలయును. (తెరవంకఁజూచి) తల్లి వచ్చుటలేదుగదా! (మరలజూచి) వచ్చుటలేదు. ఇఁక నేను తిన్నగ నవ్వలదాటి మా యుద్ధవ బలరామాదులంగలసికొని గోపాలకులతో గంతుకక్రీడ గావించెదగాక (అని వరుగెత్తుచు నిష్క్రమించును)

రంగము:—కాళిందీ నదీతీరము.



(కృష్ణబలరాములును ఉద్ధవుఁడును గోపాలకులును ప్రవేశింతురు)

1 గో. ఊరికే పోట్లాడుకోవడం మెందుకురా, కిట్టయ్య సెప్పినట్లు యినుకొందాం (అందరు) సరి సరి

కృ—నేనొక్కడ నొకటి; మీరందఱు నొక్కటి, మీరారావైపున

సంతసము, నేనీవైపునుండెద ఎవరుగెల్తురో చూతుము
(బంతులాడగా బంతిమడుగులోబడును))

1) అయ్యో! బంతి మడుగులో యేసినావ్రా కిట్టయ్య.

2. పోనీలే మడుగు కాడికిపోకుండి బంతి పోతేపోయింది. ఇంటికెళ్లి యింకోటి తెచ్చుకోవచ్చునులే

3. అది బంతంటే బంతిరా? ఓరైనా దిగి తీసిస్తే బాగుంటుందిరా

4. అవున్రా! మంచి బంతేగాని, దాన్లోదిగి వోరు తెత్తారు? మొరన్నా నీవేమైనా దిగితీత్తావురా?

5. అమ్మయ్యో! నాకాతగాను అది పాలాలోతుంది. దానికాడకెళ్లి తేచ్చేవాళ్ళు తిరుగుతుందని మామునలమ్మ సెప్పింది

ఉ—అవును. అందఱు, దానిలో పెద్దసర్పమున్నదని యనియెదరు

కృ—ఓ బాలకులారా! మీరేమియు విచారింపకుడు, నేనిప్పుడేమడుగులో దిగి మీబంతిని దెచ్చి మీకిచ్చెదను.

అందఱు—అమ్మయ్యో! అమ్మయ్యో! కిట్టయ్యా! కిట్టయ్యా! నవ్వా వొద్దువొద్దు పోకయ్యా పోకయ్యా బంతిపోతె పోయిందిలే యెదవబంతి దానిలెక్కేం వత్తరంయేం దానితాత బంతులు తెత్తాంలే. అంతగా దొరక్కపోతె యింకోలట ఆడుకొందాంలే)

కృ—అయిన మీరిచ్చుటకే యుందును. ఈవృక్షమెక్కి యీమడుగెంత లోతుగలదో చూచివచ్చెదను. (అని వృక్షమెక్కి మడుగులోదూకును)

1. నీవు పొమ్మన్నావు

2. నువు పొమ్మనిసూశావ్ నా మీద పెడుతుండవే

3. ఎవ్వరు పొమ్మంటేంలే, దానికిప్పుడేం శేత్తాంగాని జారి పడ్డేను గదా.

4. లేదురా, వచ్చాలనే పడ్డాడ్రా

1. ఏమ్రా? అరే! యింక రాడేంరా. పాపం వొత్తాడో రాడో?

2. అదిగో పాము కిట్టయ్యను జుట్టుకొని కరుస్తూన్ది ఇంకేమి రాకటా

ఉద్ద—(చూచి) ఆ! యేమి మాకృష్ణుని బాము గరచుచున్నదే (కృష్ణునివంక జేతులుజాచి) అయ్యో! కృష్ణా! నిన్ను బాము గఱచుచున్నదా తండ్రీ.

3. విషకుచయుగ యుగుంక్రాసి

విషకుచదుగ్ధంబుద్రావి ♦ విషవిరీయుడవై

విసరుహాలోచన యుద్ధృత

విషయుడవగు నీకుపగ్ను ♦ విషమిక్కొనగదా!

1. మనమందఱము యింటికెళ్లి యశోదమ్మతో సెప్పుకుందారండిరా.

(అందఱు నిష్క్ర)





శ్రీ

సంగీతకృష్ణలీల

చతుర్థాంకము.

రంగము:—యశోద గృహాంగణము.

(యశోదయు. గోపబాలకులును బ్రవేశింతురు)

గో— అమ్మా! అమ్మా!

య—ఏమిరా అట్లేడ్చెదరు? మా కృష్ణుఁడేడి

గో—అమ్మా! మాకుఁజెప్పుటకు నోరురాకున్నది.

య—అదేమి! మీతో నాడుకొనుటకు రాలేదా?

గో—మేమందఱము, అడవికి బంతులాడుకొనుటకేగి యాడుకొను చుండ మాబంతి మడుగులోఁ బడెను ఎవరును దిగవలము అందఱము నింటికిఁ బోదమని నిశ్చయించుకొంటిమి. ఇంత లో మీకృష్ణుఁడు చూచెదనని చెట్టుపై నెక్కి,

మ. కటిచేలంబు బిగించి, పింఛమున జ • క్కంగొప్పుబంధించి, దో
స్తటసంస్ఫాలన మాచరించి, చరణ ద్వంద్వంబుగీలించి, క
త్కుటశాఖాగ్రము మీఁదినుండి యురికె • న్గోపాలసింహంబు ని
కటముల్ మాయ్రహదంబులో గుభ గుభ • ధ్వానంబు మానంబుగ

వెంటనే యొక్క పెనుబాము విషజ్వాలలం గ్రక్కుచు వచ్చిచుట్టు
కొని గట్టిగా కఱచినది.

యశో—హా! తండ్రీ కృష్ణా! (మూర్ఛిల్లి మరల లేచి దుఃఖముతో)

క. కృష్ణా! కాంక్షుచుంగను
గట్టెంకక నిన్నుఁగఱవ ♦ గరఁపించితివో
కట్టితివో పాపపువిధిఁ
బట్టి మము దలంచి రాక ♦ పలవించితివో!

ఓ బాలకులారా! మాకృష్ణుఁడెక్కడున్నవాఁడో యక్కడకునన్నుఁదీసి
కొనిపొండు.

గో—అమ్మా! అల్లమాపెటరమ్మ (అందఱు నిష్క్రమింతురు.)

రంగము:—కాళిందీ హ్రదము తీరము.

(యశోద, గోపబాలకులు ప్రవేశింతురు.)

యశో—హాతండ్రీ! కృష్ణా! నీవుసర్ప దష్టుఁడవైన దుఃఖమనుభవించు
చుండ నీపాప కన్నులతో నూరక చూడవలసివచ్చెనుగదా

క. పన్నగము మమ్ముఁగఱవక
నిన్నేటికి గఱచెకృష్ణ! ♦ నెమ్మిగలిగి నీ
వున్నను మము రక్షింతువు
నిన్నుఁగ రక్షింపమేము ♦ నేరముతండ్రీ,

అయ్యో! నాకుఁ బుట్టకా! యింతకుముందే యెప్పటికేగవల దిచ్చ
టనే యుండుమని యనేకవిధములఁ జెప్పిపోతినే ఇంతలోనెంత యా
పద ఫలించెనురా! నిమిసమైన నిన్నుఁగనకున్న బరిపరివిధంబులఁబరి
తపించు మాకిఁకఁ జిక్కని దూరమైతివే, అయ్యో నాతండ్రీ! నాచిన్న
కృష్ణా! హా కృష్ణా! కృష్ణా!

ఉ. చూడవదేమి! గాంచవు ♦ జూపుల మమ్ము, సఖాళితోడ మా
టాడవదేమి? నర్మములఁ ♦ నందుని పాదములందు మ్రోయ నే
డాడవదేమి? వర్తనము ♦ లవ్వలిమ్రోలను గోపికావళిం
గూడవదేమి? నవ్వులకు ♦ గోపకుమారవరేణ్య! చెప్పుమా,

అయ్యో! నిను వీడి యింకెట్లు బ్రతుకఁగలము!

సీ. శ్రవణేంద్రియంబులు ♦ సఫలతఁ బొందింక
నెఱమి భాషించువా ♦ రెవ్వరింక
కరచరణాదుల ♦ కలిమిధన్యతనొంద
నెరిగి పైఁ బ్రాకువా ♦ రెవ్వరింక
నయనయుగ్మంబులు ♦ స్వతి కృతార్థములు గా
నవ్వును చూపువా ♦ రెవ్వరింక
జిహ్వలు గౌరవ ♦ శ్రీఁజేరఁ బాటల
మొదఁబలికించువా ♦ రెవ్వరింక

గీ. దండ్రి! నీవు సర్ప ♦ దుష్టుడై యున్న
నిచట మాకుఁ బ్రభువు ♦ లెవ్వరింక
మరిగి పాయలేము ♦ మాకు నీతోడిద
లోక మిందు లేని ♦ లోక మేల?

ఉ — అమ్మా! ఊరడిల్లుము ఊరడిల్లుము. శ్రీకృష్ణునకేమియు భయము లేదు. అతఁడు మనుష్యుఁడుగాఁడు. బ్రహ్మాదుల ప్రార్థనఁ గైకొని భూభారము హరించుటకై యిట్లవతరించి యున్నాడు. పూతనాది దుష్టరాక్షస సంహారంబులు గని విని యెఱింగియు నిట్లు సామాన్యులవలె భ్రాంతినొందెద వేలనమ్మా! నీకొడుకిప్పుడే కాళీయుని గర్వంబడంచి రాఁగలఁడు. (కృష్ణుఁడు కాళీయుని ఫణములపై తాండవమాడుచు గనబడును) (చూచి) అమ్మా అమ్మా! అటు చూడు మటు చూడుము.

సీ. ఘనయమునానదీ ♦ కల్లోలఘోషంబు
సరసమృదంగ ఘో ♦ షంబుగాగ
సాధుబృందావన ♦ చరచంచరీక గా
నంబు గాయక సుగా ♦ నంబుగాగ
గలహంస సారస ♦ కమనీయ మంజుశి
ఞ్జంబును దాళశి ♦ ఞ్జములుగాగ

దివిషండిపీక్షించు • దేవగంధర్వాది
జనులనభాసద • జనులుగాగ
గీ. పద్మరాగాదిరత్నప్రభాసమాన
మహిత కాళీయఫణిఫణా • మండపమున
నలినలోచనవిఖ్యాత • నటనమందు
నిత్యనై పుణ్యమునఁ జేసి • నృత్యమాడు.

యశో — (చూచి) ఆహా! ధన్యురాలనైతిని. ధన్యురాలనైతిని.
నాజన్మ సార్థకమయ్యె అహా! ఉద్ధవా!

మ. గతజన్మంబున నేమి నోచితిమొ? యా • గంబు లేమేమి చే
సితిమో? యెవ్వరి కేమి పెట్టితిమొ? యేదింతారతిం బ్రొద్దు పు
చ్చితిమో? సత్యము లేమి పల్కితిమొ యే • సిద్ధప్రదేశంబు ద్రొ
క్కితిమో? యిప్పుడు చూడగంటిమి చటు • కృష్ణార్భకున్నిర్భయుం
స్వామీ! చరాచరమూలకారణా! నారాయణా!

ఉ. ఎట్టితపంబు సేసెనొకొ • యెట్టిసుకర్మములాచరించెనో?
యెట్టినిజంబు పల్కెనొకొ • యీఫణి పూర్వభవంబునందు ము
న్నెట్టిమహానుభావులకు • నెయ్యముఁ జేయువగాని నీవు నేఁ
డిట్టివినోదశీలుఁడవు • నిక్కి నటించెద వీ ఫణీంద్రుపై
(నీటిలోనుండి కాళీయునిభార్యలు ప్రవేశింతురు)

31 అనుబంధము.

1. కా-భా — ఆదిదేవా! పుండరీకాక్ష! రక్షింపుము. రక్షింపుము

శా. బాలుండీతఁడు మందిపాఁడనుచు జా • వ్రాఁగా రాము క్రూరుండు మ
త్పాలుండౌనవునైన నేము సుభగ • శ్రీబాసి వైధవ్యదు
ష్టాలంకారముఁబొంద నోడెద మనా? థాలాపమాలింపవే.
చాలు న్నీ పదతాడనంబు పతి భి • క్షం బెట్టి రక్షింపవే.

(నమస్కరింతురు.)

2. కా—భా—జగదీశ్వరా! శ్రీకృష్ణా! నీనిగ్రహానుగ్రహములకు మేమెంత
వారము! మాకు పతిభిక్షబెట్టి రక్షింపుము.

గీ. మమ్ము బెండ్లిసేయు ♦ మా ప్రాణవల్లభు
ప్రాణమిచ్చి కావు ♦ భర్తవౌద!
నీవు సేయు పెండ్లి ♦ నిత్యంబు భద్రంబు
పిన్ననాటి పెండ్లి ♦ పెండ్లిగాదు.

(కృష్ణుఁడు మడుఁగులోనుండి యొడ్డునకు వచ్చును. వెంటనే దుఃఖించుచుపోయి కృష్ణునెత్తుకొని యశోద గోపబాలురతో నిష్క్రమించును.)

(కాళీయుఁడుమడుఁగు విడచి భార్యలతో నిష్క్రమించును.)

రంగము. గృహము.

(వెంకన్న - సరోజిని ప్రవేశింతురు)

వెంక—యిగ్గో! అకేప్ యింటున్నావా యియ్యాల పిల్లోడుసాలా సాలా సికాకుపడుతూ వుండాడు నీవెచ్చుటకుబోకుండావుండి పిల్లోణ్ణి యేడ్పించకుండా నేవచ్చేవరకు వంటచేసి సిద్ధంగా వుండాలె. ఏమ్ మాట్లాడే! బద్దరం. బద్దరం.

సరో—మీరెక్కడికి వెళ్ళెదరు?

వెంక—నాను జీతాలకాడికెల్తున్నాను. యెల్లనట్టయితే పెద్దగొల్ల జీతం యిత్తాడామరి? మనము మొదలికే పేనోళ్ళం యిగ్గో యెల్తున్నాను. బద్దరంసుమీ.

(నిష్క్రమించును.)

సరో—ఇప్పటికి నాపీడవదలినది. మా కృష్ణుని చెంత కెవ్వరు పోవు దమన్న నిముసమైన నిల్లు విడచి పోడు. ఈపిల్లవాఁడెవ్వడు ను గడియ కదలనీయఁడు. ఒకటే యేడుపు యేమిసేయు దును! ఈనాఁడెట్లయిన గృష్ణుని జూచి తీరవలయును.
(విచారించి) అయ్యో! చంటికూనయే, యేడ్వడా! ఊరడి డ్చిననేమి యేడ్వకున్ననేమి? యింకెట్లైననేమి? కృష్ణుడే నా

జీవము కృష్ణుడే నాప్రాణము. కృష్ణుడే నాసర్వస్వము. ఇంత యేల సమస్తంబును శ్రీకృష్ణుడే శ్రీకృష్ణుండు వినా నాకుఁ బ్రపంచము లేదు. నాప్రాణనాథుండు, నామనోహరుఁడు, నారక్షకుఁడు: శ్రీకృష్ణుఁడే— వానిని స్మరింపక, వానిసేవజే యక, వీనులార వాని వేణుగానమును వినక, రెుక యరని మున్నమైన నీవ్రజాల (తెరలో వేణుగానము) అదిగో వేణు గానము వినవచ్చు చున్నది ఆహా!

సీ. విశ్వవిమోహనమైన ♦ వేణునినాదంబు
నరసగంభీరగ ♦ ర్జనముగాఁగ
మహనీయనిర్మల ♦ మందహాసద్యుతి
లలితసౌదామినీ ♦ లతికగాఁగ
దలచుట్టు బాగుగ ♦ దనరుపింఛపుదండ
శైలభేదనశరా ♦ సనముగాగ
కరుణాకటాక్షసి ♦ క్తసుధావర్షంబు
సలిలధారాప్రవ ♦ ర్షంబుగాగ
గీ. జూడనేతెంచు గోపాల ♦ జనమనీంద్ర
చాతకంబులఁదురవస్థ ♦ దక్కఁ జేసి
కృష్ణమేఘంబు బహుళర ♦ క్తిఁ జెన్నొప్పె
విమలబృందావనాకాశ ♦ వీథియందు.

ఈసమయమునందే శ్రీకృష్ణుని సేవింపవలయును (పిల్లవాని ంయ్యేలలోనుంచి నిష్క్రమింపును. పిల్లవాడేడ్చుచుండును.)

(22 అనుబంధము)

ంకన్న—(ప్రవే) ఏందిదీ. పిల్లోడు యెక్కెక్కి యేడత్తుండాడు యిదెక్కడికో పోయింది. దీనికెప్పుడు పొరుగిండ్ల పెత్తనా ల్తోటె సరిపోతుంది. అక్కడనే కూసుంటది. యెంతబిల్చినా రాదు పూకో నాయనా పూకో; మీయమ్మవత్తుండాల్లే యె మీవకేవ్, (పిల్లవాడెక్కెక్కి యేడ్చుచుండ) వూకోరా!

వూఁకోరా! (కోపముతో) సిగ్గులేనిముండ, వొళ్ళు మాలిసి
స్పితే సిగ్గుండాలె. యెన్నిచిట్టినా యెన్నిగొట్టినా పౌరుసం
బ్రతుకెందుకు. నీవుంటే కుక్కయిను సిగ్గుంటది. యిప్పుడాం
దుకు! గానీరానీ నాతమాసచూసిత్తు; (పిల్లవాడు మరల బిగ్గ
రగా నేడ్వగా) యింకేంసెయ్యాలె. యీడియేడ్పు యెక్కు
వైంది. ఆదారాదు. కాసేపు వుయ్యాలయినా వూపిసూ
త్తా (ఉయ్యాలనూపుచు) (పాట) వూరుకోరాకొడక వూరు
కోవేరా నోరు యెండిపోవునో యేమియింకా, హాయ్
వుల్ వుల్ హాయ్ నీయమ్మవచ్చింది యింకయేముందీ. కా
యమ్మ మీావదినె పాలుతాగుదువు హాయ్—యింకయే
ముందీ, యీడెప్పుడు సత్తాడో-నాకుకోపమొస్తేనా నేలకేసి
కొట్టా-చిన్నంగ జెప్పితెయినాలె. వూఁకో వుల్ వుల్ వుల్
హాయ్ఆయీ (అనివూపి) నేనొచ్చి గంటనైపైంది గందా,
యింకా రాలేదు సూశావా; దీన్ని యేమిశేశ్నా పావంవుం
దా? వూపీ వూపీ నాప్రాణం యిసికేత్తావుంది; యిదేగడియ
బుట్టిందో! యింకాశేటకపత్తేనా శిగ్గోశిమెల్లగొత్తాయా
డికైనా. యెత్తే తొందరగా రావొద్దూ పిల్లవాణ్ణి సూసో
వొద్దూ! యింతమాత్రిం తెల్దూ, వూఁకో వూఁకో (ఊపుచు
పాట) యెవణ్ణి మరిగిందీ-యెంతసేపైంది నాప్రానం యిసికిందీ
నాశాతగాదూ హాయ్—యీాళ్ళ సట్టమంతా యింతే
పెండ్లయ్యేటప్పుడే యీాండ్ల మరేద తెల్సింది అంతా యి
ట్లాగేవుంటారా అనుకొన్నంగాని తేకపోతే ఓడసూత్తా
ఉంటానేనైనా యెంత్రంగా వుల్లంగావుందని శేస్కున్నాను
యిన్నాళ్లమట్టి కాపురం శేత్తున్నాముగందా ఒక్కనాడై
నా సుకం గిలిగిందానాకు (పిల్లవాడు మరింత యేడ్వగా)
నాకడుపులో కలిపోతావుంది నానొచ్చేవరకు కూడొండ
మని శెప్పిపోతే నేనట్లా పోంగనే పిల్లోణ్ణి తొట్లో యేశింది.

దా. దాన్ని అటి పోయింది; దానిమనుంచి నాకు జన్వలేదు. శాకిరి సెయ్యకుండ తెప్పను. యేం చేద్దా. యీడి నోరె డి పోతుంది యిదు ఘూర్వల యీడివాళ్ళిం నాసంసారా పాడ్యేటట్టుంది ఉష్ ప్రాకో ప్రాకో. (పాట) పైనబొమ్మను నూకి కాగాడ కోనా. వానివాక సామైనా గర్వదేమిరాహాయ్ పాలిద్చిపోయినా బాగుండుకొండా! యీలోపుగానీవు మెగ్గిరైనపోరా హాయ్, మా పుల్లన్న యింటికెల్లి కాత్తపాలను కొన్నివచ్చి బోశినూత్తా. (పాలుదెచ్చి) యిన్ని పాలు యీడికే. దుగూ. కాసిన్ని నేనుదాగుతా. (తాగి) యింకాళా నాకిన్నైన, యీడిమొగం యిన్ని తాగుతాడు. (మరికొంత తాగి)

పుల్లన్న—(ప్రవేశించి) నోరే యెంకన్న! పిల్లోడికి పాలోయక నువ్వ తాగుతుంన్నా వేందిరా! నువ్వ తాగటానికేనా దాపెట్టింది, నీకే నోరుంవా ఏందే! అంబలి తాగరాదూ కట్టుకొని: నీ పిచ్చొ యింకా రాలేదా?

వెంక—అదేమయ్యా పిల్లోడో నాకు తెల్దు. దానికాటనా కాడతే వొచ్చా. యిందు పాలు తాగ్క మోతే అందాక నాను తాగుతా వాడు. తాగ మోతే నావిమాటావ యేం. యియ్యన్ని యీడు తాగుతాడా!

పుల్ల—యెయ్యనీ; పాలన్ని నువ్వే తాగినా వేంది!

వెక—ఇయ్యిన్ని తాగుతే అంతే సాల్లే; వాడెటు కాదిదే; అది వాడి లిమిట్టి పోతే పిచ్చోడవా యేం. పెద్దోడైతే యీడు నన్ను బతికిత్తాడా అంతా చరిగ్గుంటేనే చరి!

పు—సాల్లే: పాలుబోయ్ పిల్లోడికి, (నరోదని ప్రవేశించు చూచి) ఇద్దోనోయ్ నీపెళ్లాంవత్తుంద.

(శిక్ష అనుబంధము)

వె.—(పాలన్ని తాగినదుముగిద్దా కర్రటుయ్యకొని) అంతకాపడ్డ

దాంక యాడికెల్లావే, నీవు సిగ్గు లేనిమ:ండే; మీవాండ్లంతా యింతే! నిన్నెరక్కపోయి సిసుకున్నా, పిల్లోడు యేడ్సి యేడ్సి నచ్చిపోందు వ్వాపిస్రాపి నాను సచ్చిపోయిన. ఇదం తా సూశి సూశి యీపుల్లన్న సచ్చాపు క కొందుకు వా చ్చావు లంజ కాన, నీఅమ్మ యింతే నీచెల్లెలు యింతే, నీ అక్కయింతే. నువ్వింతే. మీయింటోళ్ళు రెవరు సంసా రం శేశారు! మాయింటికి రావొద్దు వెల్లిపో! సుకింపడి కు లుక్కుంటూ యిప్పుడొచ్చినావు పాలిచ్చిపోవద్దూ?

సరో—నే నెక్కడికిని బోలేదు. గోవిందమ్మబిడ్డ సమర్తాడినది. అం దరుము త్తైదువలు పోవుచుండ నేనుగూడ ఇప్పుడే కడుపు నిండ పాలిచ్చి యుయ్యాలలో పరుండబెట్టి దిబుచ్చి వెళ్ళి తిని. వీని దుంపతెగ వీడెప్పుడు పోయినట్టుచునే యుండు ను. వీనుచానసైన చావడు! కొంచెము సేపల్లే పరుండ రాదా! నీవైన కొంచెమాగి రారాదా? పనిపడిపోయినదని యిప్పుడేవచ్చితిని; యింతలోనే యున్నతిట్లా! మావాండ్లమ ర్యాదయు మీవాండ్ల మరియాదయు సిప్పవారందరికిని తెలి యును నోరుమూసుకొనుము నీచర్య యేమియు బాగున్నది కాదు నేనింక నిక్కడనుండ. నాపుట్టింటికి పంపించు.

వెం—పుల్లన్నా! యింటన్నావా! నువ్వే సెప్పు; ఇట్లా అయితే సంసారంయెట్లా యేకత్తుందో నువ్వే సెప్పు.

పల్ల—సరోజనీ! చరేగాని నీవింతసేపెందు కున్నావే దబ్బునార కా!

సరో—అన్నా! ఇప్పుడే పోయితిని వాండ్రు రానీయ లేదు.

పుల్ల—చరే పిల్లోడికి పాలివ్వు; యెంకన్నా! కొట్లాడుకోకండి అన్నంతినా.

వెం—నాను తిన్ను. దాన్ని తినుమను. అదిముందు తింటేగాని నుందు తిన్ను.

పుల్ల— ఏమర్యా యీ! నీను [illegible] నీమొకడికి [illegible] పెట్టుకోతుం
డి నేనిటికెళ్లా. (చెప్పుడు [illegible] నానిన్నతో)
వారేసుకున్నా! ఇద మోగిపోవుచుగాని దీనికోసు నెన్వగలేన్
నన్నెక్కడికైనా [illegible] గుమ్మానికి [illegible] తాల వేసి
మరియల్లు వచ్చినట్లు [illegible] ఉంది. మల్లొచ్చి తీస్కా. నా
పిల్లా సెప్పనని మాత్రం దానితో సెప్పకు తిమతుంది
వెం— చాలేసువెళ్లిల్లు (పుల్లన్న పోయిన తరువాత) వాసిన్ అన్నం
పెట్టి (తీసి) [illegible] నీను [illegible] నా తెల్పువేసుకో. మ
ల్లీ యాడికైనా పోయ్యేన్ పిల్లగాణ్ణి ఆడించుకుంటూయుం
ట్లోవుండు (వాకిలికి తాళము వేసి నిష్క్రమించును.)
నరో— ఈయన వెడలిపోయెను. కాలసేపటికి గాని రాడు. పిల్లవాఁ
డిప్పుడే నిద్రించినాడు, కృష్ణుని యాజ్ఞప్రకారముగ నిప్పు
డే భుజించి యలంకరించుకొని తత్సన్నిధి కరిగెద (అట్లుచేసి
తెల్పు రాకుంటచే) ఇదేమి చిత్రము! కవాటమురాకున్నది
పోవుచుఁ తాళము వేసెను గాఁబోలు [illegible] కెట్లు పోవుదును
హా! కృష్ణా! జగన్నాయకా! నామనోనాయకుండవగు నీద
ర్శనంబు జేయుటకై యిట్లు దుఃఖించుచున్నదాన. ఇట్టిచో
నీవు గాక [illegible] కెవ్వరు దిక్కు? హా! యదుకుల కమలాకర!
ప్రభాకరా! హా! వల్లవిజన మనోధనచోరా! రక్షింపుము
రక్షింపుము..... నామనోరథ మీడేర్పుము. అనన్యసులభమగు
నీదివ్యమంగళ విగ్రహముతో నొకసారి నానేత్రములకుఁ గ
నిపించి ధన్యురాలిని జేయుము.

సీ. ఏమనేశ్వరు [illegible] ॥ లిప్పటి గప్పినమాయ గప్పగా
నోపక పాతివ్రత్యమున ॥ నుండుమహాత్మ! యట్టిపను
ద్రీపకళత్రసమూహ [illegible] ॥ ధీజనరక్షణ వర్తికిందనూ
[illegible] రుమువాయు మిర్రికిడను ॥ దారిదపోధనచక్రవర్తికిన్.

స్వామీ! మాపూర్వపుణ్యం బెట్టిదో కాని యీకులంలో కేశ్వరుడవైన నీతో మాటలాడుచు నాటలాడుచు నిరంతరంబును స్వేచ్ఛావిహారంబున క్రీడించుచుంటిమి. బ్రహ్మాదులకైన నిట్టిభాగ్యము చేకూరునా? భాగ్యమన్న గొల్లలదే భాగ్యము. అదృష్టమన్న గొల్లలదే యదృష్టము. స్వామీ! నీదివ్యమంగళ విగ్రహమును సందర్శించి యేతరుణి వరింపకుండును. నీవాగమృతము గ్రోలియే కామినివిరహాగ్ని బాధింపబడకుండును! నీవేణుగానంబును విని యేసుందరి కందర్పుని బారింబడకుండును. హా! కృష్ణా!

సీ. నీపాదకమలంబు ♦ నెమ్మిడగ్గఱఁగాని
తెలివిపోవగఁ బా ♦ దములురావు
నీకరాబ్జంబులు ♦ నెరినంటితివగాని
తెక్కినపసికి ♦ హస్తములురావు
నీవాగమృతధార ♦ నిండుగ్రోలఁగఁగాని
చెవులన్యభాషలు ♦ సేవినవు
నీసుందరాకృతి ♦ నియతిజూడఁగ గాని
మాధవ వస్త్వంపోలఁ ♦ జూన్కికలు
గీ. నిన్న కాని వలుగ ♦ నేరవు మాజిహ్వ
లొల్లననుచుఁబలుక ♦ నోడవీవు
మామనంబులెల్ల ♦ మఱపించునోఁగిరి
తేమిసేయువార ♦ మింకఁగృష్ణ!

ఆహా!

ఉ. కుండలదీప్తగండమును ♦ కుంచితకుంతలఫాలమున్, సుధా
మండితపల్లవాధరము ♦ మంజులహాస విలోకనంబునై
యుండెడునీముఖంబుగని ♦ యుండగవచ్చునె మన్మధేక్షుకో
దండవిముక్తబాణముల ♦ దాసులమయ్యెద మాదరింపవే

అని సాష్టాంగ నమస్కారము జేయుచూని)

వరో — ఆహా! ధన్యాలమైతిని

ఉ. ఏవిభు పాదపద్మములు ♦ నెన్నఁడు నెవ్వరు ... లేని పెం
ద్రోవజగిం జూట్టెబుడ్ ♦ గోపా! నీరుదేము టంబ్రహ్మా
దావృత మద్య ... నా కృ ♦ ... కొందరె మనోరథంబునీ
సేవబవిత్రిభావమును ♦ ... దేశీరము నేనుమాధవా.

(కృష్ణుండు మనోజని గానగి ... కొని భూమిలోనికిఁ గొంపోవును)
(తెరవ్రాలును)

రంగము:—నందుని గృహాంగణము)
(నందుడు, గోవిందుడు, కృష్ణుడు, మఱికొందఱు గొల్లలు)
(ప్రవేశింతురు)

నందుఁడు— గోవిందా! అయుగ్నవదు తేపినా?

గోవిం— అవును తేపి,

కృ— తండ్రీ? యేమియున్నదము?

నం— కృష్ణా! మేము ప్రతి సంవత్సరము నింద్ర యాగమును చేయుదుము.

కృ— అదిరేపి వచ్చునా యేమి,

గో— అవును. అందువలననే మీతో నాలోచింప వచ్చితిమి.

కృ— (వినయముతో) ఇందఱు పెద్దలుండ నేనెంతవాఁడను. అయిన నీయాగముఁ జేసిన నేమిఫలము? యెవ్వఁడు ప్రభువు? వయే సాధనములు గావలయును?

నం— ప్రభువు దేవేంద్రుఁడు. అధికారి మేఘుఁడు శక్తికొలఁది దధిక్షీరాదులు సాధనములు. దీనిఫలము వినుము,

గీ. మఖమునేఁ జూచి వజ్రి ♦ మదిసంతసించును
వజ్రిసంతసింప ♦ వానగురియు
వానగురియఁగనవు ♦ వసుమతి బెఱుగును
కసవు మేసి ధేను ♦ గణము బ్రతుకు.

క. ధేనువులం బ్రతికె నేని
మానవు ఘనమైన పాడి ♦ ముందలగలుగ

మానుగను బాడిగలిగిన
మానవులుమనుటకు వనిసి • మనుదురు కృష్ణా!

కృ—తండ్రీ! నీవు సర్వజ్ఞుండవు. నీకు నేను జెప్పునంతటి వాడనుగాను కాని, సమస్తమును గర్మము వలననే గలుగుచున్నది ఎవరు బ్రతికినను గర్మమువలననే గాని యీయింద్రునివలనగాదు మీరీ యింద్రుండే కారణమని యనుకొనుచున్నారు. ఈశ్వరునికైనను గర్మమును దాటుటకు వీలులేదు ఇంక నీయింద్రుండెంత

నం—కుమారా! నీమాట లేమో విచిత్రముగా నున్నవి.

కృ—ఇందు విచిత్రమేమియు లేదు, అందఱును బాగుగ నాలోచింపుఁడు. సత్వము, రజము, తమము, అనిగుణములుమూడు. అందు రజోగుణంబున జగంబు జన్మించును. రజోగుణప్రేరణముననే మేఘములు వర్షించును. వర్షముచే బాడిపంటలును వానిచే బ్రజావృద్ధియు నగును. అంతియె కాని యీయింద్రుఁడేమియుఁ జేయఁజాలఁడు. నిష్కారణంబుగ నితని నారాధింపనేల? పశువులకుఁ బర్వతంబులకు నుత్సవము జేయుటయుంచిది. ఇదియునుంగాక ఇంద్రుఁడు దానికే గోపించునని తలంతురేమో?

శా. కోపింపన్ బనిలేదు శక్రునికిఁ దా • గోపించు గాకేమి సం
క్షేపంబయ్యెడి దేమి? పట్టణములు • గ్రామంబులున్ దేశముల్
వ్యాపారంబులు మాకుఁ బోయెనికి? • యారణ్యభాగంబులన్
గోపత్వంబున నుండుచున్ మనకు సం • క్షోభింపఁగా నేటికిన్.

ఈయాగము నాకును సమ్మతమే కావున,

శా. గంధాలంకరణాంబరావళులచేఁ • గైసేసియుష్టాన్నముల్
బంధుశ్రేణియు మీరలున్ గుడిచి యా • భూపారతిన్ వేడుకన్
సంధిల్లన్ గిరిగోద్విజాదుల కను • స్వారంబు గావింపుఁడో
జం ధర్మం బని తోఁచెనేని జనకా? • జన్మంబు ధన్యంబగున్.

న—కృష్ణా! నీవు చెప్పినది బాగుగనేయున్నది. అట్లే చేయుదము
(అందరు నిష్క్రమింతురు)

---

౭ రంగము:—అరణ్యములో గోవర్ధనపర్వతము.

(కొందఱు గోపబాలకులు ఆవులను దోలుకొని వత్తురు. తర్వాత గోపబాలకులు వంటకట్టెలను బుచ్చుకొని వత్తురు; పిమ్మట గోపికలు పెరుగు, పాలు, మీగడ, నేయి, వెన్న, మొదలగు వానిని కుండలలోనుండి నెత్తిపైఁ బెట్టుకొని వత్తురు. కొందఱు గోపబాలికలు దుత్తలను జేతఁ బట్టుకొని వత్తురు. కొందఱు రామభజన చేయుచు వత్తురు. కొందఱు పరిహాసము లాడుకొనుచు వత్తురు.)—

1 గో—కిట్టయ్యా! కిట్టయ్యా! దండాలు.

2 గో—నాను గూడ పెదతా నా కిట్టయ్య యెత్తిగోల్లోడు కాద్రా దేముడ్రా, కిట్టయ్యా! దండం సామీ,

కృ—(వేణువును వాయించుచు వారి నడుమ నాడుచుండును. పిల్లలందఱు గొంగడు లెగురవైచుచు నాడుదురు. కొందఱు తాళములు వాయింతురు.)

3. కిట్టయ్యా! యేందయ్యా మార్నావు యిది. యీపాటొద్దు యింకోటి పాడు. అయ్యాల పాడితివే అది పాడు. (కృష్ణుడట్లే పాడును.)

4. బాపనయ్యలు చెవులు గింగురు మనేటట్టు యేందిరా అట్లా అరుస్తారు.

౫. నీ యెత్తిగోల? అర్థంగాదురా; మంతరాలు మంతరాలు.

౬. మంతరాలు వత్తుండారూ! నేనేందో అనుకొన్నానా; యీ యయ్యాల బాపనయ్యల రొట్టె నెయ్యిలో పడిందిరా. (బ్రాహ్మణులు పుణ్యాహవాచనము చేయుదురు.)

6 ఇదిగో, యయ్యా శ్యామసుందరా! నైవేద్యమిత్తు. ఇక మాట్లాడక వెళ్లిపో. (బ్రాహ్మణులు సత్కారములు పొంది నిష్క్రమింతురు.)

కృ—ఓగోపగోపికలారా! పశువులకుఁ బసవు బూసి మీరందఱును మీమీశక్త్యనుసారముగ నీపర్వతమును బూజింపుఁడు.

గో—సిత్తం సిత్తం (అని, తాము తెచ్చిన పదార్థము లన్నియుఁ బర్వతము ముందు బెట్టి పర్వతమున కెదురుగఁ బశువులను దెచ్చి నిల్చెదరు. గిరిపూజ చేయుదురు.)

కృ—(తనలో) నేను వీరందఱును నమ్మించితిని. ఇంద్రుని గర్వమీ నాఁటినుండి తప్పక నశించితీరును. (ప్రకా) ఓబాలకులారా! అబాలవృద్ధంబుగా నావాక్యములు శ్రద్ధతో నాలకింపుఁడు. మన మీనాఁడెంత భక్తిశ్రద్ధలచేత నీపర్వతము నుబూజింతుమో యంత పాడిపంటలు గల్గి సుఖించెదము. కావున గొంచమైన దాచుకొనక పెరుగు, చల్ల, మీగడ, వెన్న మొదలగు మీమీపదార్థము లన్నియు నిట నునిచి మీరందఱును జాటునకు బోండు నేను నివేదన జేసెదను.

అందఱు—సిత్తం సిత్తం (అని అట్లు చేసి చాటునకు బోదురు)

కృ—(వేదికతోం చూచుచు) ఎవ్వరును లేరుగదా, (మరలజూచి) ఎవ్వరును లేరు. ఇంక నాలస్యము చేయఁగూడదు. ఈపదార్థము లన్నియుఁ ద్వరగా భుజింపవలయు. (అంతయుఁదిని) ఓహో! గోపికాగోపాలకులారా! మీరందఱును ఇంక రావచ్చును.

గో—వచ్చి పదార్థములు లేకుండుటఁ జూచి కిట్టయ్యా! మీగడ, అన్ని యేయీ?

కృ—(నవ్వుచు) ఈపర్వతము కామరూపి; మనమొసంగిన పదార్థమంతయు భుజించుటచే మనయెడ సంపూర్ణానుగ్రహముఁ జూపె ననుట నిశ్చయము. ఇఁక మనకు, మన పశువులకు

మన సస్యములకుఁ దప్పక శుభమగును. కావున మీరందఱొక్కమారు దీనికి సాష్టాంగనమస్కారముఁ జేయుఁడు (అట్లు చేయఁగా) ఇంక మనమందఱకుఁ జని కొంచెము విశ్రమింతము రండు. (అని యందఱు తమతమ చోట్లకు బోవుదురు.)

(తెరలో)

ప్రళయప్రవర్తకంబులగు నోసంవర్తక మేఘంబులారా! నా యాజ్ఞ వినుఁడు.

శా. ఉద్యత్స్వాపద నమ్ర సంగతనయో ♦ ద్యోగంబునన్ గొల్లలై
మద్యాగంబు విసర్జనీయ మని గీ ♦ ర్మర్త్యుల్ వడిన్మీఱ రా
విద్యుద్వల్లులఁ గప్పి గర్జనములన్ ♦ వేధించి గోవుల్ జనుల్
సద్యోమృత్యువుఁ బొందఁగాఁ గురియుఁడీ ♦ శౌర్యంబవార్యంబుగన్

(గొల్లరపైనను గోవులపైనను రాళ్ళు పడును)

1. గో—ఏం దబ్బ్ రాళ్ళు పడుతుండయే యోరన్నా! యిదేంది రా సామీ? నోరైగా యేత్తు. వాగా యేం గాశారం

2. గో—యీ గోళ్ళు సగోళ్ళు దారెశా?

3. గో—పైనుంచి పడుతున్నట్టున్నయి రా.

4. గో—యిదే దో గాశారం సుట్టుకున్నట్టుంది సూత్తే

5. గో—యెన్న డిట్ట లేదే యిదేంగబ్బా యిట్లా రాళ్ళు పడుతుండై.

1. గో—వారోరేవ్, నా బుఱ్ఱ యెగిరిందిరోయ్—మాలచ్చుంపిల్లగాఁడు బద్దరం: గొంకళ్ళిమును గెయ్

2. గో—ఓ రెంకన్నో రెంకన్నా! నీమీదపడుతుండాయి రా రాళ్ళు ఆసెట్లల్లో యేడైనా వున్నదేమో సూడండిరా సూడండి.

3. గో—అరే మబ్బు కమ్ముకొని వత్తావుంది. చీకట్లు పడుతుందయి

4. గో—అబ్బ సత్తినాన్రొయిత్తన్నా. బుఱ్ఱమీఁద రాయివడ్డది అబ్బా—అబ్బా—ప్యానం అన్న ముట్టిఁదిరా.

5. గో—ఆపు లంబే అని అరుత్తుండమురా, పాపం యిదేందో మన సావుకే వచ్చింది.

1. —లేకపోతే మామూలు వదుగోడిలిబెట్టితే యిందయ్య ఊరుకుంటాడు; నల్లాయనమాట యిన్నాం; యింత గాశారం బెట్టింది.

2. ఇది అలోచిచ్చాల్చినమాటే; ఇందయ్య కోపగించుకొని రాళ్ళవర్సాలు గురిపిత్తుండాడు. ఇంక సత్తాంపా, అహో కొట్టు పోయినోరి పిల్లగాళ్ళు మాత్తరం ముందు సత్తారు ఇంకే బతుకు. మెనడిదారి వాడిదే యెంపరువులు? యెంమెకు వులు. యెంతాళ్లు, యెంతాళ్లు, కళ్ళు సిర్రి సిర్రిలో బడు తుండయి. ఇరంత గోనోడమ్మ కొంపలు పెట్టిండే; అకిట్టయ్య యీ పాలయ మెక్కడైనా వున్నదేమో. కేకెయ్యండి పలుకుతాండేమో?

గొల్లలు అందరు—ఒకిట్టయ్యా! కిట్టయ్యా! కిట్టయ్యా!! ఓహూవ్!!!

1. ఇంటి కప్పుడే మల్లుండాలె యీమబ్బు కట్టుంది సూసింబటే ఉపాయం వుండలె అయానడగ్గర; సూశావ్ పలిబిన్నపోలేదు.

గొల్లలు—ఓ దొంగకిట్టయ్యా! దొంగకిట్టయ్యా!! దొంగకిట్టయ్యా!! ఓహూవ్!!!

కృ—(విని తనలో) ఓహో! తన కర్పించలేడని యెంచి దేవేంద్ర వైభవంబున నొడించి కన్నులు గానక పురందరుఁడు నోఁగులే ని యీసాధుజనులను బాధించుచున్నవాఁడు. అవ్వగా! వీని మదం బడంచెద. (అని కొనగోర బిగించి యెలుగెత్తి) ఓహో! గోగోపగోపికాజనులారా! భయంపడకుఁడు. భయం పడకుఁడు.

చ. కలఁగకుఁడీ ఘనాఘనములు ♦ గంపమునొందకుఁడీ మహేశ్వరుల్
తలఁగకుఁడీ సమీరకులు ♦ తక్కినవారలు జాలవానచే
నలఁగకుఁడీ, పశువ్రజము ♦ నక్కటునక్కట నిల్వనీకుఁడీ,
మెలపున నీనగేశ్వరుఁడు ♦ మేలొసఁగన్ గరుణార్ద్రచిత్తుఁడై.

గొల్లలు—కిష్టయ్య పిలుస్తున్నాడు రాండి రాండహోంయ్. చేతులు చేతులు బట్టుకోండి, కిష్టిగాడు, చెట్టు, భామ, రాయి, రత్న సూరి మందోడు సెప్పుతూ వాలె.

కృ—ఇదిగో! నేనీ పర్వతంబు నెత్తి పట్టుకొనియుండెద గోపులారా—గోపికలు గోపాలకులు—ఆబాలవృద్ధంబుగా నెల్లరును దీనిక్రిందికి వచ్చి నిలువుఁడు. (అని చిటికెన వ్రేలితోఁ బట్టి యెత్తును.)

1 గో—వాఁకేన్ గుట్టక్రిందికి మోతినా గుట్టొదలిపెట్టితే అంతా అణిగిసత్తాం, దూసావు అబద్ధం అనావు నిజం

కృ—ఓహో! గోపాలకులారా! ఒక్కరును ధైర్యము క్రిందికి రారేమి.

శా. బాలుండీతఁడు కొండదోడ్తన మహా ♦ భారంబు సైరింపఁగా
జాలండోయని దీనిక్రిందనిలువర్ ♦ శంకింపగా బాల దీ
శైలాంభోనిధి సంతుసంయుతధరా ♦ చక్రంబు పైఁబడ్డ నా
కేలల్లాడదు, బంధులార! నిలుఁడీ ♦ క్రిందన్ బ్రమోదంబునన్.

గొల్లలు—ఇంక భయం లేదు, కిట్టయ్య మొంత దయిర్యం లేకపోతే సుమాగుస్టెత్తుతాడట్రా—రాండి రాండి మనకు భయం లేదు. (అని అందరులోనికిపోయి) అరె అరే, వాదిలి పెట్టుతున్నట్టున్నాం! ఓహో! సత్తాం సత్తాం ఆలస్యం పెట్టండి (అందఱు అట్లు చేయుదురు. కొంతసేపు వర్షము ఘోరముగ గురిసి వెలయును.

కృ—ఓహో! గోపకులారా!

క. ఉడిగెను వానయు గాలియు
విడిచెను నడుమెల్లఁ బోలవ ♦ వందలిగిరే, కొం

ఉడుగుచునుండెర వెఱలుచు
కోడుములు కోడెంపుష్టి సకులు • కోపులుమీరఁగ

గొల్లలు— (ఇప్పటికివచ్చి కృష్ణుఁడున్నందు యెల్లాగైనా నట్టాం, కొంత సేదదీరినాం సామీ, (అని యుద్ధమున విస్మయింతురు కృష్ణుఁడును నవ్వుచుండును.)

ఇంద్రుఁడు— (ప్రవేశించి పాదములఁబడి) స్వామీ! పురాణపురుషా

(24 అనుబంధము.)

మ. నిను బ్రహ్మాదులెఱుంగలేరు జనకా • విష్ణుండ, లోకత్రయా
వనదుర్వారనగరిష్ఠుండఁగ, విపులను • రైశ్వర్యభూయిష్ఠుఁడఁగ
వినయత్యాగ వరిష్ఠుఁడఁగ, గుణాగ • ర్వ్యాత్రేష్ఠుఁడఁగ; దేవ! నీ
ఘనలీలావిభవంబు పెంపు దలియం • గా నెవ్వఁడఁగ నర్వదా,
మఱియు నోఁజగన్నాయకా!

శా. నీసామర్థ్యమెఱుంగ మేఘములచే • నిర్ఘోషమునఁగ భీషణా
గ్రాపారంబున ముంచితిఁగ నాఘము నా • కై పల్లవుల్ సేయరం
దోసర్వేశ! భవన్మహాత్వమున నా • యుద్యోగముల్లమ్మ నీ
దాసున్నను కృతాపరాధుని గరుణన్ • రక్షింపవే మాధవా!

కృ— మంచిదిలెమ్మి, సాధువుల కెన్నఁడు నిన్నుసేయకుము, పోయి రమ్ము

ఇం— చిత్తము (అని మరల నమస్కరించును, అందఱు నిష్క్రమింతురు)





శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

సంగీతకృష్ణలీల



పంచమాంకము.

రంగము:— బృందావనము.



అక్రూ — (ప్రవేశించి) ఆహా! ఏదచుచు

ఉ. ఎట్టితపంబు నేఁ బడెఁ? • నెట్టిచరిత్రము లబ్ధమయ్యెనో
యెట్టిధనంబు కృష్ణలకు • నిబడెనో తొలిజామునందు, నా
యట్టివివేకహీనునకు • నాదిమునీంద్రులు యోగదృష్టులం
బట్టగలేని యీశ్వరుని • బ్రహ్మమయుఁ హరిఁజూడఁగల్గెడిన్,

యోచించినచూడ పరమభాగ్యుడైనను కంసుఁడు నాకు మహోప కారమునే గావించినవాఁడు. ఎలయన

ఉ. శూరులు దోల్లియేవిభుని • శోభితపాదసరోజభావనం
జేరి భవాంధకారములఁ • జిక్కక దాటుదు రట్టిదేవునిన్
వైరముతోడనైన విలు • వన్నను బంచి శుభంబు నేసెని
ష్కారణమైనస్నేహమునిడె • కంసునిబోలు సఖుండుగల్గునే!

(విచారించి) ఇంతవఱకును నాపుణ్యవిశేషము బాగుగనే యున్నది. కాని, రేపటివిషయముననే విచారమగుచున్నది.

సీ. ఇతఁడె కాఁడె నను చేఁబట్టి కేలఁ ♦ కోరి పసిపెంచినాఁ
డతి దుష్టుండగు చాణూరు నొసలు భూ ♦ భారమగు గర్భహృత్కథ్యసం
గతుండౌ బంధకులఁ బొడిసి నన్ను సుజను ♦ నాఁటికి నేఁడె యెట్టి
స్తుతిగావించునో యేకీడు యిటు బల్కునో ♦ నాభాగ్యమెట్లున్నదో!
(లేచి) అదిగో! ఘాతుకక్రూర జంతువులవలని భయంబున
చూచుచు ముసలిగొల్లలు పరుగిడుచున్నవారు (నడిచి)
పచ్చికను మేసి పిచ్చులవిగో గోగణంబులవిగో విహరించుచున్నవి
(మఱియొకవైపు జూచి) అల్లదిగో గంభీరస్వనములతో రంకెలువే
యుచు వృషభజంబులు నడగొండలవలె నడచుచున్నవి.
గోపబాలకులదిగో! పాటలు పాడుకొనుచు గోవులను గాచుచున్న
వారు. ఇంకను సందేహమేమి?

మ॥ అలకభ్రాజితమై సుధాంశునిభమై ♦ శోభప్రభోద్దామమై
జలజాక్షంబయి కర్ణకుండలవిరా ♦ జద్గండమై యొప్పు యా
జలజాతాక్షు ముఖంబు నూడఁగలుగున్ ♦ సత్యంబు వో నాకునా
వల దిక్కేగుచునున్న యీ మృగ ♦ వ్రాతంబు రీతోవరున్.


ఆహా!

ఉ. మాపటివేళ నేనుజని ♦ మాధవుపాదసమీపమందు దం
డాపతితుండనైన నతఁ ♦ డాశుగ ఫాలభుజంగ వేగనం
తాపితభక్తలోకభయ ♦ దారణమైన కరాబ్జ మూఁదఁగ్
మోపి హసించి నాకభయముం గృపతో దుఱ నీయకుండునే.

ఇంక నిచ్చట నాలసింపనేల? త్వరగా బోయి సందర్శించెదఁగాక.

(నిష్క్రమించును)

రంగము-అరణ్యము.



(అక్రూరుఁడును రామకృష్ణులును ప్రవేశింతురు)

కృ — అక్రూరా! భయము లేదు. మన మీనాఁడే మధురాపురమున
కరుగఁగలము ఇంతకును గంసుఁడు మమ్ము హింసింపనెంచె
నుగా!

అక్రూ—ఒకవిధముననా, పరమమూర్ఖుఁడు కావుననే భవన్మహామ
హిమను గుర్తింపక పూతనాదుల నంపి విఫలమనోరథుఁడై
యింతలో నూరకొనక చాణూరముష్టికాసురులను నియ్మవధం

ప—అయ్యో! నేనెంతపాపపుమాటనాడితిని.

కృ—(నవ్వి) అక్రూరా! తప్పులేదు చెప్పుము.

అక్రూ—నియమించి ధనుర్యాగము చేయుచున్నాడు. నీవుపోయిరామగ్ర
జ్ఞులదోడ్కొనిరమ్మని నన్ను బుత్తెంచెను; ఈధనుర్యాగము
మీయాగముకై కల్పింపబడినదే గాని వేఱుగాదు. దేవా!
నాకు భయముగుచున్నది. ఆకంసుఁడు మహాక్రూరుఁడు; కాల
సర్పము. వానిబారిబడకుండ నెట్లు నీవీమహావిపత్సముద్రము
నుత్తరింతువో?

కృ—(చిఱునవ్వుతో) ఏమియు భయములేదు. అదియంతయు నీవు
చూచుచుందువుగదా? కాని యడిగినదే యడుగుచుంటివని
విసుఁగు జెందక యింకొకమారు చెప్పుము.

మ॥ నెలకి నేఁడిక్కడ నీవురాగ వగతో ♦ నీకోడనేమైననా
కెఱుఁగంజెప్పుమటంచు జెప్పరుగదా ♦ యేమందు రావార్తయే
తెలుగు లేదని డస్సిరో వగచిరో ♦ దీనత్వముం జెందిరో
నెఱుతో నాతలిదండ్రు లెట్లుండిరో ♦ విన్పింపు మక్రూరకా.

అక్రూ—(దుఃఖముతో) ఏమనిచెప్పుదును? కడుంగ కృశించియు
న్నవారు. నేను నా ప్రయాణము నెఱింగించి కుశలంబడుగ,
పోయిరమ్మని దీవించియు నిన్ను గంసుని బారిఁబడకుండ నె
ట్లయినజేయుమనియు నాచిట్టితండ్రి కుశలంబుగ నున్నశాశ్వ
తకారాగృహవాసముపైతము మాకానందదాయకమనియుఁ
జెప్పిరి.

కృ—(నిట్టూర్చి) అయ్యో! నేనెట్టిపాపాత్ముఁడను; అక్రూరా!

క॥ జననీజనకులవృద్ధులఁ
దనయుల గురు విప్ర సాధు ♦ దారాదులనే

జనుఁడు ఘనుఁడయ్యె ప్రోవక
వనరుహ జీవన్మృతుఁడు ♦ వాఁడు ధాత్రిఁ

నా జననీజనకుల నెన్నఁడు సందర్శింతునో? ఎన్నఁడు వారు కష్టములనుం
డి విముక్తులగుదురో! అక్రూరా! రథము వేఁగా గొనుము.

అక్రూ — చిత్తము. (తోలును తెరయెత్తగా కాళిందినది యగపడును)
మహాభాగులారా! మీరిందే యుండుఁడు నేనీ కాళిందీనదియం
దిప్పుడే స్నానముఁ గావించి వచ్చెదను. (అని రథము దిగి నదిలో
విధివిధానముగా స్నానముఁ జేసి ఆశ్చర్యముతో) ఆహా! ఏమి
ది? ఈ జలమున బలరామకృష్ణులు సాక్షాత్కరించియున్నవా
రు. అత్యద్భుతముగానున్నదే! వీరు రథమధ్యమున గదా యు
న్నవారు? ఒకవేళ రథము దిగి వచ్చియున్నవారేమో చూచెద
గాక (అని రథముపైనున్న రామకృష్ణులఁ జూచి) ఆహా! నా కే
మియుం దోఁచకున్నయది. రామకృష్ణులు రథముమీఁదనే యు
న్నవారు. మొదట వీరిని రథముపైఁ జూచితి. పిమ్మట నదీజల
మునం జూచితి. మరల రథముపైఁ జూచితి ఇప్పుడు తిరిగివీ
రిందున్నవారు. మనోభ్రమముగాదుకదా! అయిననిందు ము
న్గిచూచెద (మునిఁగి ఆశ్చర్యముతో లేచి) ఆహా! ఈనాఁడు
నా నేత్రయుగ్మ మెంతపుణ్యము గావించెనో!

సీ॥ ఆభోగిభోగ ప ♦ ర్యంకమధ్యంబున
పలనొప్పు పచ్చని ♦ పటమువాని
మేఘంబుపైనున్న ♦ మెఱుఁగుచందంబున
నురమున శ్రీదేవి ♦ యొప్పువాని
మునరు తేటులు దివ్య ♦ ముఖచతుష్కముగ
తనయుఁడా జెలిసి బొడ్డుఁ ♦ దమ్మివాని
కదలిన బహునాద ♦ క్రమవిశేషంబుల
రవముసూపెడినూపు ♦ రములవాని

గీ. జలజగర్భరుద్ర ♦ సనకసనందన
సద్ద్విజామరప్ర ♦ శస్యమాన

చతురుఁడై నవాని ♦ సౌందర్యఖ్యాతైన
వానినొక్క పురుష ♦ వర్యుఁగాంచె.

ఈపురుషుఁడు నన్నుగన్న తండ్రి నాచిన్న కృష్ణుఁడుగాని యితరుఁడు గాడు (అనిసాష్టాంగ నమస్కారముగావించి లేచి చేతులు జోడించి) దేవాదిదేవ! నారాయణా!

దండకము

శ్రీ మానినీమాన చోర శుభాకారా! వీరా! జగద్ధేతుహేతి ప్రాకారా! సమస్తంబు నస్తంగతంబై మహాలోలకల్లోల మాలాకులా ఖిలపాథోనిధిం గూలఁగా బాలకేళీగతిం దేలి నారాయణాఖ్యం బటు ఖ్యాతికెక్కెం భిల్లు నీనాభికంజంబులో, లోకపుంజంబులం బన్ని విన్నాణి మన్నయాంబన్ము గుత్పన్నుడయ్యెంగదా? పావకాకాశవాతావనీ వార్యహంకార మాయామహామానసాదుల్ హృషీకావలుల్ లోకముల్ లోకబీజంబులున్ నిత్యసందోహనై నీమహాదేహమందుల్ల సించుం బసించున్న శిచుల్ జడత్వంబు లేకాత్మలై యొప్పనీయొ ప్పిదంబెల్లనో శెల్లఁగైల్లన్ విచారించు వారెంతవారెంతవారైన మాయాదులౌ మాయలోఁ గూడి క్రీడించు లోకానుసంధాత యాధార నిర్ణేతయై, నీకళా రాశికిం గొందఱంభోజగర్భాదు లధ్యాత్మలందుం నధిభూతంబులందున్ ననేకాధి దైవంబులందున్ సదాసాక్షివై యుండెదంచుం, దదంతర్గతజ్యోతి వీవుండవంచుం, ద్రయీపద్ధతిం గొందఱింద్రాది దేవాభిధానంబులన్ నిక్కుడొక్కండవంచున్. మఱిం గొందఱాయూథ కర్మంబులందుంచి సంసారముం ద్రెంచి నిస్స్వస్తులై మించి విజ్ఞాన కల్పుండవంచున్ మఱి పాంచరాత్రోను సారంబుగా దన్త్రయన్త్రంబుతోఁ గొందఱీ వాత్మవంచున్ మఱి గొందఱా వాసుదేవాది భేదంబులన్ నల్వురై చెల్వుపాటింతువంచున్, మఱిన్నీవు నారాయణాఖ్యుండ వంచున్ మఱింబెక్కు మార్గంబులన్ నిన్ను నగ్గింతురెగ్గేమి యోజుల్ వయోరాశినే; గానులై కూడుకొన్నట్లు, విశేషంబులెల్లన్ విశేషంబులై డిందు నీయంద

సూనంబు లీనంబు తానేక రాకేందుబింబంబు కుంభాంతరంబాంబులం
బింబితంబైన వేఱున్నదే యెన్ననేలా? ఘటాంతర్గతాకాశముల్
దద్ఘటాంతంబులం దేకమౌ రేఖ లోకావధిన్ నీకనేకాళిం బోక యే
కాకివై యుండిదీవా! కృశానుండు నెమ్మోము సోముండు భానుండు
కన్నుల్, లతానాలముల్ రోమముల్, గాలి ప్రాణంబు బాహావల్లు
రేంద్రు, ఖ్యానంబు, గ్గదంబు, ల్లనభోవీధి నాభిప్రదేశంబు, శైలంబు
గళ్ళున్నమేహంబు, లంభోజగర్భుండు గుహ్యాంబు వర్షంబు వీర్యాంబు
నాకంబు మూర్ధంబు, గానే మయున్న నీమేనిదండ, న్బ్రహ్మా జాత
గర్భాండము ల్మ్రాడితో దుంబరానోకహానేకశాఖా ఫలాపూరితా
నంతజంతు ప్రకాండంబు వీలం బ్రసిద్ధోదరాశిస్థ జంతుప్రకారంబు
గా నిండియుండు న్మహాకూప నీరూపముల్ వెగ్గలంబుగ్గడి పన్లయాం
భోధిలో మీనుమేన న్వేదోద్ధ న్నిరోధించి సాధించి యున్వేధకు న్వేద
రాసిం బ్రసాధింపవే దుగ్ధపక్షేకైటభ శ్రీమధుండక్రివ్ర మొత్తవేయ
త్త వేమందరాగంబు రాగంబుతో గూర్మవై ధరిష్యాదివై పంది
వై మేదిని న్మదికిందోడ్చి దోషాచరుల్ గొమ్ములన్ గ్రుమ్మి జిమ్మి
చుంగృపన్వేత్రిన్వేఘోరవైరిన్ నృసింహాండవై దండిపై దండివై
రోచనుం జూచి యాచింపవే పెంపవే మేను బ్రహ్మాండమున్నిండబా
ఉండవై రాజకోటిన్వి పాటింపవే రాజవై రాజలింబాన్వకై దుర్మ
దాదిన్విదారింపవే నొంపవే కూరులవ్యాపు జేపాది దూపంబులన్
శుద్ధబుద్ధుండవై వైదాంతిదా రాంత రంగంబులన్నింత రంగంబులుం
గాగరంగింపవే పూపపిపింపవే కల్కిమూర్తింబ్రవర్తించి నిన్నన్న
నేనెవ్వడన్, నన్న మాయావిపన్నున్ విషణ్ణుం బ్రపన్నుం బ్రపన్నుం
డవై ఖిన్నతం బాపి మన్నింపవే పన్నగాధీశతల్పా కృపాకల్ప వందా
రుకల్పానమస్తే నమస్తే నమస్తేనమః

మ. కలలం బోలెడి పుత్త్రమిత్త్రవనితా ♦ గారాదిసంయోగముల్
జలవాఃఛ్ఛారతి నెండమావులకు ♦ నా ♦ సల్పేయు ందంబు న్

దలతున్న దృశ్యము నందు మోఘమగు వృథా ♦ తత్త్వజ్ఞుఁ డన్నారు నీ
విలసత్పాదయుగంబు చూపి కరుణ ♦ స్వస్తిం పులస్త్యపతే

(అని మరల నమస్కరించి చూచి) ఓహో భగవానుఁడు శ్రీకృష్ణుఁ
డయ్యె నింక నేగెద (అని పది యుండి కృష్ణుని చెంతకు వచ్చును.)

కృ — (నవ్వుచు) అక్రూరా! కాళిందీప్రవాహము సమీపంబునను
న్న నీ తలయాలసించితివేమి? అందు నీకేమైనఁ జోద్యములు
గానంబడియెనా యేమి?

అక్రూ — (దోసిలి యొగ్గి వినయముతో) దేవా!

క. నీ కానలేని చోద్యము
లే లోకములందు జెప్ప ♦ రీశ్వర! నీటన్
నేలన్నింగిని నున్నవే
నీలో జోద్యంబులెల్ల ♦ నెగడె మహాత్మా.

నీ మహిమ మంచి దృశ్యము గదా! ఇంకఁ ద్వరగా బురమున కరుగుదము
(అని రథము నెక్కి దోలును అపటీక్షేపమున మధురాపట్టణము గనంబడును
స్వామీ! మధురానగరమున కరుదెంచితిమి. ఈదాసుని గృహమున
కు విచ్చేసి పవిత్రము జేయుఁడు.

కృ — కంసుని వధించి పిమ్మట నీభవనంబునకు వచ్చెదను. ముందు
నీవేగి కంసునకు మా రాక నెఱింగింపుము. (అక్రూరుఁడు
నిష్క్రమించి బరిక్రమించి చూచి) అన్నయ్యా! యెవ్వఁడో
యొక రజకుఁడు వచ్చుచున్నవాఁడు. వానివలన వస్త్రములం
గైకొందము. (రజకుఁడు ప్రవేశింప వానింగని) ఓరీ రజకా
మేము మీరాజుగారి బంధువులము. విశేషించి యుత్సవ దతి
థులమై గూడనై యున్నవారము. తదాజ్ఞచేతనే మీగ్రా
మమునకు వచ్చితిమి. కావున నీయొద్దనున్న సుందరములగు
పరిశుద్ధ వస్త్రములను మాకిమ్ము, మా మండలమున మంచివస్త్ర
ములు లేవు. కావున నడుగుచున్నారము, మీరాజుగారు
మాకు మేనమామ యగును.

రజకుఁడు—(కోపముతో) ఏఁవీ? నాలాసాలామటుకున్నదే! ఓరను
కొన్నావు? బద్దం సుమీ?

కృ—నోరు మూసికొని ముందిమ్ము. (అని పెనకొనబోవును.)

రజ—(గుంజుకొని) నాల్ సాల్లే, పోపో ... నీకుఁబ
ట్టింది. పాలు మొన్న పెరుగు మీఁగడ తెగఁదిని దున్నలాగ
ఉల్లి కిందూ మీదూ యెగుర్తున్నారు. నూను నాను ఎల్లి
యేంశాత్తానో దారోటబట్టితే యియ్యాల్నేనికు?

కృ—ఏమిరా, యిస్తావా లేదా?

రజ—నాను యియ్యను, ఏంసేత్తావో సే.ను

కృ—ఎందుల కూరక చచ్చెదవు. అన్నగానిమ్ము.

రజ—(పెద్దగానవ్వి) యేందదీ యేందదీ వాల్లాను బక్కపీనుగవు
నువ్వేనా నన్ను నంపేది? సెవ్వు నాకాడ ఉండకుతుందనుకొ
న్నావా యేం, పిచ్చోడా పోపో!

కృ—ఛీ! ఛీ! దుష్టుడా! దురహంకారివి. నిన్ను సైరింపఁగూడదు
(తలపై గుద్దును రజకుఁడు చచ్చును. వాని యొద్దనున్న
వస్త్రములు ధరించి) అన్నా! ఇంక మన మేగుదమురమ్ము
(నడచి) అదిగో మాలాకారుఁడు వచ్చుచున్నాఁడు. వానిఁ
జూడ సత్తమునివలెఁ గన్పట్టుచున్నవాఁడు. పోయి పువ్వు
మాలికలను గొందము. (నడతురు)

మాల—(ప్రవేశించి) అయ్యా, మీరెవరు?

కృ—మేము రామకృష్ణులనువారము.

మాలా—(ప్రేమవినయములతో) నాతండ్రులారా! మీరేనా!
మా నాయనలారా! మీరాకకై చకోరన్యాయము
గా నెదురుచూచుచున్నవాఁడ మీదర్శనంబున కృతార్థుఁ
డనైతిని. ఇవిగో పరిమళభరితములైన పువ్వుమాలికలను
ధరింపుఁడు. (అని రామకృష్ణుల కంఠములలోఁ బువ్వుమాలి
కలు వైచి నమస్కరించును.)

కృ—(సంతోషముతో) మాలాకారా! నీభక్తికి మెచ్చితి. నీకేమి కావలయునో వరముఁ గోరుకొమ్ము.

మా—నాతండ్రీ! యిచ్చెదవా!

కృ—తప్పక యిచ్చెదను.

మా—నిజముగా?

కృ—నిజము, నా మాటకి నిచ్చెదను

మా—నాతండ్రీ! నన్నుగన్నతండ్రీ! అట్లయిన సర్వకాల సర్వావస్థలయందును నాకు నీనామసంకీర్తనమును కృపజేయుము.

కృ—మంచిది. అట్లే యిచ్చితి నిఁక బొమ్ము (మాలాకారుఁడు కృష్ణ నామస్మరణము జేసికొనుచు నిష్క్రమింప) అన్నా! అదిగో గూనికుబ్జ వచ్చుచున్నది. దానిచెంత సుగంధము న్నట్లున్నది. (కుబ్జ ప్రవేశించును) (సమీపించి.)

క. ఎవ్వరిదానవు లేపను
లెవ్వరికింగొంకొనుచు? నేగుదునీపే
రెవ్వ లెమాకిమ్మన్నియు
నివ్వటిలెను చక్కనగుచు ♦ నీరజనేత్రీ!

కుబ్జ—మాకునీరజనేత్రిము లెక్కడివిలే నీవుగాపున చక్కనివాఁడవైతివి. అందటికిని జక్కదనము ఇక్కడినుండి వచ్చును నేను కంసునిదాసిని, నా పేరు కుబ్జ మీాకు సుగంధము కావలసిన నిదిగో నలందెదను (అని గంధము బూయును.)

కృ—(చిరునవ్వుతో) నా మాట నీకు విపరీతములుగాఁ దోచిన విగదా? ఇదిగోచూడుము నీవు చక్కనిదానవో కావో (అనిదానియొడలు విరచిన నది జగన్మోహనాంగి యగును.)

కుబ్జ—(చిఱునవ్వుతో) సరే! సరేలే! ఉన్నదాని నుండనీయక యిట్లు చేసితివేమి? నిన్నూరక విడువను. మా యింటి రమ్ము. (అని యుత్తరీయముఁ బట్టుకొని లాగును.)

కృ—(చిఱునవ్వుతో) ఇప్పుడుగాను తర్వాతవచ్చెదనులే.

కు—నిన్ను నమ్మఁగూడదు. వచ్చెదవో రావో

కృ—తప్పక వచ్చెద పొమ్ము (కుబ్జ నిష్క్రమించును) అన్నయ్యా మనమిట్లాలస్య మొనర్చుట బాగుగ లేదు. కంసుని సభాభవనంబునకే పోవుదము.

బల—మంచిది (ఇరువురునిష్క్రమింతురు) (యవనిక పడును.)

రంగము:—కంసుని సభాభవనము ముంగిలి

(రామకృష్ణులును మావటీవాఁడును ప్రవేశింతురు.)

మావ—ఓరోరి బాలకులారా! ఎందుబోయెదరు? ఇదిగో! కువలయాపీడము. ఈమదగజము దారింబడి యెట్లుబ్రతుకఁగలరు! నేనెవఁడనో యెఱుఁగుదురా ?

కృ—నీవెవ్వఁడవైన మాకేమి ?

శా. ఓరీ కుంజరపాల ! మాదెసకునీ • యుద్యన్నదేభేంద్రముం
బ్రేరేపంబని లేదు, ప్రక్కమఱలన్ • బ్రేరేచినన్నిన్నుగం
భీరోగ్రాశనితుల్యముష్టిహతుల • న్ఛేదించి నేఁడంతకుం
జేరంబుత్తు మహోత్తరద్విపముతో • సిద్ధంబుయుద్ధంబుకై.

మావ—ఆ! అన్నియు జేసితివిలే (అని కృష్ణునిపైకి గజమును దోలును కృష్ణుఁడు కువలయాపీడమును, మావటీవానిని జంపి లోనికరుగును) (తెర వ్రాలును)

రంగము:—కంసుని సభాకూటము.

(కంసుఁడు మంత్రులు అనేకజనులు చాణూరముష్టికులుం బ్రవేశింతురు

కంసు—(విని యులికిపడి) అదిగో కృష్ణుఁడు మాటాడినట్లు వినంబడుచున్నది. ఓరీ డింభకా ! యెందుబోయెదవురా ? నిలు నిలుము. (అని లేచును)

1 మంత్రి—మహారాజా ! కృష్ణుడులేడు.

కంసు—ఓరీ ! యనృతము లాడెదవా ? నీవెవఁడవు ?

1 మంత్రి—మీపాదసేవకుఁడ నగు మంత్రిని.

కంసు—ఏమి? నీవె మంత్రివా? కృష్ణుఁడవు గావా? అయిన నేనే పొరఁబడితిని

1 మంత్రి—ఓరీ! సేవకా! ప్రభువుగారు విచారగ్రస్తులై యున్నారు. కొంచెము వీచుము. (సేవకుఁడు వంఖాతో వీచును.)

కంసు—(ఉలికిపడి) ఇదిగో కృష్ణుడు హస్తముచే నన్ను మోదినాడు. ఇంక నే నెట్లూరకుండఁగలను. వీఁడు హరియైనను గిరియైనను వధింపక మానను.

1 మంత్రి—(తనలో) దేవకీ వసుదేవుల చెఱబెట్టినదిమొదలొక్కని యీమహారాజున్మత్తునివలె జగమునంతయు హరిమయము గాఁ జూచుచున్నవాఁడు.

సీ॥ శ్రవణరంధ్రములనే ♦ శబ్దంబువినఁబడు
నదిహరిగవమని ♦ యాలకించు
నక్షిమార్గమున నే ♦ య్యదినూపఁబడు నది
హరిమూర్తిగానోపు ♦ నంచుజూచుఁ
దిరుగుచో దేహంబు ♦ తృణమైనసోకిన
హరికరాఘాతమో ♦ యనుచునులుకు
గంధంబు శేమైన ♦ ఘ్రాణంబుసోకిన
హరమాలికాగంధ ♦ మనుచునదరుఁ

గీ॥ బలుకులెవ్వియైన ♦ పలుకుచో హరిపేరు
పలుకవడియెననుచు ♦ భ్రమసిపలుకు
దలఁపు లెట్టివైన ♦ దలఁచినా తలఁపులు
హరితలంపులనుచు ♦ నలుగఁదలచు.

ఎంతవిచారించినను దీనికిఁ బ్రతిక్రియ గానకున్నవారము.

కంసు—(సేవకునిఁజూచి) ఓరీకృష్ణుఁడా! నీనేనా నన్ను వధించునది? (కొట్టఁబోవ)

సేవ—(వడకుచుఁ గాళ్లపైఁబడి) ప్రభూ రక్షింపుము. నేనేలినవారి సేవకుఁడను.

పరిచారకుఁడు—(ప్రవేశించి) మహారాజా! జయము గాక! రామ
కృష్ణులట యెవ్వరో యిర్వురు గోపబాలకులు ధనుశ్శాల
లోని ధనువులవిఱిచి తత్పాలకులను సంహరించి యటనుండి
కదలివచ్చి ద్వారదేశంబునయున్న కువలయాపీడగజమును వధిం
చి యంబష్ఠునిం బరిమార్చి లోనికి విచ్చేయుచున్నవారు.

కంసు—సరే రానిమ్ము (సేవకుఁడు నిష్క్రమించును.) మంత్రులా
రా! పరిచారకులారా! భటులారా! మల్లులారా! వింటిరా
కృష్ణుఁడిచ్చటికి వచ్చుచున్నాఁడఁట.

1. మంత్రి—రానిండు. మల్లయుద్ధంబునకుం బురిగొల్పి మనవీరులచే
సంహరింపఁ జేయుదము;

కం—అవును. ఇది చక్కఁగానున్నది,

శా॥ విన్నాణంబుల బోరనేర్తురు మహా ♦ వీర్యప్రతాపాదిసం
పన్నుల్ మీరలు మేటిమల్లుగములం ♦ బఖ్యాతులై పెంపుతో
మన్నారా బలకృష్ణులం బెనఁగుచు ♦ న్మర్దించి మత్ప్రీతికా
సన్నుల్గండు పురీజనుల్పొగడ నో ♦ చాణూర! యోముష్టికా!

చాణూ. ముష్టి—మహారాజా! మాకు వేఱుగాఁ జెప్పవలయునా? రానిం
డు రానిండు;

రామకృ—(ప్రవేశింతురు.)

చాణూ—ఓహో! గోపశింభకులారా! వచ్చితిరా? రండు; మీ రెం
దులకిచ్చటికి రప్పింపఁబడితిరో యెఱుంగుదురా? యెఱుఁగనిచోఁ
జెప్పెద వినుఁడు. గోపబాలకులతోఁగూడి మీరిర్వురు వనము
లలో సంచరించుచు యుద్ధనైపుణ్యమును సంపాదించితిరని
విని మీశక్తిసామర్థ్యంబు లెఱుంగుటకై మామహారాజుగారు
మిమ్మిప్పుడిటకు రప్పించినారు;

కృ—అయిన నది మాభాగ్యమని తలంచెదము;

చాణూ—అయిన మల్లయుద్ధంబునకుం గడంగెదరా? ఇదిగో నాపేరు
చాణూరుఁడు; ఇతనిపేరు ముష్టికుఁడు. మమ్ముల మీరో మి
మ్ముల నుమేమో గెల్వవలయును;

కృ—ఏమో! మాచేతనైనంత వఱకుఁ బెనఁగి చూచెదము

చాణూ—ఏమి యీగర్వోక్తి! ఓయీ! గోపాలకృష్ణా! యుద్ధమునిన
నేవగాఁదలంచుచున్నాఁడవు?

మ. జనసత్త్వంబులు నేటికి? సాయుధుఁడవే ♦ సత్రాణమేమేని? భూ
ప్రవరుం బోసన మిన్నునంగవలెనే ♦ పాళీ లభీష్టంబులే?
పవివో, కాళ కృతాంతదండకవవో ♦ ఫాలాక్షనేత్రాగ్నివో
నవనీతంబుల మద్దగాదు మెసఁగన్ ♦ నాముష్టి గోపార్భకా!

కృ—(నవ్వుచు) చాణూరా! నీవేమైన ననుకొనుము;

ఉ. సాములులేవు పిన్నలము ♦ సత్యముఁగల్గవరాదు మల్లసం
గ్రామవిశారదుల్గుదిరి ♦ కర్కశదేహులు మీరు మీకడన్
నేము చరించుటెల్లు ధర ♦ జీవితివేశ్యలు నేయువారముం
గాము వినోదములన్ సలుప ♦ గాదనవచ్చునె యొక్కమాటికిన్
నీతోడ నేనును మ. (ముష్టికునితో) నాయగ్రజుఁడును బోరెదము.

చాణూ—ఏమీ! నాతోడనే పోరెదవా?

శా॥ నాతోఁ బోరఁగ నెంతవాఁడవిసిరో ♦ నా పాటియేనీవు, వి
ఖ్యాతుండన్ గాలూఁడ నగ్నుఁడన ♦ తత్కర్మస్వభావుండ నీ
కేతాదృగ్విభవంబులెల్ల గలవే? యీవీటబోరాటలన్
బ్రేతల్ మూడఁగఁ గుప్పిగంతులిడుటే ♦ వీక్షింపు గోపార్భకా

ముష్టి—గోపాలకృష్ణా! యేమనితెల్పె.

శా॥ స్థాణుల్ మెచ్చఁడు, బ్రహ్మగైకొనఁడు వి ♦ ష్వక్సేనువర్ణించఁ, జగ
త్ప్రాణుల్ రమ్మనఁడీఁదగాఁడని, మహా ♦ బాహాబల ప్రౌఢి న
క్షీణుండాజికి నెల్లనేమనడువై ♦ చిత్రిన్వినోదించు న
చ్చాణూరుం డొక గోపబాలుపనికిన్ ♦ శక్తుండుగాకుండునే.

కృ—వృథావాచాలత్వముతో బనిలేదు. ఎవరు శక్తులో యెవరశక్తు
లో యిప్పుడే తేటతెల్లము గాఁగలదు.

చాణూ—(కోపముతో) ఏమీ వృథావాచాలుఁడనా? నను...

వచ్చిన బారిపోవచ్చునని తలంచుచుంటివి కాంబోలు, అట్టి
యోధులు నాముందు సాగవని యిప్పాటికి నమ్ముము.

సీ॥ చలమునననుఁజూచి ♦ జలరాశి దూరరాదు
నిగిడి గోత్రముదండ ♦ నిలువరాదు
కేడించికుంభిని ♦ క్రిందికిఁబోరాదు
మనుజసింహుఁడనని ♦ మలయరాదు
చేరివబడ్డవైతు ♦ చేసాఁచఁగారాదు
బెరసినాముందట ♦ బెరుగరాదు
భూనాథహింసకుఁ ♦ బోరామునను మీరి
కోదండుఁగానఁ ♦ దూరఁగరాదు

గీ॥ పరిబలమూర్తిననుచు ♦ భాసిల్లఁగారాదు
ధరఁబరిబుద్ధుఁడనని ♦ తలఁపరాదు
కల్కితనముజూపి ♦ గర్వించఁగారాదు
తరముగాదు కృష్ణ! ♦ తలఁగు తలఁగు.

కృ—ఇట్టివారి ననేకులను జూచితిని.

చాణూ—నీవుచూచినవారలు కొత్తిగొల్లలు. గోపాలకృష్ణా! యుద్ధమనఁగ నీకేమోబోధపడకుండ యున్నట్లున్నది. ఇదియొ 'విచిత్ర'మనితలంచెదను. ఒకవేళనీవు శ్రీమన్నారాయణుఁడవే యని భావించినచో నటులే యగు;

సీ॥ మహిమతోనుండఁగ ♦ మధురాపురముగాని
పాలుపారవైకుంఠ ♦ పురముగాదు
గర్వంబుతోనుండ ♦ గంసునిసభగాని
సంసారరహితుల ♦ సభయుగాదు
ప్రకటించివినఁగనా ♦ బాహువాదముగాని
నారదవీణాస్వ ♦ నంబుగాదు
చదురులాడగవల్ల ♦ జనవిగ్రహముగాని
రమతోడిపరిణయ ♦ విగ్రహముగాదు

గీ. వెలికి తిరుగంగ వేదాంత ♦ సిద్ధిగాదు
మొగిని హోముని మనమున ♦ మూలగాదు
సాగినదునవంగ ♦ ధర్మసంస్థితిగాదు
శ్రీని వాస్యమూల సేవను ♦ దయమెదింక

(అని కృష్ణుడు పైకిం బోవును. కృష్ణబాలరాములును రామముష్టికులును మల్లయుద్ధము సేయుదురు; రామకృష్ణులు చాణూరముష్టికులను వధింతురు. తక్కిన మల్లురు పారిపోవుదురు)

సభి — మేలు మేలు కుమారులారా! మేలు మేలు.

కంసు — (అదరి పడియు సైన్యముతో) ఛీ! ఛీ! ఏమి యానందపడి
ఏమి యూయల్లరి?

ఉ. వల్లవబాలుర న్నగరి ♦ వాకిటికి న్వెడలంగద్రొబ్బుఁడీ
గొల్లలముట్టి కోల్గొనుఁడు ♦ గొబ్బున నందుని గట్టుఁడుర్వికిం
దెల్లముగాగ నేఁడు వసుదేవునిఁజంపుఁడు తండ్రిగాఁడు వీఁ
డెల్లవిధంబులం బగుల ♦ కిట్టుఁడు కావకుఁ డుగ్రసేనునిన్.

కృ — ఏమీ నీగర్వము; యుద్ధము జయించిననూ వీరవాదగావిం
ప బోవుట యేగాక నిష్కారణముగ సరవగాభులను బాధించ
నాజ్ఞాపించు నీవంటి రాజాధముని క్షమింపఁగూడదు. అనిసిం
హాసనముపై కిలంఘించి కంసునిజుట్టు పట్టుకొని క్రిందికీడ్చును?)

కంసు — ఓరీ బాలకా! విడువుము; విడువుము; లేకున్న నీఖడ్గచే
నీశిరంబు ఖండఖండములై రాలింతును; (అనికత్తి నెత్తును)

కృ — ఓరీ! క్రూరకంసాధమా! ఇంకనిన్ను క్షమింపగూడదు; (అనయొ
కచేతఁ గత్తి పట్టుకొని సంహారించి సభామధ్యంబునం బడవై
చును.)

అందఱు — (పారిపోవుదురు; తెరవాలును.)

సంపూర్ణము.



శ్రీ

సంగీత కృష్ణలీల

అనుబంధములు.

కేతవరపు రామకృష్ణ శాస్త్రులు గారిచే రచియింపబడినవి.

1 అనుబంధము-కంసుడు

హిందూస్థానీ కాఫీరాగము-ఆదితాళము.

ప॥ దేవకీ. నిన్నిక చంపక విడువగలనె పాపిని।

చెలియలంచు దలంతుగాని । శత్రుజనని యనుచునే।

తలపనైతి నెమ్మనమున నిన్నింకిచంపక వదలగలనెచానా ।దే

2 అనుబంధము దేవకి

హిందుస్థాని కాపి.ఏకతాళము.

ప॥ హాహాహాహా ఆహా సోదరా!

అ॥ కసవెనను ననుపరమకృపను । చెలియలగానా హాహా॥

చ॥ బాలను. నేగోలను. చాలగ తెలియనిదానర.

ఎల్లాగ్రోధము, కొందర

ఓపుచున్నా. మనవిచున్నా । [illegible]చున్నా నిలుచున్నా.

ధరణి నాకై నదిన్న. నీకన్నా ।హాహా.

3 అనుబంధము-వసుదేవుడు.

ఖరహరప్రియరాగము, ఏకతాళము.

ప॥ ఓ కంసరాజ ఇటు కరుణమాలి

అ॥ ఈకలికి నిట్టు వధియింపఁగఁ బూనఁగ । నీకిది న్యాయమె తలపన్ ॥ఓ॥

చ॥ మానినిఁ జంపుటకు తగదిది ధరణి । పాలుర ధర్మంబే।
మానుము నీదగు సోదరి జంపుట । పాతకమిఁక దరిజేరుగ ॥ఓ॥

4 అనుబంధము కంసుడు

శంకరాభరణ స్వరము. ఏకతాళం.

ప॥ ఛీఛీ తులవా నసుగలవా । నీతుల నుపదేశించెదవా
కన్నుమిన్నుఁ గానఁగవా పలువా । కావరమున ననుదూరెదవా
ఖడ్గధారనీ కంఠమును వేగ । ఖండింతు ననుచు నెఱుఁగవుగా ॥ఛీఛీ॥

5 అనుబంధము-ఇంద్రాదులు

మోహనరాగము-రూపక తాళము

ప॥ శ్రీధర మధన జగదఘహరి । పాతకహర
సరసిజాక్ష దివ్యపాలననిపుణ ॥శ్రీ॥

అ॥ దితిజనాశ । దివిజపోష పతిత పావన
నరహరి శ్రితజన । వరదకరివరద ॥శ్రీ॥

చ॥ పద్మాహృదయా నన్ దాసులము పరమపురుష నళిన నయన సుర
నుత । కావలెగా । దేవదేవ । పాపహర ॥శ్రీ॥

6 అనుబంధము-వసుదేవుడు

మాయామాళవగౌళ. ఆదితాళము.

ప॥ హా ఇందిరాబంధూ । ననుపరమ కృపను కను దీనబంధూ ॥హా॥

చ॥ దిక్కు లేకయున్న । నన్ను దేవదేవ బ్రోవవే
కాంచరాదా కరుణరాదా పరమపాదా విదితవేదా ॥హా॥

కడను జేయిరా కొరకు బడి । గాసిలితి మాదైవమా
బ్రోవనయ్యా రాగదయ్యా । భక్తులనేలుకొన్నవల్లనయ్య ॥హ॥

7 అనుబంధము చేసవి

యదుకుల కాంభోజి రాగము. రూపకతాళము

ప॥ కరుణాత్మ నినునమ్మి న । తగునే లోకరక్షకా
అ॥ చేసాలాబడి కోరా । తుదలమై మొరలిడు మాయయ్య ॥కరు॥
పరమపావన జగదీశ । నను బ్రోవుమా మాధవా
చ॥ పరమాత్మనీదు దివ్య । చరణంబులనమ్మినానయ్య ॥కరు॥
కఠినమానసుండు కంసుడు । కన్నబిడ్డల చంపెనయో
కమలనయనా కలుషహరణ । కరుణజూడుమయ్య తండ్రి ॥కరు॥

8 అనుబంధము కంసుడు

శంకరాభరణ స్వరములు. ఏకతాళము

ప॥ చంపకాపరుండ నేనుచాలనింక వదరకుమా
మంచికాసి చేగొని నీ । మగనిని విడుమనాల్యాదర ॥చంప॥
ధీమరాత్ముగాలా! చెల్లెలివాని నీవింక
చెల్లదిటులాడగ నీక । చేటొనగూడును వినుమా ॥చంప॥

9 అనుబంధము.

శంకరాభరణస్వరములు ఏకతాళము

ప॥ సైనికులారా యీరిపుడే । శాత్రవమండలి నెల్లన్
సాహసంబునను గొని । దుర్గాగారమ్మున బంధి పుడి
శూరులరై చరియింపుడి । వీరతనంబును వీడకుడీ
పారబలాఢ్యులదైత్యులను । పోరునగూల్పుము శత్రువులన్ ॥సైని॥

10 అనుబంధము. యశోద.

హిందుస్థాని కాఫీ రాగము. ఏకతాళము.

ప॥ రారా శశివదన సువదన సకల గుణగుణ నిరుపమ
రారా బిబి । తనయా । గోకులనందరూపా సుత ॥రారా॥

చ॥ గజ్జెలందియలు గల్లున భ్రమాయగ కలకల నవ్వేడి
నెమ్మొగంబుతో వరగుణయుత ననుచేరుము
యదుకులబాలా ॥రా రా॥

11 అనుబంధము

శ్రీరాగము-అటతాళము

జోజో ఘనశ్యామా జోజో నన్నుతనామా
జోజో సౌందర్యధామా ॥ జోజో॥
అనుపమ గుణగణ ఆనందమయ్య ఘన
అమిత సన్ముని మానసానంద నందనా ॥జోజో॥

12 అనుబంధము. యశోద

బేహాగ్ రాగము ఆదితాళము

ప॥ ఎంతవిచిత్రమైన నామనమునకు
సంతతమద్భుతముగ దోచెనహా ॥ఎంత॥
అ॥ బాలగోపాలుని లీలల గన్నొన
చాల నద్భుతముగ తోచెనహాహా ॥ ఎంత ॥
నాకి భళిరాపూతన జంపినట్టి విధము భావింపగా నాకెనక
కలమోనిక్కమొ యెంచలేని విధమైనట్టి యాశ్చర్యమై
బాలుని కృష్ణుని పనులనుగాంచిన పరమామోదమై
తోచెనహాహా ॥ ఎంత ।

13 అనుబంధము-రాధ

కమాచిరాగము-ఆదితాళము

ప॥ భళిరానాభాగ్య మయ్యారె ॥భళి॥
అ॥ ముద్దులొల్కెడు వీనిమోముదమ్మితీరు । మున్నెరికడనైన
గాంచిననె దాన ॥భళి॥
కమలదళముబోలు కందోయి విందొప్ప కాంగలకెల్ల

మనోహరముగా । కంతుజయుంగ వసంతాదులను నేరు
సుందరమానంద దాయకముగా అహా విభ్రమముగా
తోచె నామదికి భళి ॥

(14. అనుబంధము. యశోద, కృష్ణు)
బేహాగ్ రాగము. చతురశ్ర — ఏకతాళము.

ప॥ ఇదియేరా తనయా మన్న దింటివటనీ
యశోద ॥ కేలరా! సుగుణాకర! వినవేలరా తెలుపుటరా ॥ ఇది ॥
అ॥ పూనికతో పంచభక్ష్యములు గల్గనిగియేలా బాలా? మన్న
కృష్ణు॥ నామాటనై నాతల్లివినవె
నేమన్న తిన్నదిలేదే ఇదివాదె
సరిసరి నేనా సరహాదిపేరున సమయము జేసెనగాని
వినుదీని

యశో॥ మోసబుచ్చుచుంటివి ఇది దోసముగాదె బాలా
మాటలా వినవదేలా మేలములా గోపాలా
బూటకములు చాలా బల్కెదేలా గోపాలాకా
ఇది యేలా బాలా॥ మన్న॥

16. అనుబంధము (— యశోద, కృష్ణుడు)
బేహాగ్ రాగము — ఆదితాళము.

యశో — ప॥ నిలునిలు బాలక యెందుంకరిగెదు
కట్టెన కఱ నిన్ కొట్టెదను
ఇటుపరుగు లిడగనేలా । తలపోయగనిదియేలా
పలుమరు నీకిటు పారగనేటికి నిలునిలునిలు గోపాలా
కృష్ణు॥ తల్లివినుమా, దయగనుమా, దండింపకుమా నన్నింక
తప్పులజేయను మన్నింపవెనమ్మ మాతా.
యశో॥ నిలునిలు॥

17. అనుబంధము (నలకూబర, మణిగ్రీవులు)
మోహనరాగము — ఆదితాళము.

ప॥ జగదాధారా । నగధరా । నళినలోచన । శ్రితమందారా ॥జగ॥

అ॥ కరుణా పారావారారారా । కల్మషార్తిహార దైత్యవిహార ॥జగ॥

చ॥ పలుమరు నీపదముల మదితలతుము
కలుషహరణ గరుడగమన గిరిధర
దళితదానవ విదారణ మునిజన వినుత
జలజభవనుత విభవా ॥ జగ ॥
అనుదినంబు ననుమనంబునను నీమృదుప
దంబులను వదలక గొలుతుము ॥ జగ ।

18. అనుబంధము (కృష్ణుడు. గోపబాలకులతో.)
బెహాగ్ — ఆదితాళము.

ప॥ సంతసమునను పంతమునను యీ । చెంతనుగల
వనమున నాడెదరూ ॥ సం ॥ వింత వింతలగు బంతులనుగొను
చు॥ సం॥
అలమందలను దోలి నింగల చాల బచ్చిక
బయుళ్లకు బంపుచు । బాలకులగూడి ముదమున
రారక । హాయిగ । క్రీడింపగ నీవనమున ॥ సంత॥
బాలకులారా । పరమపులారా ! అందు
వనమున దోలుదురండీ ॥ సంత॥

19 అనుబంధము. బ్రహ్మ .
శుద్ధ సావేరి. ఆదితాళం

ప॥ కనుగొనదరమే నీమహిమనాథ కమలనయన
నారాయణ దేవా ॥కను॥

అ॥ ప॥ కరుణామయునిన్ను మదీయజన్మ కారణుండనను
సంగతిని మరచి । కమలనాథ గర్వాంధుండనై తిని
కరుణజూచి కాపాడు మహాత్మా ॥ కను ॥

చ॥ సృష్టికర్తనను నహంభావమున । సృష్టిస్థితిలయముల
జేయునిన్ను దృష్టి కెదుర నుంచుకొనియు
తెలివిని । నష్టపడితి తెలిసికొంటి నేటికి॥ కను॥

20. అనుబంధము. కళ్యాణి—ఆదితాళము.

గోపబా—శ్రీకృష్ణా! ఏమి నీమహిమ! నేము నీవలనగదా గట్టి యాపదం దాటగంటిమి. మిత్రులారా! మనమందఱ మొక్కమారి యశోదానందనుంభజింతము రండు.

ప॥ గోపికామనోహర శ్రీముకుంద జయజయ
నరహరిముకుంద జయజయ ॥ గోపి ॥
గోపబాలముకుంద జయజయ ॥ గోపి॥

1. కరుణతోడ మము గాచినవాడా
కాననాగ్ని మ్రింగిన యెకిమీడా ॥ గో॥

2. పూతన జంపిన భూరియశుండా
చిదానంద మును జేయునువాడా ॥ గో॥

21 అనుబంధము. (కాళీయునిభార్యలు.)
కాఫీ చతురశ్రగతి—ఏకతాళము.

ప॥ పాహిమాం । పాహిమాం పరమపురుష నళిన
నయన ॥ పాహి॥
దీనావన పరతంత్రా । దివిజరిపు విదారా
త్రిజగన్నుత చారిత్రా । భక్తజనావనదీక్షా
పాలయమాం నాథ నాథ । ఫణిరాజ శయన
ముకుంద । దేహిమే పతిభిక్షాం । దేవ పర్య
వసత్కృపయా ॥ పాహి ॥

2. అనుబంధము. (గొల్ల వెంకన్న)
బేహాగ్ — ఆదితాళము.

ప॥ ఏడకేగి యున్నదో। సిగ్గుమాలినముండ
ఇంటికిరానీ సావగొట్టాను ఏడ॥

1. ఎంత చెప్పినాను బుద్ధి। యుంచుకొని సతిగనుండబోదు
ఎంత తిట్టినాను సిగ్గు ఏమియులేకుండపోయె
ఎంతసేపు కొంపలంబడి యేగుచుండు। నేనింకూర
కుండగలనా। రానీ తిమ్మాన బాదిస్తాను కాని॥ఏడ॥

23 అనుబంధము. బేహాగ్ — ఏకతాళము
(గొల్ల వెంకన్న భార్యను జూచి)

ప॥ ఛీ ఛీ ఎందేగినావే రండా ఎగ్గులేదా
కాపురముపైనీకు॥ఛీపో ఛీ॥
ఎగ్గు సిగ్గులన్ని వదలి యిండ్లవెంబడి తిరుగుతావు
సిగ్గులేదేనీకు॥ఛీపో॥

చ॥ కట్టిదాన్నినిన్ను దెచ్చి। కట్టిపెట్టినారు నాకు
నట్టింట ముంచినావు పోపో॥ఛీఛీ॥

24. అనుబంధము. శంకరాభరణము — ఆదితాళము.
(దేవేంద్రుడు)

ప॥ పాలయమాం శ్రీ। పతిపావన నామా॥పాల॥
అ॥ కారుణ్యగుణాస్పద। పావనజనోద్ధార॥పాల॥

నీల నీరద ఘన। శ్యామలదేహా॥ పాలిత పద్మ
వననామ, పాలితాఖిలభువనసముదయ
నిరాతపగర్వభంజన। రక్షితాఖిలమునిశేఖరాది
భార్గవీరమణా పాహి॥

మోహన — ఆది — అక్రూరుడు.

నేధన్యుడనైతి నింకను । నీకటాక్ష
నిఖిలేశ్వర దేవదేవ మహానుభావా॥
వేదాంత వేద్యా శ్రీ । విశ్వరూప జగదీశా విమలహృదయ
సుప్రకాశ । నేడితివిను సర్వేశా ॥నే॥
లీలమానుష విగ్రహా । బాలా నీమహిమని న్నే । జాలా నీదా
సులఁ గనవేలా గోపాలా ॥నే॥

కృష్ణుఁడు — కంసుడు
శంకరాభరణ సర్వములు — ఏకతాళము

కంసు — పరిబల ఖడ్గధార నీశిరంబు ద్రుంచి వైచెదరా । బాలకా
నామొదుట నీ । వీలీలను బల్కినీ । ప్రాణములను దీసివేయు
వాడ బాలకాధమా
కృష్ణు — నిన్ను జంపి లోకములకు । నిచ్చడమెవ్వగిసెదరా । నీదుచేష్టల
కును కన్నీరు గార్చు భూసితిరా । నిన్నుజంపి యూరడించు
వాడ బాలకాధమా ॥పరి॥

సమాప్తము.

